ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పశ్చిమగోదావరి
16
బుధవారం 30 ఆగస్టు 2017





కుటుంబ సభ్యులతో ప్రసాద్

గంగుల ప్రసాద్‌కు ద్రోణాచార్య అవార్డు

- రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం
- స్వస్థలం ఏలూరు.. ప్రస్తుతం బెంగళూరు
- భారత్ బ్యాడ్మింటన్ సలహా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు

పూర్తి వివరాలు మెయిన్‌లో

ఆక్వా సాగులో సాంకేతిక పరిజ్ఞానం

యాంత్రీకరణ ద్వారా ఆక్వా రైతులకు ప్రోత్సాహం

నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో మత్స్యశాఖ ప్రయోగం

■ మెయిన్‌లో..

తెలుగు వెలుగు

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని విజయవాడలో మంగళవారం జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో.. ప్రముఖ రచయిత రసరాజు, సత్యనారాయణ మూర్తిలను సీఎం చంద్రబాబు సన్మానించారు.



రికార్డుల్లో: చంపేశారు..!

పోలవరం నిర్వాసితులకు పునరావాస పరిహారం (ఆర్‌అండ్ ఆర్) అందించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం మంగళవారం లబ్ధిదారుల జాబితా విడుదల చేసింది. ఇందులో పలువురు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరిగింది. అన్ని ఆధారాలు ఉన్న స్థానికులను జాబితా నుంచి తొలగించారు. బతికి ఉన్న పలువురుని మృతులుగా చూపించారు. సర్వే సమయంలో ఉండి.. పెళ్లి అయిన మహిళల పేర్లు తొలగించారు. 18 ఏళ్లు నిండిన వారి పేర్లు గల్లంతయ్యాయి. కొందరు అనర్హులకు చోటు కల్పించారు. దీనిపై విలీన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. వివరాలు 7లో

(కుక్కునూరు/వేలేరుపాడు):

- ఆర్‌అండ్‌ఆర్ జాబితాలో నిర్వాసితులకు అన్యాయం
- అర్హులకు మొండిచేయి.. అనర్హులకు అందలం
- ఉపాధి కోసం పొరుగూరెళ్లిన వారి పేర్లు గల్లంతు
- 18 ఏళ్లు నిండినా పట్టించుకోని అధికారులు
- జాబితాలో కనిపించని పలు గ్రామాలు
- విలీన మండలాల్లో తీవ్ర గందరగోళం
- అధికారులను ఆశ్రయించనున్న నిర్వాసితులు



ఈ చిత్రంలో కనిపిస్తున్న వీరు కుక్కునూరుకు చెందిన దుద్దుకూరి వెంకట్రావు, రమణమ్మ దంపతులు. జూన్ 10వ తేదీన విడుదల చేసిన పునరావాస తొలి జాబితాలో వీరికి పరిహారం మంజూరుచేశారు. ఆ సొమ్ము ఇచ్చేందుకు అవసరమైన సంతకాలు తీసుకున్నారు. మంగళవారం విడుదలైన జాబితాలో మాత్రం వీరు చనిపోయారని.. పరిహారం మంజూరు చేయలేమని పేర్కొన్నారు. వీరు మాత్రం మేము బతికే ఉన్నామంటూ గగ్గోలు పెడుతున్నారు.



ఎంతటి పరాభవం

- నంద్యాల ఫలితంపై తర్జనభర్జన
- వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం
- భవిష్యత్తుపై కొంత దిగులు
- వెనక్కి తగ్గుతున్న ఆశావహులు

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి):

నంద్యాల పరాభవం వైసీపీ శ్రేణులపై పడబోతుందా..? రానున్న ఎన్నికల కోసం ఇప్పటి నుంచే కర్చీఫ్ వేసేందుకు ప్రయత్నిస్తున్న నేతల దూకుడుకు కళ్ళెం పడనుందా..? నిన్న మొన్నటి వరకు సాగిన పీకే సర్వే ఇక ముందూ సాగుతుందా..? లేదా ? ఇప్పుడు జగన్ పార్టీలో నెలకొన్న గందరగోళమిది. పైపైకి ఉప ఎన్నికల ఫలితాలు అధికార పక్షానికి కాకుండా ప్రతిపక్షానికి ఎలా కలిసి వస్తాయంటూ నిన్నవరకు జబ్బలు చరిచిన నేతలే ఇప్పుడు చల్లబడ్డారు. గడిచిన ఆరు నెలల కాలంగా పార్టీలో కదలిక తీసుకు వచ్చింది ఈ తరహా నేతలే. నియోజకవర్గాల్లో ప్లీనరీలు పెట్టి హాజరైన కార్యకర్తల సంఖ్యను చూసి.. మన నాయకుడు జగన్ చెప్పిందే నిజం. తెలుగుదేశంకు వ్యతిరేక గాలి వీస్తోంది. ఇప్పుడు పట్టుపడితే ఇక రాబోయేది మన కాలమే అని నమ్మిన వారంతా నెమ్మదయ్యారు. నంద్యాల - మిగతా 15లో..

■ మెయిన్‌లో..

ఎనిమిది నెలల ముందే ఎన్నికలకు వెళదాం

మంత్రి మాణిక్యాలరావు వ్యాఖ్యలు



కుండపోత

- పోలవరంలో భారీ వర్షం
- కొత్తూరు కాజ్‌వేకు గండి
- 14 గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- 150 ఎకరాల్లో ముంచింది
- కొయ్యలగూడెం, గోపాలపురంలలో ఈదురుగాలులు.. వర్షం

■ 16లో..

జిల్లాలోని పోలవరంసహా మరో రెండు మండలాల్లో మంగళవారం తెల్లవారు జామున కుండపోత వర్షం పడింది. పోలవరం సమీపాన కొత్తూరు కాజ్‌వేకు గండిపడింది. ఒకవైపు గోదావరి ప్రవాహం పెరగడం, ఇంకోవైపు వాగువంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

పట్టణాల్లో జీఐఎస్ సర్వే

- జియో ట్యాగింగ్‌లో ఇది ఓ భాగం
- ప్రభుత్వ ఆదాయం పెంచే దిశగా సన్నాహాలు
- ఖాళీ స్థలాలపై తప్పని పన్ను

■ 15లో..

నీటి విడుదల

ఉభయ గోదావరి జిల్లాల్లోని మూడు డెల్టాలకు

మంగళవారం నాటి వివరాలు..	క్యూసెక్కుల్లో..
పశ్చిమ డెల్టాకు	5000
సెంట్రల్ డెల్టాకు	2300
తూర్పు డెల్టాకు	3600
సముద్రంలోకి విడుదల చేసిన నీరు :	
లక్షా 78వేల 579 క్యూసెక్కులు	

పశ్చిమ డెల్టాలోని ప్రధాన కాల్వలు

	క్యూసెక్కుల్లో..
జీఎన్వీ కెనాల్‌కు	653
నరసాపురం కెనాల్‌కు	1567
ఉండి కెనాల్‌కు	1408
ఏలూరు కెనాల్‌కు	820
అత్తిలి కెనాల్‌కు	260

ప్రాజెక్టు సమాచారం


- నిడదవోలు

8,150 క్యూసెక్కుల విడుదల

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి మంగళవారం 8,150 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తం 24 పంపుల ద్వారా నీరు విడుదల చేయాల్సి ఉన్నా సాంకేతిక సమస్య కారణంగా ఒక పంపు నిలిచిపోయింది. దాంతో 23 పంపుల ద్వారా గోదావరి నీటిని కుడికాల్వలోకి నీటిని ఎత్తిపోస్తున్నారు.

- పోలవరం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

జీఎస్టీతో వ్యాపారులకు మేలు..

టి.రాజశేఖర్, కమర్షియల్ ట్యాక్స్ జిల్లా జాయింట్ కమిషనర్



ఏటా 20 లక్షల టర్నోవర్ చేసే వ్యాపారులకు కమర్షియల్ సేల్స్ ట్యాక్స్ రిజిస్ట్రేషన్‌తో పనిలేకుండా వ్యాపారం చేసుకునే సౌలభ్యాన్ని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ద్వారా అమలు చేసింది. రెండు వందలు వరకు వినియోగదారుడికి బిల్లు ఇవ్వనవసరం లేదు. రెండు వందలు దాటి కొనుగోలు చేసిన వినియోగదారుడికి బిల్లు అడిగినా అడగకపోయినా బిల్లు ఇవ్వాల్సిందే. దీని కోసం వ్యాపారులు హైరానా పడి కంప్యూటర్ బిల్లులే చెల్లించనక్కరలేదు. సాధారణ బిల్లులు ఇచ్చినా పర్వాలేదు. అయితే సాయంత్రం వరకు వ్యాపారి జరిపిన ప్రతి పైసాకు బిల్లు చూపాల్సిందే అంటున్న కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ రాజశేఖర్‌తో ముఖాముఖీ..

జీఎస్టీ విధానం అంటే ఏమిటి?

గూడ్స్ సర్వీస్ టాక్స్ రకరకాల రూపంలో ఆయా రాష్ట్రాలు విధించే పన్నులకు స్వస్తిచెప్పి ఒకే విధాన్ని కేంద్రం రూపొందించింది. పూర్వం సెంట్రల్ ఎక్సైజ్ ట్యాక్స్, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్, వ్యాట్ ఇలా అనేక రకాల ట్యాక్స్‌లు పడేవి. ఇప్పుడు జీఎస్టీ విధానం ద్వారా కేవలం 28 శాతం మాత్రమే పన్ను పడుతుంది.

ఎటువంటి రకాల వస్తువులపై జీఎస్టీ విధిస్తారు?

పొగాకు ఉత్పత్తులు, లగ్జరీ, విలాసవంతమైన వస్తువులు, శీతలపానీయాలపై భారం ఎక్కువగా పడుతుంది. అయినా పూర్వ విధానంతో పోలిస్తే పెద్దగా భారం అనిపించదు. పప్పు దినుసులు, బియ్యం, బంగారంపై మూడు నుంచి కేవలం ఐదు శాతం మాత్రమే జీఎస్టీ పడుతుంది.

సామాన్యుడు ఎలా అర్థం చేసుకోగలడు?

సామాన్యుడు, పేద, ధనిక వర్గాలనే తారతమ్యం లేకుండా కొనుగోలు చేసే వస్తువును బట్టి జీఎస్టీ పడుతుంది. నిత్యావసరాల ధరలు అందుబాటులోనే ఉంటాయి. ఆందోళన చెందనవసరంలేదు.

జీఎస్టీలో ఎన్ని రకాల పన్నులు విలీనం చేశారు?

1990లోనే జీఎస్టీని అమలు చేయాలని ప్లాన్ చేశారు. ఫ్రాన్స్‌లాంటి దేశాలలో 40ఏళ్లుగా ఈ చట్టాన్ని అమలు చేస్తున్నారు. అనేక రకాల ట్యాక్స్‌ల వల్ల ధరలు అస్తమానం పెరుగుతున్నాయి. ఇతర దేశాలకు ఎగుమతులు సులభతరం చేయాలంటే ఇన్ని రకాల ట్యాక్స్‌లు, రిటర్న్‌లు ఉండకూడదని కేంద్రం భావించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా 17 రకాల పన్నులను జీఎస్టీ పరిధిలోకి తీసుకొచ్చింది.

ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారా?

జిల్లాలో ఒక డీసీటీవో ఆఫీస్, 9 సీటీవో ఆఫీస్‌ల ద్వారా ముందుగా అకౌంటెంట్‌లు, ఆడిటర్లకు అవగాహన కల్పించాం. ఇప్పటికి 246 సదస్సులు నిర్వహించి వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పించాం. ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలి..

ఒకే పన్ను విధానంపై మీ అభిప్రాయం?

జీఎస్టీ విధానంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి. నిత్యావసరాలను దృష్టిలో పెట్టుకుని కేంద్రం చేసిన చట్టంలో చాలా వరకు ప్రయోజనాలు చేకూరతాయి. అనేక రకాలుగా పన్ను వసూలు చేసేకంటే ఒకే విధానం ఎంతో మేలు.. త్వరలో జీఎస్టీ ప్రయోజనాలు అందరికీ అర్థమవుతాయి.

- తాళ్లపూడి

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

ఏలూరు టూటౌన్ : విద్యుత్ సంస్థలో 15 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్-327 జిల్లా అధ్యక్షులు భూక్యా నాగేశ్వరరావు నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక లంబాడీ భవనంలో కాంట్రాక్టు కార్మికుల సమావేశానికి యూ నియన్ డివిజన్ అధ్యక్షుడు డి.వాసుదేవరావు అధ్యక్షత వహించారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించేందుకు గుర్తింపు ఉన్న అన్ని యూనియన్లతో కలిసి ప్రభుత్వంపై పోరాటం సాగిస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి.రాము, కోశాధికారి డి.కిరణ్‌కిషోర్ పాల్గొన్నారు.


పాలకొల్లులో వినాయకుడి భారీ విగ్రహం

పాలకొల్లు అర్బన్ : హిందూ పండుగల్లో మొట్టమొదటి సారిగా వచ్చేది వినాయక చవితి.. గణపతి పూజ లేకుండా ఏ శుభకార్యం తలపెట్టరు.. అటువంటి గణపతికి చవితి నవరాత్రులు వేడుకగా నిర్వహిస్తుంటారు.. పాలకొల్లు పట్టణంలో లాకుల వద్ద రెల్లి వీధిలో రెల్లి యువసేన గత 30 ఏళ్లుగా గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహిస్తోంది. యువకులంతా కలిసి ఆరేళ్లుగా భారీ విగ్రహాన్ని మట్టితో అక్కడే తయారు చేయించి రంగులు అద్ది 9 రోజులు పూజలు చేస్తున్నారు. ఏడాదికి ఒక అడుగు పెంచుకుంటూ 50, 51, 52, 53 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ ఏడాది 54 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇది జిల్లాలో అత్యంత భారీ విగ్రహంగా నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ఉత్సవాలకు సుమారుగా ఆరు నుంచి 7 లక్షల వరకు ఖర్చు అవుతుందని నిర్వాహకులు తెలుపుతున్నారు. 9 రోజుల పూజల అనంతరం అక్కడే కాల్వ నుంచి పైపుల ద్వారా నీటిని వెదజల్లి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తారు. రెల్లి యువ జన కమిటీలో మునిసిపల్ వర్కర్లు అధికంగా ఉన్నారు. వీరు తమ వేతనాలు నుంచి ప్రతి నెల నిధులు సమీకరించి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. అయితే దాతలు ఎవరైనా స్వామి వారికి ఇస్తే స్వీకరిస్తారు. కాని బయట ఎక్కడా చందాలు వసూలు చేయరు.

బంధువులు, మిత్రుల సహకారంతో వేడుకలు



మా కుటుంబం వినాయకుడి ఆశీస్సులతో మంచిగానే ఉంది. ఎన్నో ఏళ్లుగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటున్నాం. నాతో పాటు నా మిత్రులు, బంధువులు కూడా నా వెంట సహకారం అందిస్తున్నారు. ఏడాదికి ఒక అడుగు ఎత్తున విగ్రహం ఎత్తు పెంచుతున్నాం..

నీలాపు త్రిమూర్తులు, సంఘ సభ్యుడు, పాలకొల్లు

జిల్లాలోనే అతి పెద్ద విగ్రహం ఇది..



జిల్లా స్థాయిలో మా సంఘం పేరు నిలిచిపోవాలని భారీ విగ్రహాలను తయారు చేయిస్తున్నాం. ఈవిధంగా గత నాగు ఏళ్లగా మా గణపతే జిల్లాలో భారీ విగ్రహంగా పేరుతెచ్చుకుంటోంది. ఇందుకు మా సంఘ నాయకుడు శ్రీనివాస్ సహచరులు సహకారం ఎంతో ఉంది. వారి సేవలకు గణపతి ఆశీసులు లభిస్తున్నాయి.

అల్లం దుర్గారావు, సంఘ సభ్యుడు, పాలకొల్లు

చవితి వేడుకలు ఊరూరా అంగరంగ వైభవంగా సాగుతున్నాయి.. ఈ వేడుకల వెనుక ఎవరున్నారు.. ఎంతో మంది యువత ఉన్నారు.. ఎక్కడ వేడుక జరిగినా అక్కడ యువతదే పైచేయి. జిల్లాలోనే అతి భారీ విగ్రహం.. అందునా మట్టి విగ్రహం.. పాలకొల్లులో 54 అడుగులు రెల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.. ఒక్క రూపాయి కూడా చందాలు వసూలు చేయకుండా.. ఏటా సుమారు రూ. 10 లక్షలు ఖర్చు చేసి ఉత్సవాలు చేస్తున్నారు.. గణపతికి జై కొడుతున్నారు.. దీనిలో భాగంగానే ఆ "యువ జనం"తో ఈ వారం యువ...

యువ జన గణపతి!

యువకుల ఆధ్వర్యంలో వేడుకగా చవితి వేడుకలు

పాలకొల్లులో యువజన సంఘం ఆధ్వర్యంలో 54 అడుగుల విగ్రహం ఏర్పాటు


దెందులూరులో యువత ఉత్సాహం

యువత కోరిక మేరకే భారీ విగ్రహం..

డి.ఏడుకొండలు, సంఘ సభ్యుడు, పాలకొల్లు



30 ఏళ్ల క్రితం మా పెద్దలు గణపతి ఉత్సవాలు ప్రారంభించారు. అప్పట్లో చిన్న విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించేవారు. అయితే యువత కోరిక మేరకు విగ్రహాలను భారీ ఎత్తున తయారు చేయిస్తున్నారు. ఇందుకు ఎవరినీ పెద్దగా చందాలు అడగం. మా సంఘం నుంచి సభ్యులు ఇచ్చే సొమ్ముతోనే ఉత్సవాలు నిర్వహిస్తున్నాం.

12 ఏళ్లుగా ఉత్సవాల్లో పాల్గొంటున్నా

కోనా వినోద్ వర్మ, సంఘ సభ్యుడు, పాలకొల్లు



12 ఏళ్లుగా ఉత్సవాల కార్యక్రమాల్లో నేను పాల్గొంటున్నా. ఉత్సవాలు నిర్వహించిన అన్ని రోజులు ఎంతో ఉత్సాహంగా జరుపుతాం. మా ఇంట్లో శుభకార్యాలు జరిగినప్పుడు కొంత సొమ్ము స్వామివారి కోసం తీస్తుంటాం..

ప్రతి ఏటా నావంతు సేవలందిస్తా..

నీలాపు గోపి, సంఘ సభ్యుడు, పాలకొల్లు



ప్రతి ఏటా నా వంతుగా సేవలందిస్తా. మాకు వినాయకుడంటే ఎంతో నమ్మకం. మా పేటలో అందరూ కూడా గణపతిని కొలుస్తారు. ఆయన ఆశీస్సులు తోటే ఈ ఉత్సవాలు ఇంత వైభవంగా నిర్వహించగల్గుతున్నాం.

విరాళాలకు బలవంతం చేయం

నీలాపు దుర్గాప్రసాద్, సంఘ సభ్యుడు, పాలకొల్లు



ప్రతి నెల కొంత మొత్తాన్ని స్వామి వారి ఉత్సవాల కోసం ఇస్తున్నాను. ఇది నాకు కుటుంబానికి ఎంతో మేలు కులుగుతోంది. ఉత్సవాలు జరిపి భారీ ఎత్తున అన్నసమారాధన చేస్తాం. ఎవ్వరైనా విరాళం ఇస్తే తీసుకుంటాం. బలవంతపు చందాల వసూళ్ల చేయం.

రైతులకు న్యాయం చేయాలి

కేంద్ర మంత్రి సీతారామన్‌ను కోరిన ఎంపీ



నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎంపీ మాగంటి బాబు, రైతులు

ఏలూరు ఫైర్‌స్టేషన్: నాటు పొగాకు రైతులు, చుట్టల కంపెనీల కార్మికులు, గ్రాఫైట్ బౌల్స్ తయారీ రంగ సభ్యులు, పామాయిల్ రైతులతో కలిసి ఎంపీ మాగంటి బాబు ఢిల్లీలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. ఆయిల్ పాం రైతులకు ఏడు నంచి 15 శాతం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. పొగాకు రైతులకు సెస్ తొలగించాలని, చుట్టల తయారీదారులకు జీఎస్టీ మినహాయించాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతారామన్ న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు మాగంటి తెలిపారు. ఎంపీ వెంట రైతులు పరిమి రాంబాబు, పద్మవల్లీదేవి, చుట్టల వ్యాపారులు రమణారావు, మాధవరావు, సతీష్ ఉన్నారు.

మైనార్టీల స్కాలర్‌షిప్‌కు దరఖాస్తులు

ఏలూరు ఫైర్‌స్టేషన్: ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీ వర్గాలకు చెందిన విద్యార్థులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలని స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.సాంబశివరావు తెలిపారు. ఒకటి నుంచి పదవ తరగతి చదివే విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు, ఇంటర్మీడియట్ నుంచి పీహెచ్‌డీ చేసే అభ్యర్థులు పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు, ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు మెరిట్ కం మీన్స్ బేస్డ్ స్కాలర్‌షిప్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన, ప్రైవేటు కళాశాలలు, పాఠశాల విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు అర్హులన్నారు. www.apsmfc.com వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం స్కూలు యాజమాన్యం అభ్యర్థుల వివరాలు పరిశీలించి పంపాలన్నారు. అభ్యర్థులు తెలుపురంగు రేషన్ కార్డుగాని, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తహసీల్దారు కార్యాలయం నుంచి పొంది ఆయా కళాశాలలు, పాఠశాలల్లో సమర్పించాలన్నారు.

దొంగకు రెండు నెలల జైలు

ఏలూరు క్రైం: యజమాని ఆటో, నగదు అపహరించిన వ్యక్తిపై నేరం రుజువు కావడంతో రెండు నెలల జైలుశిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సెకండ్ ఏజేఎఫ్‌సీఎం కోర్టు మెజిస్ట్రేట్ డి.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం సత్రంపాడు యాదవ నగర్‌కు చెందిన వేల్పుల వెంకట సుబ్బయ్య వద్ద చిత్తూరు జిల్లా వాడ్తులపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన మేకా నరేంద్ర అలియాస్ నరేంద్రరెడ్డి(37) డ్రైవర్‌గా పనిచేసేవాడు. నరేంద్ర 2014 డిసెంబర్ 6న ఆటో వేసుకుని ఆడమిల్లిలో రూ.లక్షన్నర బకాయి వసూలు చేసి ఆటోతో సహా పరారయ్యాడు. వెంకట సుబ్బయ్య త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు సెకండ్ ఎజె ఎఫ్‌సిఎం కోర్టులో విచారణ సాగింది. నరేంద్రపై నేరం రుజువుకావడంతో రెండు నెలల జైలుశిక్ష, ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ మేజిస్ట్రేట్ డి.ఉమాదేవి తీర్పు చెప్పారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షకు దరఖాస్తులు

ఏలూరు అర్బన్: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు ప్రభుత్వ, జడ్పీ, మునిసిపల్, ఎయిడెడ్, హాస్టల్ సౌకర్యం లేని మోడల్ స్కూల్స్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో ఆర్ఎస్ గంగాభవాని తెలిపారు. వివరాలను www.bseap.org వెబ్‌సైట్‌నుంచి పొందవచ్చునన్నారు. జనరల్, బీసీ విద్యార్థులకు పరీక్ష రుసుం రూ.100, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ విద్యార్థులకు రూ.50 నిర్ణయించినట్లు వివరించారు. దరఖాస్తుదారులు డీఈవో కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. సెప్టెంబరు 18లోగా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

నేడు వైద్య పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ

జిల్లాలోని ఐటీడీఏ ఏరియాలో ఏడాది పాటు కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజిస్టు, ఎనస్తీషియన్ పోస్టులు భర్తీ చేయనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఏలూరులోని జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో నిర్వహించనున్న వాక్ ఇన్ ఇంటర్వ్యూకు హాజరుకావాలని వైద్యాధికారి కె.కోటేశ్వరి తెలిపారు. అభ్యర్థులు బయోడేటాతోపాటు అర్హతా సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు. బుట్టాయిగూడెం, పోలవరం సామాజిక ఆరోగ్యకేంద్రాల్లో ఉద్యోగ విధులు నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు.

యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

జాతీయ కార్యదర్శి వరప్రసాద్



విలేకరులతో మాట్లాడుతున్న వరప్రసాద్

ఏలూరు రూరల్: రాష్ట్రంలో యువజన కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తామని ఆలిండియా యువజన కాంగ్రెస్ కార్యదర్శి, జిల్లా యువజన వ్యవహారాల పరిశీలకుడు ఊట్ల వరప్రసాద్ అన్నారు. రాజీవ్ యువజన సమీకరణాల పేరుతో రాష్ట్రవ్యాప్త యాత్రలో భాగంగా ఆయన మంగళవారం ఏలూరు చేరుకున్నారు. డీసీసీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పెద్దిరెడ్డి సుబ్బారావుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్ కార్యాచరణలో తమ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడంలో యువజన కాంగ్రెస్ కీలకమన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సూచన మేరకు రాజీవ్ యువజన సమీకరణల పేరుతో యాత్ర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో యాత్ర పూర్తయిందన్నారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం, కొవ్వూరు, గోపాలపురం, మొగల్తూరు, నరసాపురం, భీమవరంలలో యాత్ర నిర్వహించినట్టు చెప్పారు. పార్టీ బలోపేతం చేయడానికి యువజన కాంగ్రెస్ అభివృద్ధికి జిల్లా, మండల స్థాయిలో విద్యావంతులైన యువకులను అధ్యక్షులుగా, కమిటీ సభ్యులుగా నియమించి గ్రామగ్రామాన యువసైన్యాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. విభజన పాపం కాంగ్రెస్‌దికాదని, అన్ని పార్టీలు విభజనకు అంగీకారం తెలుపుతూ లేఖలు ఇవ్వడంతోనే విభజన జరిగిందన్నారు. విభజన చేస్తూ ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తూ తీర్మానం చేసిందన్నారు. ప్రస్తుతం టీడీపీ బీజేపీతో అంటకాగుతూ హోదా తీసుకురావడంలో విఫలమైందన్నారు. కేంద్ర, రాష్ట్రాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చి యువజనులకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ దొంగల పార్టీలేనని విమర్శించారు. నంద్యాలలో డబ్బు వెదజల్లి టీడీపీ విజయం సాధించిందని ఆరోపించారు. ఓటుకు నోటు సంస్కృతి టీడీపీ ప్రవేశపెట్టిందన్నారు. సమావేశంలో రాజనాల రామ్మోహన్‌రావు, కాటూరి దుర్గాప్రసాద్, దండుబోయిన చంద్రశేఖర్, ఎన్.తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న క్రీడాకారులు

ఏలూరు రూరల్: విద్యార్థులు క్రీడల్లో రాణించి దేశ భవిష్యత్తును కాపాడుతూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. జిల్లా క్రీడా సాధిప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎఎస్ఆర్ స్టేడియంలో మంగళవారం క్రీడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులతో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎఎస్ఆర్ స్టేడియం నుండి పాతబస్టాండ్ వరకు పరుగు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ జిల్లా ప్రజలు వివిధ క్రీడల్లో తమ సత్తా చాటుతూ కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తున్నారన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బడేటి వెంకట్రామయ్య, డీఎస్‌డీవో ఎస్ఎ.అజీజ్, కార్పొరేటర్ బి.బాలాజీ, శాయ్ ట్రైనింగ్ సెంటర్ ఇన్‌చార్జ్ కె.కొండలరావు, ఇన్‌చార్జి కె.కొండలరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తి తెలుగుజాతికే గర్వకారణం



గిడుగు రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రాము సూర్యారావు

ఏలూరు రూరల్: తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహులు గిడుగు రామ్మూర్తి తెలుగుజాతికే గర్వకారణమని ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. సమాచార శాఖ కార్యాలయంలో గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గిడుగు వెంకట రామ్మూర్తి చేపట్టిన వ్యవహారిక భాషోద్యమమే నేడు సరళమైన తెలుగు భాషకు ప్రాణం పోసిందన్నారు. సమాచార శాఖ ఏడీవి.భాస్కర నరసింహం మాట్లాడుతూ సాహితీప్రియులు, అధ్యాపకులు, వివిధ కళా సంస్థలు తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. డీపీఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఆక్వాకు అనుమతులు

ఏలూరు టూటౌన్: వ్యవసాయ, మత్స్య, రెవెన్యూశాఖలు ఇష్టానుసారంగా చేపలు, రొయ్యల చెరువులకు అనుమతి ఇస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండి వెంకటేశ్వరరావు ఆరోపించారు. జిల్లాలో వరిసాగు ఎంత విస్తీర్ణంలో ఉంది, ఎంత భూమి ఆక్వా పరిధిలో ఉంది, వ్యవసాయ భూమి ఎన్ని ఎకరాలు ఆక్వా కల్చర్‌కు మార్పులు చేశారో లెక్కలు చెప్పలేని దుస్థితిలో అధికార యంత్రాంగం ఉందన్నారు. మూడు పంటలు పండే భూమిని కూడా ఆక్వా చెరువులుగా మార్చడంతో సమీప భూములు చౌడుబారిపోతున్నాయన్నారు. తాగునీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికార పార్టీ ఒత్తిడి వలన అధికార యంత్రాంగం దాసోహమైందని విమర్శించారు.

మాతృ భాష పరిరక్షణకు
అంకితం కావాలి


సీడీ ఆవిష్కరిస్తున్న తెలుగు రచయితలు

ఏలూరు రూరల్: మాతృభాష పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ అంకితం కావాలని వక్తలు పిలుపునిచ్చారు. తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నున్నా అంజారావు మాట్లాడుతూ తమిళనాట తెలుగువారికి జరుగుతున్న అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ రచయిత ఉపాధ్యాయుల రామారావు తెలుగుభాష ఔన్నత్యాన్ని గురించి తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని వ్యవహార భాషోద్యమానికి మరింత ప్రోత్సహిస్తుందన్నారు. రచయిత లంకా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిపాలనాపరమైన వ్యవహారాలు, ఉత్తర్వులు, జీవోలు సైతం తెలుగులోనే విడుదల చేయాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి బండికట్ల రవికుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా సీఆర్‌ఆర్ కళాశాల తెలుగుశాఖ విభాగాధిపతి కొండా రవి, కాత్రగడ్డ స్వరపరిచిన ఆధునిక ఆంధ్ర కవిత్వం, సంప్రదాయాలు, ప్రయోగాల గ్రంథం సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగగ్ర, కవులు కోసూరి గాంధీ, ఎస్వీ రామశాస్త్రి, బద్రినాథ్, ఎం.నాగేశ్వరరావు, మంగరాజు, ప్రకాశరావు, తదితరులు తమ కవితలను వినిపించారు.

తెలుగు భాష అమ్మవంటిది

తెలుగు భాష అమ్మవంటిదని, తెలుగు మరిచిపోతే అమ్మను మరిచినట్లేనని హేలాపురి డైమండ్ క్లబ్ నగర అధ్యక్షుడు పెద్దిరెడ్డి ప్రదీప్ అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం శనివారపుపేట శ్రీరామ్‌నగర్‌లోని జింగిల్‌బెల్స్ పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలని, సంస్కృతి, భాషను కాపాడాలన్నారు. సెయింట్ ఆన్స్ తెలుగు అధ్యాపకులు త్రిపుర సుందరీదేవి, శ్యామల మాట్లాడుతూ ఆధునిక భాషా శాస్త్రవేత్త గిడుగు రామ్మూర్తి పంతులన్నారు. విద్యార్థులంతా తెలుగు భాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా దానిని పరిరక్షించడంలో తమవంతు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ కడియాల విజయలక్ష్మి, కృష్ణమోహన్, శివనాగ పోతురాజు, కె.సురేష్, షహనాజ్, సుధారాణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


లెక్చరర్లను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

మాదేపల్లి జడ్పీ ఉన్నతపాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు, క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్‌ఎం వై.వైదియ్య, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, తదితరులు ప్రసంగించారు. తెలుగుపండిట్ వెంకటేశ్వరమ్మ, హిందీపండిట్ శివశంకర్, ఎస్.ఉమామహేశ్వరరావు, ఎండి.యాస్మిన్, ఎం.అవర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



వర్షాకాలం
పిల్లల ఆరోగ్యం జాగ్రత్త

జగన్నాధరావు, చిన్నపిల్లల వైద్య నిపుణుడు

వర్షాకాలం చిన్న పిల్లలకు నిమోనియా బ్రాంకొలైటిస్, శ్వాసకోశ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ వచ్చే ప్రమాదం ఉంది. ఎడతెరిపి లేకుండా రెండు, మూడు రోజులు వర్షాలు పడితే వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పిల్లలకు చల్లని పదార్థాలు, ఐస్‌క్రీం, చల్లని నీళ్ళ, చల్లని పానీయాలు పట్టించకూడదు. నిల్వ పదార్థాలు అసలు పెట్టకూడదు. వ్యాధి లక్షణాలను గుర్తిస్తే వైద్యుల వద్దకు తీసుకువెళ్ళాలి. చిన్న పిల్లలు దొక్కలు ఎగురవేస్తూ శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటే అతి ప్రమాదమని గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలి.

● ఏలూరు క్రైం

2న బక్రీద్ ప్రార్థనలు

ఏలూరు రూరల్: పాతబస్టాండ్ సెంటర్ వద్ద కర్బలా మైదానంలో బక్రీద్ సందర్భంగా అంజుమన్ ముహాఫిజుల్ ఇస్లాం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న ఈదుల్ అజహ బక్రీద్ నమాజ్ నిర్వహించనున్నారు. ముస్లింలు ఈద్ నమాజ్‌లో పాల్గొనాలని అంజుమన్ ఎ.మొహాఫుజుల్ ఇస్లాం సెక్రటరీ ఎండీ.సాదిక్ విజ్ఞప్తి చేశారు.

అన్నసమారాధన

విజయవిహార్ సెంటర్‌లో లక్ష్మీగణపతి మహోత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం అన్న సమారాధన నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. బుధవారం స్వామివారి ఊరేగింపు, అనంతరం నిమజ్జనం చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సేవాదళ్ నాయకులు

తల్లిదండ్రులను ఆదరించాలి

ఏలూరు రూరల్: వృద్ధాప్యంలో తల్లిదండ్రులను అక్కున చేర్చుకుని చంటి పిల్లల్లా వారికి సేవలు అందించినప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని జన సేవాదళ్ నాయకులు కొప్పిశెట్టి వీరబాబు అన్నారు. సెప్టెంబర్ 2న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సేవాదళ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పత్తేబాదలోని నిశ్చింత నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచారు. నారా శేషు, జల్లా హరికృష్ణ, శానం శ్రీరామకృష్ణ, మత్తే బాబీ, సాగర్‌బాబు, దేవంద్రనాయుడు, సింహాద్రి బాలు, దేవీప్రసాద్, నిమ్మల జ్యోతికుమార్, కట్టా ఆది, సీసీ.సత్యనారాయణ, తోట రవి పాల్గొన్నారు.

ఉప ఎన్నికల విజయంపై హర్షం

ఏలూరు టూటౌన్: ఉప ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ విజయం సాధించడంపై బీజేపీ రాష్ట్ర సమితి సభ్యుడు చలమల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి విజయం సాధించిందని, గోవాలో రెండు సీట్లు బీజేపీ గెలిచిందన్నారు. నంద్యాలలో మిత్రపక్షం టీడీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు నవభారత నిర్మాణం కోసం మోదీ జట్టుకు వరుస విజయాలు ఇవ్వడంపై ధన్యవాదాలు తెలిపారు.


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

రుణం సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు రూరల్: ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎంపీపీ మోరు హైమావతి అన్నారు. మండల పరిషత్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల రుణ లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. హైమావతి మాట్లాడుతూ రుణం పొందినవారు యూనిట్లు ఏర్పాటుచేసుకుని జీవనోపాధి పొందాలని సూచించారు. సత్రంపాడు, తంగెళ్ళమూడి తదితర గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, బ్యాంకు అధికారులు, సత్రంపాడు సర్పంచ్ కొండే రాణి నిర్మలకుమారి, మోరు సుబ్బారావు, కె.దాసు పాల్గొన్నారు.

నేత్రదానంతో మరొకరికి వెలుగు

ఏలూరు రూరల్: తాను చనిపోయినా తన నేత్రాలను మరొకరికి దానం చేసి వెలుగునిచ్చారు. ఎంఆర్‌సి అపార్టుమెంట్‌లో నివాసం ఉంటున్న యర్నేని రాజ్‌కుమార్(53) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణానంతరం తన నేత్రాలను దానం చేయాలని కోరారు. మానవత సభ్యులు వైద్యుల సాయంతో నేత్రాలను సేకరించారు. రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులకు మానవత సభ్యులు వై.రామకృష్ణప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

కేసుల దర్యాప్తు వేగవంతం చేయండి

ఏలూరు క్రైం: నమోదైన కేసులను వెంటనే దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని నగర సీఐ రాజశేఖర్ ఆదేశించారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌ను సీఐ రాజశేఖర్ మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఐ పైడిబాబు, స్టేషన్ రైటర్ సోము, కోర్టు కానిస్టేబుల్ రాజేష్ నుంచి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పలు కేసులను పరిశీలించి వాటి దర్యాప్తుపై సూచనలు ఇచ్చారు. నగరంలో గస్తీ ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించాలని సూచించారు. ప్రజలలో లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టంపై అవగాహన కల్పించాలన్నారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, సస్పెక్ట్ షీటర్ల ఇళ్ళకే వెళ్ళి వారి కుటుంబ స్థితిగతులను తెలుసుకుని వారి కార్యకలాపాలపై ఆరా తీయాలన్నారు.

సీపీవో సేవలు భేష్

స్వచ్ఛందంగా సేవలు అందించడానికి వచ్చిన సీపీవోలు పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని టూటౌన్ ఎస్ఐ కె.రామారావు అన్నారు. మంగళవారం రాత్రి 9 గంటలకు రాత్రిగస్తీ సిబ్బంది, కమ్యూనిటీ పోలీసింగ్ ఆఫీసర్ల(సీపీవో)తో సమావేశం నిర్వహించారు. పోలీసు సిబ్బందితో కలిసి మాత్రమే సీపీవోలు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఖాళీ సమయంలో వచ్చి తమకు ఇష్టమైన, నైపుణ్యం కలిగిన విధులలో సేవలు అందించవచ్చని సూచించారు. సీపీవోలను పోలీసు సిబ్బందికి కేటాయించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రిసెప్షన్ కౌంటర్‌లో ఉన్న మహిళా కానిస్టేబుల్‌కు సహాయకారిగా మహిళా సీపీవోను కేటాయించారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, మహిళా హెడ్ కానిస్టేబుల్ రమణ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోండి

ఏలూరు టూటౌన్: కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులంతా ఉపయోగించుకోవాలని బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ అన్నారు. నగర బీజేపీ కార్యాలయంలో మంగళవారం సమావేశం జరిగింది. శివ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 67 సంవత్సరాల్లో దేశంలో కేవలం నాలుగు కోట్ల మందికి బ్యాంకు అకౌంట్లు కలిగి ఉండేవారన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన మూడేళ్ళల్లో దాదాపు రూ.30 కోట్ల మందితో జన్‌ధన్ ఖాతాలు మోదీ తెరిపించారన్నారు. దీనివలన పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నగర మోర్చ ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వరరావు మాట్లాడుతూ జన్‌ధన్ పథకంలో లక్ష రూపాయల ప్రమాద బీమా, రూ.30 వేల జీవిత బీమా ప్రయోజనాలను పేదలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోడసింగ్ రామ్మోహన్, ఓబీసీ మోర్చ అధ్యక్షులు మరకా రామకృష్ణప్రసాద్, ట్రెజరర్ గొంతిన సర్వేశ్వరరావు, పామర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్లతో పంట నష్టపోయిన రైతులకు రూ.220 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ తక్షణమే ఇవ్వాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అన్నేభవన్‌లో మంగళవారం జరిగిన కౌలు రైతుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క పైసా కూడా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించలేదన్నారు. 2012 నీలం తుఫాను తరువాత హెలెన్, పైలన్, లెహర్, హుదూద్ తుఫాన్లు వచ్చాయన్నారు. వీటి దాటికి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. గత ఏడాది కృష్ణా డెల్టాలో పెసర, మినుము పంటలకు తెగులు వచ్చి వేలాది ఎకరాల పంట నష్టం జరిగిందన్నారు. సంవత్సరం గడుస్తున్నా ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. రూపేందర్‌సింగ్‌హుడా కమిటీ సిఫార్సుల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ తరువాత ఆ మాట మరిచిపోయిందన్నారు. తక్షణమే నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పి.రెడ్డయ్య, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో మంగళవారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	40-00
వంగ	24-00
బెండ	18-00
మిర్చి	22-00
కాకర	14-00
బీర	18-00
క్యాబేజి	20-00
క్యారెట్	36-00
దొండ	24-00
బంగాళదుంపలు	14-00
ఉల్లిపాయలు	21-00
దోస	16-00
ఆనప	12-00
పొట్లకాయ	10-00
అరటి	4-00
చిక్కుడు	30-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	32-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	32-00
కీరదోస	24-00
ఫ్రెంచ్‌బీన్స్	72-00
రైస్	32-00
కందిపప్పు	70-00
మినపప్పు	74-00
పెసరపప్పు	76-00
చింతపండు	110-00
ఆయిల్	62-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ : 99854 01668
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్క్రీన్ 1	దర్శకుడు
అంబికా స్క్రీన్ 2	అన్ బెల్
అంబికా స్క్రీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	అర్జున్‌రెడ్డి
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	అర్జున్‌రెడ్డి
క్రాంతి	వివిపి - 2



సత్రంపాడులో సప్తవర్ణ పుష్పాలతో పూజలు



పవరుపేటలో కలువ పూలతో పూజలు



ధన గణపతిగా గణనాథుడు



ప్రత్యేక అలంకరణలో లంబోదరుడు

జై.. జై.. గణనాథా

వినాయక చవితి ఉత్సవాల్లో ఐదో రోజు ప్రత్యేక అలంకరణలు, పూజలు

కొన్నిచోట్ల వైభవంగా నిమజ్జన కార్యక్రమాలు, అన్నదానం



నిమజ్జన ఊరేగింపు



జ్యోతిర్లింగార్చన

ఏలూరు రూరల్: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన మండపాల వద్ద రోజుకో అలంకారంలో స్వామివారిని కొలుస్తున్నారు. గణపయ్యకు నిత్య పూజలతోపాటు సామూహిక దీపోత్సవం, సప్తవర్ణ పుష్పాలతో అర్చనలు వైభవంగా నిర్వహించారు. పవరుపేటలోని విఘ్నేశ్వరాలయంలో విశేష పూజలు నిర్వహించారు. పెద్ద పోస్టాఫీసు వద్ద కుండీ సెంటర్‌లో 24 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహంకు విశేష పూజలు నిర్వహించారు. తూర్పువీధిలోని ఓంగోషాయి సిద్ధ లింగ దేవర స్వామి తృతీయ గణపతి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఏలూరు పేరయ్య కోనేరులో 22 అడుగుల భారీ మట్టి గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేపల మార్కెట్‌లో గణనాథుడికి పూజలు నిర్వహించారు. లంబోదరుడిని భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకుంటున్నారు. ఏటిగట్టు సెంటర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావుపేటలోని శంకర మందిరం ఎదురుగా గణనాథుడికి విశేష అలంకారం, ప్రత్యేక పూజలు చేశారు. పవరుపేట, రామచంద్రరావుపేట విజయవిహార్ సెంటర్‌లో స్వామిని ధన గణపతిగా అలంకరించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలను చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

రూరల్ మండలంలో..

శాంతినగర్‌లోని లక్ష్మీగణపతి స్వామి ఉత్సవాల్లో మంగళవారం దానిమ్మ ఆకులు, గులాబీ పువ్వులు, గరికతో పూజలు నిర్వహించారు. సత్రంపాడులోని శ్రీలక్ష్మీగణపతి స్వామికి సప్తవర్ణ పుష్పాలతో పూజలు చేశారు. సాయంత్రం భక్తులచే జ్యోతిర్లింగార్చన చేశారు.

ఘనంగా నిమజ్జనం

వినాయక చవితి వేడుకల్లో ఐదో రోజు కొన్నిచోట్ల వినాయక విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించి అనంతరం తూర్పులాకుల వద్ద నిమజ్జనం చేశారు. గణేశుని విగ్రహాలను బాణసంచా కాల్పుల నడుమ ఊరేగించి నిమజ్జనం చేశారు. ఊరేగింపు కార్యక్రమాల్లో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు సేవలు మరువలేనివి



బూసి వెంకటస్వామిని సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ఏలూరు అర్బన్: గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని సిఆర్‌ఆర్ అటానమస్ కళాశాల తెలుగుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. గుంటూరు జిల్లా పెదనందిపాడు కళాశాల అధ్యాపకుడు బూసి వెంటకస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమిళ, కన్నడ, బెంగాలీ వారికి ఉన్న భాషాభిమానం తెలుగువారికి లేకపోవడం దురదృష్టకరమన్నారు. గిడుగు, గురజాడ, శ్రీనివాస అయ్యంగార్, జెఎ యేట్స్ వంటి మహనీయుల త్యాగఫలితంగా వ్యవహారిక భాష ప్రాచుర్యంలోకి వచ్చి నేడు ప్రామాణిక భాషగా కొనసాగుతోందన్నారు. కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం గిడుగు చేసిన కృషి వల్లే విద్యార్థులు వ్యవహారిక భాషలో చదువుకోగలుగుతున్నారని వివరించారు. తెలుగుభాషకే కాక గిరిజన భాష అయిన సవర భాషకు కూడా గిడుగు ఎంతో కృషి చేశారన్నారు. డాక్టర్ బూసి వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ ఎ.వీరభద్రరరావు, తెలుగు హెచ్‌వోడి డాక్టర్ కొండ రవి, తెలుగు అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, బి.శంకర్, ఎస్.రవికుమార్, జయశ్రీ, హిందీ అధ్యాపకులు కె.శైలజ, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుభాషా దినోత్సవాన్ని సత్రంపాడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ మాట్లాడుతూ తెలుగుభాష వికాసానికి, వ్యవహారిక భాషోద్యమానికి గిడుగు చేసిన కృషిని వివరించారు. ఆధునిక యుగంలో తెలుగుభాష ప్రాభావాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.దీపక్‌రెడ్డి, ఏవో ఆర్‌వీ.రాజా, అధ్యాపకులు బీవీ.రమణ పాల్గొన్నారు.

ఊరు వెళితే.. దొంగలు దోచేశారు

ఏలూరు క్రైం: ఇంటికి తాళం వేసి ఊరు వెళితే దొంగలు తాళాలు పగులకొట్టి 15 కాసుల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయారు. టూటౌన్ ప్రాంతంలోని లావేటినగర్‌లో ఉంటున్న దింటకుర్తి నాగేశ్వరరావు ఈనెల 27న ఊరు వెళ్ళారు. మంగళవారం ఉదయం వచ్చేసరికి ఇంటి తాళాలు పగులకొట్టి ఉన్నాయి. బీరువాలో బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. 15 కాసులు బంగారు ఆభరణాలు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టూటౌన్ ఎస్‌ఐ కె.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

పోలీసుశాఖ ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలను ప్రజలు వినియోగించుకోవాలని టూటౌన్ ఎస్‌ఐ కె.రామారావు సూచించారు. టూటౌన్ పరిధిలోని చాణిక్యపురికాలనీలో ప్రజలకు ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై మంగళవారం ఎస్‌ఐ కె.రామారావు అవగాహన కల్పించారు. ప్రత్యేక యాప్ ద్వారా రిక్వెస్ట్ పెడితే గంట వ్యవధిలో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారన్నారు. ఆ ఇంటి చుట్టుపక్కల అనుమానాస్పదంగా తిరిగినా, తాళాలు పగులకొట్టడానికి ప్రయత్నించినా సమీప పోలీస్‌స్టేషన్‌లో అలారం మోగుతుందని, పోలీసులు అక్కడికి చేరుకుంటారని వివరించారు. పలువురి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్ చేశారు.

ఎక్సైజ్ దాడులు : ఇద్దరు అరెస్ట్

జిల్లాలో ఎక్సైజ్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. పోలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రామపాలెంకు చెందిన రాకప మల్లేశ్వరి, తణుకుకు చెందిన కాగిత భీమేశ్వరరావు మద్యం విక్రయిస్తుండగా అరెస్టు చేసి వారి నుంచి 23 మద్యం బాటిళ్ళను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

స్వచ్ఛభారత్ పోటీలకు జశ్వంత్‌సాయి

ఏలూరు అర్బన్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ - సైన్సు పాత్ర, సాంకేతిక హామీలు, సవాళ్లు అనే అంశంపై నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో శ్రీశర్వాణి స్కూలు విద్యార్థి బి.జశ్వంత్‌సాయి ప్రథమ బహుమతి సాధించాడు. అనంతపురంలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. హెచ్‌ఎం సిహెచ్ సత్యశారద, డైరెక్టర్ కె.మదనమోహనరాజు, గైడ్ టీచర్ ఎ.మురళీకృష్ణ, తదితరులు జశ్వంత్‌ను అభినందించారు.

చేనేతపై జీఎస్టీ మినహాయించాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: చిలపలనూలుపై ఐదు శాతం జీఎస్టీ రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు డిమాండ్ చేశారు. జీఎస్టీ నుండి చేనేత రంగాన్ని పూర్తిగా మినహాయించాలన్నారు. ఈ మేరకు చేనేత కార్మికతులంతా దేశవ్యాప్త ఆందోళన చేపడతామన్నారు. ఆగస్టు 31న పాలకొల్లులో చేనేత సహకార సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు.

లీజు పద్ధతిలో దేవాదాయశాఖ స్థలాలు



ఆరు జిల్లాల్లో 60 స్థలాలు గుర్తింపు

త్వరలో బహిరంగ వేలం

దేవాదాయ శాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్

నరసాపురం: పట్టణ ప్రాంతాల్లోని దేవాదాయశాఖకు చెందిన స్థలాలను లీజు పద్ధతిలో వ్యాపార సంస్థలకు అప్పగించనున్నట్లు దేవాదాయశాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ అజాద్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని మన్నెం సత్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ రిజియన్ పరిధిలోని శ్రీకాకుళం, విశాఖ, విజయనగరం, తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లో మొత్తం 60 స్థలాలను గుర్తించామన్నారు. కొన్నేళ్లుగా ఈ స్థలాలు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి వల్ల శాఖకు ఎటువంటి ఆదాయం లభించడం లేదన్నారు. మరోవైపు వ్యాపార సమూదాయాలను నిర్మించి అద్దెకు ఇవ్వాలన్నా నిధుల కొరత ఉందన్నారు. దీంతో ఖాళీగా ఉన్న ఈ 60 స్థలాలను లీజు పద్ధతిలో వ్యాపార సంస్థలకు అప్పగించాలని నిర్ణయించామన్నారు. 30ఏళ్ళు పాటు లీజు కాలం ఉంటుందన్నారు. బహిరంగ వేలం ద్వారా వ్యాపారులు పాడుకోవచ్చున్నారు. అయితే పాటదారుని గత మూడేళ్ళకాలంలో వ్యా పార నిర్వహణ, ఆర్థిక స్థితి, ఆదాయ పన్ను చెల్లింపు ఇతర అంశాలను పరిశీలించిన తరువాతే లీజు ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. త్వరలో వేలం పాటకు నోటిఫికేషన్ ఇస్తామన్నారు. జిల్లాలో నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఏలూరు ప్రాంతాల్లోని కొన్ని ఆలయాల భూములను ఈతరహా లీజులకు ఇస్తున్నామన్నారు. ఈ స్థలాన్ని 500 నుంచి 1000 గజాల పైనే ఉన్నాయన్నారు. ఆయన వెంట ఈవోలు గణేష్శ్వరావు, సిబ్బంది ఉన్నారు.

పాలదిగుబడి పెంచేందుకు ప్రత్యేక చర్యలు

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గాంధీ

పెంటపాడు: జిల్లాలో పాలదిగుబడి పెంచి రైతులకు ఆర్థిక లాభాన్ని సమకూర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పాకలపాటి గాంధీ అన్నారు. మంగళవారం పెంటపాడులో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం ఛైర్మన్ గాంధీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ జిల్లాకు నూతనంగా సెక్స్‌డ్‌సెమన్ డోసులు 240 వచ్చాయన్నారు. వీటిలో హెచ్‌ఎఫ్ జాతికి సంబంధించినవి 40, జెర్సీ 200 డోసులు ఉన్నాయన్నారు. వీటి అసలు ధర రూ.1000 కాగా రైతులకు వీటిని సబ్సిడీపై కేవలం రూ.250కు మాత్రమే అందజేస్తున్నామన్నారు. ఈ సెమన్(వీర్యం) వల్ల ఆడదూడలు మాత్రమే పుడతాయని, దీని వల్ల పాలదిగుబడి పెరిగి రైతులకు ఆర్థిక పరిపుష్టి సమకూరుతుందన్నారు. వచ్చేనెల మొదటి వారంలో జిల్లా లో అన్ని గోపాలమిత్ర కేంద్రాలలోను పశువైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 200 గోపాలమిత్రల కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 185 మంది మాత్రమే ఉన్నారన్నారు. అ లాగే అదనంగా మరో 15 కేంద్రాలు ఏ ర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఇన్‌చార్జి కార్యనిర్వాహణాధికారి బీఆర్ అంబేద్కర్, సీపీవోలు అప్పారావు, ప్రసాద్‌రాజు, కార్యవర్గ సిబ్బంది పాల్గొన్నారు.



గృహ నిర్బంధం చేసిన దృశ్యం

మాలమహానాడు నేతల గృహ నిర్బంధం

పాలకొల్లు అర్బన్: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్‌ను మంగళవారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్‌ఆర్ పేటలోని ఆయన నివాసంలో రాజేష్‌తోపాటు మాలమహానాడు కార్యకర్తలు పలువురిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పెనుగొండ గాంధీబొమ్మల సెంటర్‌లో కొందరు వ్యక్తులు ఇటీవల ఏర్పాటుచేసిన విగ్రహాలను అధికారులు తొలగించిన నేపథ్యంలో మంగళవారం పంచాయతీ సమావేశం జరుగుతున్న సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగరాదన్న ఉద్దేశంతో ముందస్తు జాగ్రత్త చర్యగా గృహ నిర్బంధం చేసినట్లు పట్టణ ఏఎస్సై ఎస్ఎన్ ముత్యాలరావు తెలిపారు.

నేడు ఉద్యాన విశ్వ విద్యాలయంలో భవనాలకు శంకుస్థాపన

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

ఉద్యాన విశ్వవిద్యాలయంలో బుధవారం 'నవభారత్ నిర్మాణం-సంకల్పంతో సిద్ధి' అనే కార్యక్రమం నిర్వహించనున్నారు. 2022నాటికి వ్యవసాయ ఆదాయం రెండింతలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. అందులో భాగంగానే ఉద్యానవిశ్వవిద్యాలయంలో బుధవారం కృషివిజ్ఞాన కేంద్ర పరిపాలన భవనాలు, రైతుల హాస్టల్ వసతి భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లామంత్రులు పైడికొండల మాణిక్యాలరావు, పితానిసత్యనారాయణ, జవహార్‌లు హాజరుకానున్నారని కృషివిశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు ఆర్‌వియస్‌కె రెడ్డి తెలిపారు.



పందుల్ని తుపాకితో కాల్చుతున్న దృశ్యం

ఆకివీడులో పందుల నిర్మూలన

ఒకేరోజు 340 పందులు కాల్చివేత

ఆకివీడు: గ్రామంలో పందులు నిర్మూలనా కార్యక్రమం ఉద్యమంలా చేపట్టారు. సర్పంచ్ గొంట్లా గణపతి, కార్యదర్శి ఠాగూర్ ఆదేశాలతో మంగళవారం గ్రామంలో ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టారు. తుపాకులు, కర్రలతో సుమారు 340 పందులను నిర్మూలించారు. ఠాగూర్ మాట్లాడుతూ గ్రామంలో దాదాపు వారం రోజులు పాటు ఇదే కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. వర్షాలు తగ్గిన తరువాత ఆకివీడులో చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అదే విధంగా కుక్కలను కూడా నిర్మూలిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి

పిల్లలకు గాయాలు

ఉంగుటూరు: రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ ఒక వ్యక్తి మృతిచెందాడు. ఉంగుటూరు మండలం ఎల్లమాడు గ్రామానికి చెందిన లంకా వెంకటేష్ అతని పిల్లలు సుమంత్, యువరాజు, మహాలక్ష్మిలు వినాయకచవితి పండుగకు గణపవరం మండలం మొయ్యేరు వెళ్ళారు. సోమవారం సాయంత్రం అక్కడ నుంచి బయలుదేరి స్వగ్రామం నల్లమాడు వెళ్తుండగా చేబ్రోలు రైల్వేగేటు వద్ద తాము ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని మలుపుతిప్పుతుండగా తణుకు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటేష్, సుమంత్‌లు తీవ్రంగా గాయపడగా వారిని అంబులెన్స్‌లో విజయవాడ తరలించగా వెంకటేష్ (35) చికిత్సపొందుతూ మృతిచెందినట్లు చేబ్రోలు యస్సై తాడినాగ వెంకట్రాజు తెలిపారు. ఈ ప్రమాదంలో వెంకటేష్ పిల్లలు గాయపడ్డారు. ఈ కేసును చేబ్రోలు యస్సైతాడి నాగవెంకట్రాజు దర్యాప్తుచేస్తున్నారు.

మినీ లోకం



ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	32	25
భీమవరం	31	25
తణుకు	33	25
తాడేపల్లిగూడెం	33	25
నరసాపురం	31	25
పాలకొల్లు	31	25
నిడదవోలు	33	25
కొవ్వూరు	33	25
జంగారెడ్డిగూడెం	33	25

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	13
రాణి చిన్నయమ్మారావు సదనం	27
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	6
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పరాయ సదనం	105
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	90.00
లైవ్ రిటైల్	105.00
విత్ స్కిన్	147.00
స్కిన్ లెస్	173.00
గుడ్డు ధర ఒక్కింటికి	రూ. 3.59

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 30,690
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	: 28,239
వెండి (కేజీ)	: 40,970

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



ఆ.. 2 గంటలు..రోడ్డుపైనే...

నల్లజర్ల : నల్లజర్ల మండలం అనంతపల్లి ఎర్రకాల్వ బ్రిడ్జిపై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొట్టుకోవడంతో కొవ్వూరు-గుండుగొలను ప్రధాన రహదారిపై రెండు గంటలు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాజమండ్రి నుంచి ఏలూరు వైపు వస్తున్న లారీ ఏలూరు నుంచి రాజమండ్రి వైపు వెళుతున్న లారీని మంగళవారం ఉదయం ఢీకొట్టింది. దీంతో లారీ ఎర్రకాల్వ వంతెనకు అడ్డంగా తిరగడంతో కొవ్వూరు-గుండుగొలను ప్రదాన రహదారిపై సుమారు రెండు గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి.అనంతపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.డ్రైవర్లుకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో కేసు నమోదు చేయలేదని అనంతపల్లి పోలీసులు పేర్కొన్నారు. అయితే ప్రమాదం ఉదయం జరగడంతో కళాశాలకు, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, ఉద్యోగులు,ప్రయాణికులు సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు.ఆటోల సహయంతో తక్కువ దూరంలో ఉన్న ప్రయాణికులు చేరుకున్నప్పటికి దూరప్రాంతాలకు వెళ్ళే వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కనబడుటలేదు...!

తాడేపల్లిగూడెం రూరల్ : భార్య కనిపించడంలేదని భర్త ఫిర్యాదు చేశాడు. తాడేపల్లిగూడెం మండలం మార ంపల్లికి చెందిన మిద్దే కొండమ్మ ఈ నెల 25న బయట కు వెళ్లి మళ్లి తిరిగి రాలేదు.దీంతో భర్త వయ్యేరు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ బి శ్రీనివాస్ తెలిపారు.

స్కూల్ బస్ బ్రేక్ ఫెయిలై....

తాడేపల్లిగూడెం రూరల్ : అంతా పదేళ్లలోపు చిన్నారులు.. పాఠశాల ముగించుకుని ఇంటికి వెళ్దామని బస్సులో బయలుదేరారు. ఇంతలో మరో బస్సు బ్రేక్ ఫెయిలై ముందు భాగం ఢీకొట్టింది. దీంతో అంతా హాహాకారాలు చేశారు. అయితే బస్సులో ఉన్న చిన్నారులకు ఏం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. సుమారు అరగంట పాటు వంతెనపై వాహనాలన్నీ నిలిచి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ ప్రమాదం చూసిన వారంతా పెద్ద ప్రమాదం తప్పిందనుకున్నవారే. ఇలా పాఠశాల బస్సులు కండీషన్‌లో లేకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనలో తాడేపల్లిగూడెం నారాయణ స్కూల్ బస్ బ్రేక్ ఫెయిలై... ప్రజ్ఞా స్కూల్ బస్సును ఢీకొట్టింది.



విద్యుదాఘాతంతో ఒకరి మృతి


మృతిచెందిన సత్యనారాయణ

మొగల్తూరు: విద్యుదాఘాతంతో ఒక వ్యక్తి మృతిచెందాడు. మొగల్తూరు మండలంలోని కాళీపట్నం తూర్పు పంచాయతీకి చెందిన దాసరి సత్యనారాయణ (58) నరసాపురంలోని ప్రైవేట్ స్కూల్ వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.మంగళవారం ఉదయంబోరు నీళ్ళు తెచ్చుకునేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చాడు.అయితే తన ఇంటి సమీపంలో తెగిన 32 కెవి విద్యుత్ వైరు ను తప్పించేందుకు పట్టుకుని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడుకి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రైలు నుంచి జారిపడి...



తాడేపల్లిగూడెం రూరల్ : రైలు నుంచి జారిపడిన వ్యక్తి మృతిచెందాడు.ఈ నెల 27న తాడేపల్లి గూడెం-నవాబుపాలెం స్టేషన్ల మధ్య విశాఖపట్టణం వైపు వెళ్తున్న రైలు నుంచి జారి పడి గుర్తు తెలియని వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి.దీంతో అతన్ని విజయవాడ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడు కాఫీరంగు ఫ్యాంట్ ధరించాడు. కుడి చేతి భుజంపై శివలింగం పచ్చబొట్టు ఉందని వివరించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9494398937కు సంప్రదించాలని కోరారు.

నీలాద్రిపురంలో బాలిక..

మండలంలోని నీలాద్రిపురానికి చెందిన బాలిక ఈ నెల 27వ తేదీ రాత్రి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయింది. దీంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన బాలిక పదోతరగతి చదివి ఇంటి వద్దే ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఒకరికి రిమాండ్

చాగల్లు : మండలంలోని ఊనగట్ల గ్రామానికి చెందిన బాలికను మోసగించిన నిందితుడు నంద శ్రీనును అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఎం జయబాబు మంగళవారం తెలిపారు.జూలై 29వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేశామన్నారు.ఈ మేరకు మంగళవారం అరెస్టు చేసి నిడదవోలు కోర్టుకు రిమాండ్ విధించినట్లు చెప్పారు.

కుక్కునూరులోనే పుట్టా.. అయినా తీసేశారు : సుబ్బరాజు, కుక్కునూరు



మాది కుక్కునూరు. నా పేరు కుచ్చర్లపాటి సుబ్బరాజు..కుక్కునూరులోనే పుట్టా.. ఇక్కడే ఉంటున్నా.. రేషను, ఓటరు, ఆధార్ కార్డు అన్నీ ఉన్నాయి. అయినా జాబితాలో చోటు కల్పించలేదు. ఏం జరిగిందో అర్థం కావడంలేదు. ఇప్పుడు నేను ఏం చేయాలి... నా పరిస్థితి అర్థం కావడంలేదు.

అన్ని ఆధారాలున్నాయి.. అయినా పేరు లేదు : నూజేటి నర్సమ్మ, ముత్యాలంపాడు



మాది వింజరం పంచాయతీలోని ముత్యాలంపాడు.. నా పేరు నూజేటి నర్సమ్మ పరిహారం పొందడానికి అన్ని ఆధారాలున్నాయి.. అయితే జాబితాలో పేరులేదు.నాకంటూ ఎవరూ లేరు.. కూలి పనులు చేసుకుని జీవనం గడుపుతున్నా...పరిహారం రాకపోతే నా గతేంటి..నేనెలా బతికేది..

పరిహారం.. పరిహాసం.. అర్హులెవరికీ అన్యాయం జరగనివ్వమని చెబుతూనే అన్యాయం చేసేశారు.. జాబితాల్లో పేర్లు లేకుండా చేసేవారు.. ఉన్నవాళ్లను చంపేశారు.. అర్హులను తొలగించేశారు.. ఊళ్లను ఊళ్లనే లేపేశారు.. పోలవరం పరిహారం జాబితా అంతా తప్పులతడకగానే వచ్చింది.. దీంతో విలీన మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడు నిర్వాసితుల్లో అలజడి ఆరంభమైంది.. ముందుగానే ముంచేశారంటూ విలీన మండలాల లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.. దీనిలో భాగంగా జాబితాపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

ముందుగానే.. ముంచేశారు!


కుక్కునూరు పంచాయతీ వద్ద జాబితా వింటున్న లబ్ధిదారులు

కుక్కునూరు : ఉత్కంఠ వీడింది.పోలవరం నిర్వాసి తులకు అం దించే పరిహారంపై కీలక పక్రియ ఆరంభ మైంది. విలీన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల నిర్వాసితుల ఎదురుచూపులకు తెరపడింది. పోలవరం నిర్వాసితులకు పునరావాస పరిహారం (ఆర్అండ్ఆర్) అం దించే పక్రియలో భాగంగా ప్రభుత్వం మంగళవారం లబ్ధిదారుల జాబితా విడుదల చేసింది.అయితే జాబి తాలో పలువురు నిర్వాసితు లకు అన్యాయం జరిగింది. స్థానికంగానే ఉంటున్నా తొలగించేశారు. అలాగే బతికి ఉన్న పలువురిని మృతులుగా చూపించారు. గ్రామంలో కొన్ని కాలనీల్లో ఉంటున్న నిర్వాసితుల పేర్లు గల్లంతయ్యాయి.18 ఏళ్ల నిండిన వారిలో కొందరికి అన్యాయం జరిగింది.సర్వే జరిగిన సమయానికి స్థానికంగానే ఉండి అనంతరం పెళ్లయిన వారికీ చోటు కల్పిస్తామని చెప్పినప్పటికీ వారి పేర్లు తొలగించారు.ఇదే సమ యం లో ఏ అర్హతలు లేని కొందరికి అనూహ్యంగా జాబితా లో చోటు కల్పించారు.స్థానికంగా రేషను,ఆధార్, ఓటరు కార్డు ఉండి చిన్న చిన్న ఉద్యోగాలకు ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిని దాదాపు 95 శాతం తొలగిం చారు. పునరావాస జాబితా మండలంలోని నిర్వాసితుల్లో అల జడి రేపుతోంది.దీనిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం....

గ్రామాలకు.. గ్రామాలే లేచిపోయాయి..

ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో పలు గ్రామాలు అసల్లేవు. కుక్కు నూరు పంచాయతీలోని వంజంవారిగుంపు, నల్లకుంట, అమరవరం పంచా యతీలోని రాజీవ్‌నగర్, మెండువారిగూడెం, ఉప్పేరు పంచాయ తీలోని రొట్టగుట్ట,ఉప్పేరు ఎస్టీ కాలనీలో కొంత భాగం, పెదరావిగూడెం బూరుగువాయిలోని కొన్ని వార్డుల్లోని నిర్వాసితుల పేర్లు జాబితాలో లేవు.ఈ గ్రామా లన్నీ పోలవరం ముంపులో లేనివిగానూ...గిరిజనులకు నిర్వాసితుల కాలనీ లు ఇచ్చిన గ్రామాలుగా చూపుతున్నారు..గ్రామాలకు గ్రామాలే జాబితాలో లేకపోవడం నిర్వాసితు ల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. తొలిదశలో విడుదల చేసిన జాబితాలో ఈ గ్రామాల్లోని నిర్వాసితులను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రస్తుతం వీరికి చుక్కెదురైంది.దీనిపై గ్రామాల్లో ఇప్పటికే అలజడి రేగుతోంది.తమకు న్యాయం చేయాలంటూ బుధవారం కెఆర్‌పురంలో జరిగే గ్రీవెన్స్‌కి తరలి వెళ్లడానికి సన్నద్ధమవు తున్నారు.ప్రస్తుత భూసేకరణాధికారి జేసీ కోటేశ్వరరావును కలసి తమ గోడు విన్నవించాలని నిర్వాసితులు సమాయాత్తమవుతున్నారు.

- పోలవరం పరిహారం.. పరిహాసమే
- అర్హుల పేర్లూ తొలగింపు
- గ్రామాలకు.. గ్రామాలే జాబితాలో ఖాళీ
- పరిహారంలో యువతకు చుక్కెదురు
- లబోదిబోమంటున్న నిర్వాసితులు

జాబితా వచ్చిందిలా...

కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో జాబితా నిర్వాసితులకు అందుబాటులో ఉంచారు.జాబితాలో కేవలం నిర్వాసితుని పేరుతో పాటు పరిహారానికి అర్హుడైతే ఎస్సీ,ఎస్టీలకు రూ.6.86 లక్షలు, ఇతరలకు రూ.6.36 లక్షలుగా చూపించారు. అలాగే పరిహారానికి అనర్హుడు అని భావించిన వారిని నాన్ రెసిడెన్షియల్ రిజెక్టెడ్‌గా చూపించారు.గతంలో ఇళ్లకు సంబంధించిన పరిహారం ఇందులో నమోదు చేయలేదు. దీంతో పంచాయతీల్లో జాబితాను చదవడం ఆరంభించగానే నిర్వాసితుల్లో ఉత్కంఠ రేగింది.ఆసక్తిగా విన్నారు.

18 ఏళ్లు నిండినా తొలగింపు

వేలేరుపాడు : ఆర్అండ్ఆర్ తుదిజాబితా విడుదలైంది. ముందుగా అనుకున్న విధంగానే భారీగా తొలగింపులు జరిగాయి. అడ్డదారుల్లో ప్యాకేజీలు పొందాలని వేలాది రూపాయలు లంచాలు వెదజల్లి గుర్తింపు కార్డులు పొందిన వారికి నిరాశే ఎదురైంది. అయితే 18 ఏళ్ల నిండిన వారిని ఏదో ఒక కారణంచేత తొలగించడం విమర్శలకు తావిస్తోంది. చదువుల నిమిత్తం వేరేప్రాంతాల్లో ఉండడం, స్థానికంగా నివాసం ఉండడం లేదన్న కారణంతో .జాబితా నుంచి తొలగించారు. 2016 అక్టోబర్ 18 18 ఏళ్ల నిండిన వారికి ప్యాకేజీ వర్తించాల్సి ఉంది. అలాంటి వారినందరినీ సర్వేలో భాగంగా జాబితాలో చేర్చారు. సర్వే పూర్తయిన తరువాత వివాహాలు చేసుకుని వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన యువతులను స్థానికంగా ఉండడం లేదన్న కారణంగా తొలగించారు. దీనిపై నిర్వాసితుల్లో ఆగ్రహం వ్యక్తమ వుతుంది. అంతే కాకుండా జాబితాలో అనేక తప్పులు దొర్లాయి.

ప్రకటించని ఇంటి పరిహారం..

గతంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు ఇళ్ళ నష్టపరిహారం ప్రకటించారు.ఈ సారి మాత్రం ఇళ్ళ నష్టపరిహారం ప్రకటించలేదు. దీంతో నిర్వాసితుల్లో గందరగోళం నెలకొంది. ప్యాకేజీతో సరిపెట్టి ఇళ్ళకు నష్ట పరిహారం ఆపేస్తారా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అధికారుల్లో సమన్వయ లోపం భారీగా కనిపిస్తోంది.

మా పెరటి తోట కూరగాయలన్నీ..

ఆ ఊరులో ఎవరూ కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్ళాల్సిన పనిలేదు.. ఎందుకంటే వారికి కావలసినవి వారే పండించుకుంటారు.. ఏ ఇంటివద్ద చూసినా పెరట్లో, ఖాళీ స్థలాల్లో కూరగాయల పాదులు..మొక్కలే కనిపిస్తాయి. గ్రామంలోని మహిళలందరూ వారి ఇళ్ల వద్ద గల ఖాళీస్థలాల్లో కూరగాయలు పండిస్తారు..అందరూ ఒకేరకం కాకుండా వివిధ రకాలు పండిస్తుంటారు. పండించిన కూరగాయలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆకు కూరలను కూడా పండిస్తారు..

- ఆ గ్రామంలో ఇంటింటా కూరగాయల సాగు
- ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుంటారు
- పురుగు మందులు లేని ఆహారం వారి సొంతం
- వెంకట్రాయపురం మహిళల ఆదర్శం



పెరవలి : పెరవలి మండలం వెంకట్రాయపురం గ్రామంలో మహిళలందరూ వారి ఇళ్ల వద్ద ఉన్న కొద్దిపాటి స్థలాల్లో కూరగాయలు పండించడంలో పెట్టింది పేరు. ఈ గ్రామంలో సుమారు 200 కుటుంబాలు ఉంటాయి. ఇళ్ల వద్ద ఖాళీ స్థలాలు లేకపోతే డాబాలపైన కూడా కూరగాయలు పండిస్తుంటారు. ఎటువంటి పురుగు మందులు వినియోగించరు. దీంతో సురక్షితమైన కాయగూరలు వారి సొంతం. పండించిన కూరగాయలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు.. తమ పెరట్లో పండిన కూరలు వారికిచ్చి వారినుంచి మరోరకం తీసుకుంటారు. దీంతో ఆ కుటుంబాల మధ్య ఆత్మీయభావం పెరుగుతుంది. ఆరోగ్యకరమైన ఆహారంతో ఆటు వారిమధ్య మంచి వాతావరణం నెలకొంటుంది.. డబ్బులు కూడా మిగులుతున్నాయని అక్కడి మహిళలు అంటున్నారు. కూరగాయలలతో పాటు ఆకు కూరలు కూడా పండిస్తుంటారు. వేరే గ్రామస్థులు ఎవరైనా వస్తే ఇక్కడున్న పరిస్థితి చూసి ముచ్చట పడతారని చెబుతున్నారు. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం డ్వాక్రా ద్వారా మహిళలకు 14 రకాలు కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు ప్యాకెట్లును రూ.5లకు అందిస్తున్నది. వెంకట్రాయపురం గ్రామ మహిళలు వీటిని ఉపయోగించుకుని ఇళ్ల వద్ద ఈ కూరగాయల సాగు చేస్తున్నారు.





వెంకట్రాయపురం గ్రామం వ్యూ

ఒకరికొకరం ఇచ్చుకుంటాం



చాలాకాలం నుంచి ఇళ్ల వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో కూరగాయలు పండించుకుంటున్నాం. పండించిన కూరగాయలు ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటాం.. దీంతో కావాల్సిన అన్నిరకాల కూరగాయలు మాకు లభ్యమవుతున్నాయి. మేము ఒక్కొక్కరం వివిధ రకాల కూరగాయలు పండిస్తున్నాం.

- చెల్లింకి సత్యవతి, స్థానిక మహిళ



డాబాపై ద్రాక్షా తోట పెంపకం

ఆరోగ్యకరమైన ఆహారం



ఆకుకూరలు, కాయకూరలు పెంచడం వల్ల ఇంటికి సరిపడే కూరగాయలతో పాటు చుట్టుపక్కల వారికి ఇవ్వడానికి సరిపడే కూరగాయలు పండిస్తున్నాం. వీటికి ఏ విధమైన పురుగు మందులు ఉపయోగించకపోవడం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం పొందుతున్నాం.

- జీ.నాగవేణి, మహిళ

మార్కెట్‌కు వెళ్ళే పనిలేదు



14 రకాల విత్తనాలతో కూడిన ప్యాకెట్‌ను ప్రభుత్వం రూ. 5 లకు డ్వాక్రా ద్వారా మహిళలకు ఇస్తున్నది. ఆ విత్తనాలతో మా ఇంటివద్ద ఉన్న ఖాళీ స్థళాల్లో కూరగాయలు పండించుకుంటున్నాం. ఇంటి అవసరాలకు బయటకు వెళ్ళే అవసరం మాకు రాదు.

- పి. అనంతలక్ష్మి

ఆక్వాలో సాంకేతిక పరిజ్ఞానం



మొగల్తూరులో రొయ్యల చెరువులో ఏర్పాటు చేసిన ఆటోమెషీన్

యాంత్రీకరణ ద్వారా ఆక్వా రైతులకు ప్రోత్సాహం

నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో మత్స్యశాఖ ప్రయోగం

మొగల్తూరు:

లక్షల్లో లీజు.. వేలాది రూపాయలు పెట్టుబడులు.. నీళ్ళలో డబ్బులు పోసి లాభాలు వస్తాయోలేదో .. అసలు సొమ్ము అయినా వస్తుందో లేదో తెలియని ఆందోళనతో గడిపే ఆక్వా రైతులుకు ప్రభుత్వం అండగా నిలవనుంది.. ఆక్వా రైతులలకు ఇకపై తమ పంటపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది. జిల్లాలో మత్యశాఖ జాయింట్ డైరక్టర్ డాక్టర్ అంజలి నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లో ప్రయోగాత్మకంగా సాంకేతిక పరిజ్ఞానంతో రైతులు రొయ్య సాగు చేసుకునేందుకు అనువుగా నూతన యాంత్రీకరణ యంత్రాలను ప్రవేశపెట్టారు. రొయ్యల చెరువుకు ప్రతీ పంటకు లక్షలాది రూపాయలు అప్పో సప్పో చేసి పెట్టుబడి పెట్టిన రైతన్నకు అదృష్టం ఉంటేనే లాభాల పంట..లేకుంటే పలు అవాంతరాలుతో అసలుకే నష్టంవచ్చే పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా చెరువులో సీడు వేసిన నెలరోజుల అనంతరం రేయింబవళ్ళు చెరువు వద్ద సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా కంటికి రెప్పలా కాసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ కష్టాలనుంచి గట్టిక్కించేందుకు మత్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టే చర్యలు ఫలవంతమైతే రైతులు నిశ్చింతగా ఉండచ్చు .

● చెరువులోనే ఆటోమెషీన్ వ్యవస్థ

సాగు చేపట్టిన చెరువులోనే ఆటోమెషీన్ వ్యవస్థను తీసుకువచ్చారు. దీంతో రైతులు భయాందోళనలు వీడి నిశ్చింతగా ఉండవచ్చు. సాగు చేస్తున్న చెరువులో ఏ కొద్దిపాటి మార్పులు వచ్చినా ఈమిషీన్ ద్వారా రైతుకు సెల్‌కు సమాచారం అందుతుంది. వాటర్ పారామీటర్ ఆటోమెషీన్‌గా పిలవబడే ఈ యంత్రంలో ప్రోబ్స్ అనే పరికరం ఉంటుంది. దీనిసెన్సార్లు రైతు సెల్‌కు అనుసందానంగా ఉంటాయి. సోలార్ సాయంతో ఉపగ్రహం అనుసంధానం ద్వారా పనిచేసేలా రైతు సెల్‌ను ఈ వ్యవస్థకు అనుసంధానం చేస్తారు. రైతు సెల్‌కు ఆటోమెషీన్‌కు సంబంధించిన యాప్‌ను డౌన్‌లోడ్ చేస్తారు. చెరువులో అమర్చిన ఈ మెషీన్ రిసీవర్ల ద్వారా వాతావరణంలోని మార్పులు సంభవిస్తే లోపాన్ని తెలియజేస్తూ సంబంధిత రైతు సెల్‌కు సమాచారం అందుతుంది.

● ఆటోమెషీన్ ద్వారా నాలుగు పరిశీలనలు

రొయ్యల సాగులో నాలుగు అంశాలకు సంబంధించి సమస్యలు తలెత్తుతుంటాయి. హైడ్రోజన్ నిద్రావస్థ (పీహెచ్), ఆక్సిజన్ స్థాయి(డీవో), ఉష్ణోగ్రత, అమోనియా సవ్యంగా ఉంటేనే సాగు లాభదాయకంగా ఉంటుంది. ఈ ఆటోమెషీన్ ద్వారా అకస్మాత్తుగా చెరువులో తేడా వస్తే రొయ్యలు అప్పటికప్పుడే పట్టుబడి పట్టాల్సి ఉంది. రైతులు చెరువు వదిలి ఎక్కడికి వెళ్ళినా ఈ సాంకేతిక పరికరంతో ఎప్పటికప్పుడు సమాచారం అందే వెసులుబాటు ఉండటంతో రైతులు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంది.



చెరువలో ఆటో మెషన్‌ను పరిశీలిస్తున్న మత్యశాఖ జాయింట్ డైరెక్టర్ అంజలి,సిబ్బంది

● రాయితీపై అందించేందుకు కృషి చేస్తున్నాం

రొయ్యల చెరువులో ఆటోమెషీన్ యంత్రాలు ఏర్పాటుకు సబ్సిడీపై అందించేందుకు కృషి చేస్తున్నాం. జిల్లాలో ప్రయోగాత్మకంగా మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసి రైతులకు ముందుగా అవగాహన కల్పిస్తున్నట్లు మత్యశాఖ జాయింట్ డైరక్టర్ డాక్టర్ అంజలి తెలిపారు. చంద్రన్న రైతు క్షేత్రం పేరుతో కార్యక్రమాలు నిర్వహించి తక్కువ ఖర్చు, సహజ సిద్ధంగా మత్స్య సంపదను పెంచేలా రైతులను ప్రోత్సహిస్తామన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి తమ శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారులతో పాటు ఆక్వా రైతులకు సబ్సిడీపై ఆటోమెషీన్‌లు, సీసీ కెమెరాలు, సోలార్ ఇంజన్లు, సీసీ కెమెరాలు, సోలార్ టార్చ్‌లైట్లు, సోలార్ ఏరియేటర్‌లు 50 శాతం సబ్సిడీపై అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

ఇళ్లే.. అదిరే..!

- కళ్లు చెదిరే ఇంటీరియర్ అందాలు
- మారుతున్న ట్రెండ్‌తో ఇళ్ళ నిర్మాణాలు
- పోటా పోటీగా కొత్త సొబగులు



వివిధ రకాల మోడల్స్‌లో లైట్లు

ఇల్లు చూస్తే ఇల్లాలిని చూసినట్లే అని అనేవారు. తాటాకిల్లు అయినా, పెంకుటిల్లియినా ఇంట్లో ఉన్న వస్తువులను చక్కగా పేర్చుకోవడంతో ఇల్లు ఆకర్షణగా కనిపించేది. ఇప్పుడు ట్రెండ్ మారింది. ఇల్లు చూసి ఫిదా అవుతున్న రోజులు వచ్చాయి. ఇంటిరీయర్ డెకరేషన్ చూసి వారి అభిరుచిని కనిపెట్టేస్తున్నారు. ఇక్కడ ఇల్లాలి పాత్రలేదు.నేరుగా ఇంటీరియల్ డెకరేషన్‌దే క్రెడిట్ అంతా. గృహమే కదా స్వర్గసీమ అనుకుని మారుతున్న ట్రెండ్‌కు అనుకూలంగా మార్కెట్లోకి వచ్చిన కొత్తకొత్త డిజైన్లతో ఇంటిని డెకరేట్ చేసుకుంటున్నారు.

- తాడేపల్లిగూడెం అర్బన్

ఇప్పుడు ఇల్లు కట్టుకునే వారు సాంకేతిక విలువలకు భవన యజమానులు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంటి నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతోందో అంత కంటే ఎక్కువ డెకరేషన్ కోసం కేటాయిస్తున్నారు. ప్రహరీగోడ మొదలుకుని, వరండా, గేటు, అక్వేరియం, కుర్చీలు, సోపాలు, కప్‌బోర్డ్సు, పెద్దల బెడ్‌రూమ్స్, చిన్నపిల్లల బెడ్‌రూమ్స్, టీవీలు ఏర్పాటులో కొత్త కొత్త విధానాలు ఎంపిక చేసుకుంటున్నారు. కొంతమంది అయితే స్తోమతకు మించి కూడా డెకరేషన్‌కు ఖర్చు పెడుతున్నారు. గతంలో ఇంటికి ఎంత ఖర్చుపెట్టినా తిరిగి ఏమీ రాదురా అనే సామెత ఉండేది. కానీ ఇప్పుడు అలా ఆలోచించడం లేదు.. స్టేటస్‌కు సింబాలిక్‌గా గుర్తిస్తున్నారు. పిల్లలు ఉండే గదుల్లో ఎలాంటి వాతావరణంలో డెకరేషన్ ఉండాలి, పెద్దలు ఉండే బెడ్‌రూమ్‌లో ఉండే కలర్స్ ఎలాగుంటే బాగుంటుందనేది కొత్తగా అన్వేషణ చేస్తున్నారు. ఇంటికెళ్లగానే ఆహ్లాదాన్ని పంచే విధంగా డెకరేషన్ చేయించుకుంటున్నారు. బయటంతా వత్తిడితో ఉండేవారు ఇంటికెళ్లేసరికి ఆహ్లాదంగా ఉండాలని కోరుకుంటున్నారు.. ఇళ్లలోనే మొక్కలను పెంచుకుంటున్నారు.




ఎక్కువ డబ్బులు వెచ్చించినా ఆనందమే..



మా పాత బిల్డింగ్‌లో ఉన్న సమయంలో కూడా ఇంటిని మంచిగా డెకరేషన్ చేసుకునేవాడిని. బిల్డింగి కట్టిన తరువాత ఇంటీరియర్ డెకరేషన్ చేయించుకోవాలని నిర్ణయించాను. ఎక్కువ డబ్బులు వెచ్చించినా ఆనందంగానే ఉంది.

- మొక్కరాల శ్రీనివాసరావు, సుప్రియ జిరాక్స్

అభిరుచికి తగ్గట్టుగా డెకరేషన్



ఇళ్ల నిర్మాణంతో పోల్చుకుంటే ఇంటీరియర్ డెకరేషన్‌కు ఎక్కువ ఖర్చు అవుతోంది. నేడు ఎవరూ కూడా ఖర్చుకు వెనుకడుగు వేయడం లేదు. అభిరుచికి తగ్గట్టుగా డెకరేషన్ చేయించుకుం టున్నారు.

- బోళ్ల రాము, వ్యాపారి



మెట్లు ల్యాడింగ్



చిల్డ్రన్ బెడ్‌రూమ్




సింక్స్



తలుపులకు ఎల్ఈడీ లైటింగ్



దేవుని మందిరం



డూప్లెక్స్ టాప్ సీలింగ్

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్‌ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: సి
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: బి
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: ఎ
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: డి
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: డి
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: ఎ
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: బి
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: సి
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లేవిన్
సమాధానం: ఎ



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: సి
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: డి
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: డి
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: బి
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: డి
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: డి
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: సి
వివరణ: ఎల్లోరా మినహా మిగిలినవన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) ఋగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: బి
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. ఆయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: ఎ
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: డి
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: బి
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: ఎ
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: సి
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: డి
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: ఎ
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: ఎ
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: సి
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: డి
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: సి
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: డి
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతొవన్ డి) పారడే
సమాధానం: సి
వివరణ: బీతొవన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: డి
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: ఎ
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: బి
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలీ బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: డి
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: సి
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజల్ డి) తాన్‌సేన్
సమాధానం: బి
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: బి
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: ఎ
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఎ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఎ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్‌ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్‌ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనపుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) బైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

'సస్యరక్షణ చర్యలు చేపట్టాలి'

చింతలపూడి : ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పొలాల్లో నీటి నిల్వ వల్ల తెగుళ్ల వ్యాపించే అవకాశం ఉందని వాటికి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. మంగళవారం పోతునూరు, మల్లాయిగూడెం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. ఈ వర్షాల వల్ల అగ్గితెగులు, ఉల్లికోడు, దోమపోటు వ్యాపించే అవకాశం ఉందని రైతులకు సూచనలు ఇచ్చారు. వీటి నివారణకు ఉల్లికోడుకు కార్గోప్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు 10 కిలోలు చొప్పున వేయాలని లేదా కార్గోసైరాయిడ్ మందును ఐదు మిల్లీలీటర్ల నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. దోమల నివారణ కోసం మడిలో నీటిని మారుస్తూ ఉండాలన్నారు. అనంతరం ప్రభుత్వం పథకాలు, సబ్సిడీలు, భూసారం వంటి వాటిపై వివరించారు. రైతులు టి.రమేష్, రాంబాబు, చీకటి మురళి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



దోమల నివారణ

చర్యలు చేపట్టాలి

జె.వెంకటరమణ
వైద్యాధికారి, యర్రగుంటపల్లి పీహెచ్‌సీ.

ఈ సీజన్‌లో రోగాల బారిన పడకుండా ఉండాలంటే దోమల నివారణా చర్యలే ప్రధానం. మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన జ్వరాలు దోమల వల్లే వ్యాపిస్తాయి. ఇంటి పరిసరాల్లోను, నీళ్ల తొట్టెల వద్ద మురుగునీరు నిల్వ లేకుండా చూడాలి. నిద్రించే సమయంలో దోమతెర ఉపయోగించాలి. పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలి. బహిరంగ మలవిసర్జన జరగకుండా ప్రజలు తమ బాధ్యతగా గుర్తించాలి. జ్వరం వస్తే మూడురోజుల పాటు తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించి చికిత్స నివారణకు చర్యలు తీసుకోవాలి.

● చింతలపూడి



● గ్యాస్ సమాచారం

చింతలపూడి గాయత్రి (భారత్) గ్యాస్ ఏజెన్సీ బుధవారం గ్యాస్ సరఫరా చేసే ప్రాంతాలు..

వెలగలపల్లి, ఫాతిమాపురం, ప్రగడవరం, శంకుచక్రపురం, కేశవరం, తెడ్లం, జీలకర్రగూడెం, అన్నపనేనివారిగూడెం, కంతమనేనివారిగూడెం, ఆసన్నగూడెం, కళ్ళచెరువు, బాదరాల, ముడిచర్ల, తడికలపూడి, వీరిశెట్టిగూడెం, కామవరపుకోట, కొత్తూరు

● గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ నెంబర్లు 08823 - 222340,223655,223440
ఆన్‌లైన్ బుకింగ్ కోసం : 9440156789

● చింతలపూడి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	వీఐపీ-2
శ్రీరత్న	వివేకం
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

మాతృభాషను మరువొద్దు

గిడుగు రామ్మూర్తి చిత్ర పటం వద్ద ఉపాధ్యాయుల నివాళులు

పాఠశాల, కళాశాలల్లో ఘనంగా తెలుగు భాష దినోత్సవం



ప్రగడవరం జడ్పీ స్కూల్లో రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



సమావేశంలో మాట్లాడుతున్న కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణమూర్తి

చింతలపూడి : మండలంలో తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పలుచోట్ల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తల్లిని, మాతృభాషను మరువొద్దని తెలుగు ఉపాధ్యాయుడు కె.చంటిబాబు అన్నారు. చింతలపూడి ప్రగడవరం జడ్పీ స్కూలులో తెలుగు భాష దినోత్సవం సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగును వ్యవహారిక భాషగా వాడుకలోకి తెచ్చేందుకు కృషి చేసిన గిడుగు సేవలను వివరించారు. ఆయన రచనలు, తెలుగుభాషాభివృద్ధికి ఎంతో దోహదం చేశాయన్నారు. ఉపాధ్యాయులు పద్మకుమారి, హెచ్‌ఎం పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

● స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా రామ్మూర్తి చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఉదయ్‌శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు వాడుక భాషోద్యమ పితామహుడిగా గిడుగు కృషి చేశారని, ఆయన పుట్టినరోజునే తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నట్టు పేర్కొన్నారు. అధ్యాపకులు జె.నాగేశ్వరరావు మాట్లాడుతూ చందస్సు తెలుగుభాషకు మాత్రమే సొంతమన్నారు. తెలుగుభాష మాధుర్యాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మణిమాల, వీరకుమారి, వై.సునీత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక శ్రీచైతన్య టెక్నో స్కూలులో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా ఎదగడానికి రామ్మూర్తి రూపొందించిన వాడుక భాషే ప్రధానమని ప్రిన్సిపాల్ బి.సత్యనారాయణ అన్నారు. విద్యార్థులకు తెలుగుతల్లి వేషధారణ, చీర కట్టు, సంస్కృతి వంటి వేషధారణలతో పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. డీన్ రామ్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

కామవరపుకోట మండలంలో...

కామవరపుకోట : ఒకనాడు సంస్కృతం, నేడు ఇంగ్లీషు తెలుగు భాషను అణిచివేతకు గురిచేశాయని కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.రమణమూర్తి అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకుని సభలో ఆయన మాట్లాడారు. వ్యవహారిక భాషోద్యమానికి సారథ్యం వహించిన రామ్మూర్తివంటి మహానుభావుల ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కరీముల్లా, జి.రామ్మోహనరావు, ఎ.శ్రీనివాస్, నాగరాణి దేవి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చవితి పూజలు



రత్నా విలేజ్ గణేష్ శిబిరంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

చింతలపూడి : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు పలు చోట్ల వైభవంగా కొనసాగుతున్నాయి. ఒకటి, రెండుచోట్ల నిమజ్జన కార్యక్రమాలు కూడా జరిగాయి. ఐదో రోజు మంగళవారం రత్నావిలేజ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ శిబిరంలో మహిళలు సామూహిక కుంకుమపూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా, మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు జరిపారు. ఆరో రోజు నిమజ్జన కార్యక్రమం చేస్తామని నిర్వాహకులు రాజేష్, శంకర్ బాబు, రవి, ఈశ్వర్‌కుమార్ తెలిపారు. వెంకట్రామాబాద్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో ఆరు అడుగుల మట్టి విగ్రహాన్ని పెట్టి నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. గత ఏడాది కూడా మట్టి విగ్రహాన్నే పెట్టామని, మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామని నిర్వాహకులు మధుసూధన్‌రెడ్డి తెలిపారు. రాత్రివేళ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మెరక వీధిలో ఏర్పాటు చేసిన శిబిరంలో సిద్ధిబుద్ధి కల్యాణాలు నిర్వహించారు.



తహసీల్దార్ కార్యాలయంలో అమ్మకాలు చేసే భూముల వివరాలను పరిశీలిస్తున్న ఈడీ ఝాన్సీ

భూములపై నివేదిక పంపుతాం

ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఝాన్సీ
శింగగూడెంలో రైతుల భూములు పరిశీలన

లింగపాలెం : నిరుపేదలైన ఎస్సీలకు భూములు పంపిణీ చేసేందుకు కావలసిన భూములు అమ్మేందుకు ముందుకు వచ్చిన రైతుల భూములను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఝాన్సీ అన్నారు. 'ఎస్సీ ల్యాండ్ పర్చేస్ స్కీమ్' కింద శింగగూడెం గ్రామంలోని భూములు ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నిరుపేదలైన ఎస్సీలకు భూములు ఇచ్చేందుకు అమ్మకాలు చేసే రైతుల భూములను పరిశీలించి, ఆయా భూముల రైతులతో చర్చించి, ఆ భూముల పరిస్థితి, గ్రౌండ్ వాటర్, విద్యుత్ సదుపాయాల పరిస్థితులను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని ఆమె తెలిపారు. దీనిలో ఆర్‌డీవో చైర్మన్‌గా, తహసీల్దార్, ఎంపీడీవోలు కన్వీనర్‌లుగా, అగ్రికల్చర్ సహాయ సంచాలకుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏడీ, ట్రాన్స్‌కో ఏడీలు సభ్యులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారుల సూచనలు పాటించాలి'

లింగపాలెం : భూసార పరీక్షల ఆధారంగా అధికారుల సూచనల మేరకు పొలాల్లో ఎరువులు చల్లాలని వ్యవసాయాధికారిణి డి. రాధిక అన్నారు. మంగళవారం కొణిజర్ల గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వరి పొలాలను పరిశీలించి మాట్లాడుతూ పొలాల్లో కాండం తొలుచు పురుగు ఆశించినట్టు గుర్తించామన్నారు. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్ మందును ఒక లీటరు నీటిలో కలిపి ఎకరానికి 200 లీటర్లు మందు ద్రావణాన్ని పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. లింగపాలెం వ్యవసాయ విస్తరణ అధికారి జె. నరసింహరాజు, ఎంపీహెచ్‌ఈవోలు టి. నాగరాజు, టి. సురేష్ రైతులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలకు క్యూలో నిలబడిన దరఖాస్తుదారులు

60 యూనిట్లకు 900 మంది అభ్యర్థులు

తడికలపూడి ఎస్‌బీఐ పరిధిలో ఉపాధి ఇంటర్వ్యూలు

కామవరపుకోట : తడికలపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఐదు గ్రామాల అభ్యర్థులకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ ద్వారా బీసీ కార్పొరేషన్ 11 మందికి, ఎస్సీ కార్పొరేషన్ 30 మందికి, కాపు కార్పొరేషన్ ద్వారా 19 మందికి రుణాలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 60 యూనిట్లకుగాను 812 మంది దరఖాస్తులు అందజేశారు. దరఖాస్తు చేయని వారికి కూడా అవకాశం ఇవ్వడంతో మంగళవారం దాదాపు 900 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో జీఆర్ మనోజ్ తెలిపారు. యూనిట్లు 60 కాగా, దాదాపు 900 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరుకావడంతో పోలీసుల సాయంతో వరుస క్రమంలో బారులు ఏర్పాటు చేసి చీకటి పడేవరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవోతో పాటు జన్మభూమి కమిటీ సభ్యులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. జడ్పీటీసీ జి.సుధీర్‌బాబు, టీడీపీ జిల్లా రైతు నాయకులు మద్దిపోటి నాగేశ్వరరావు పర్యవేక్షించారు.



దళితపేటలో పేదలకు ఆహార పొట్లాలను అందిస్తున్న పవన్ అభిమానులు

ఘనంగా పవన్ పుట్టినరోజు వారోత్సవాలు

చింతలపూడి : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ 46వ పుట్టినరోజు వారోత్సవాల సందర్భంగా మంగళవారం వెంకటాద్రిగూడెం గ్రామంలో పేదలకు ఆహార పొట్లాలను పవన్ అభిమానులు అందజేశారు. హరిజనపేటలో ఈ పొట్లాలను తీసుకువెళ్లి వృద్ధులకు, కుటుంబాలకు అందజేశారు. గ్రామంలోని వృద్ధులు పవన్‌కళ్యాణ్ సినిమా హీరో అయినప్పటికీ ఎన్నో మంచి పనులు చేయడంపై పేదలు మాట్లాడారని సేవాదళ్ సభ్యుడు టి.విజయ్‌కుమార్ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ప్రతీరోజూ ఏదో ఒక కార్యక్రమం చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో పి.శ్రీను, రాము, గోపీకృష్ణ, నాగేంద్ర, సూరిబాబు, ఈశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధి ఇంటర్వ్యూలు

లింగపాలెం : లింగపాలెం మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పరిధిలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు బయోమెట్రిక్ విధానంతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అందరూ తమ ఆధార్‌కార్డులు తీసుకురావాలన్నారు.

రేపు మండల సర్వసభ్యసమావేశం

దెందులూరు : మండలం సర్వసభ్య సమావేశం ఈ నెల 31వ తేదీన ఎం పీడీవో కార్యాలయంలో నిర్వహిస్తామని ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 31వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ సుశీల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సహకార సంఘం అధ్యక్షులు, నీటి సంఘం అధ్యక్షులు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండలస్థాయి అధికారులు పాల్గొంటారని, మండలంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ నిర్వహిస్తామని, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమావేశంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

డాక్టర్ సలహా



టీకాలు సకాలంలో వేయించాలి

డాక్టర్ ఎస్.మనోజ్‌కుమార్,
పీహెచ్‌సీ వైద్యాధికారి, పెదవేగి

తట్టు, పొంగు వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా ఎంఆర్ టీకాలు వేస్తున్నాం. తొమ్మిది నెలల శిశువు నుంచి 15 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఎంఆర్ టీకాలను వేయించాలి. వచ్చే నెల 8వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఎం ఆర్ టీకాలను వేయించాలి. గర్భవతికి రుబెల్లా వ్యాధి సోకితే ఆ ప్రభావం బిడ్డపై పడి జన్యుపరమైన లోపాలు తలెత్తే ప్రమాదం ఉంది. అంధత్వం, బుద్ధి మాంధ్యం, గుండె సంబంధ లోపాలు వచ్చే ప్రమాదం ఉంది.

● పెదవేగి

తెలుగు భాష కన్నతల్లి వంటిది

డీఈడీ కళాశాల కరస్పాండెంట్ నూకరాజు

దెందులూరు : కన్నతల్లి లాంటి తెలుగుభాషను ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్న మరువరాదని దెందులూరు విజయనగేష్ డీఈడీ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి నూకరాజు అన్నారు. గిడుగు వెంకటరామమూర్తి 154వ జయంతి సందర్భంగా మంగళవారం తెలుగుభాష పరిరక్షణ దినోత్సవాన్ని విద్యార్థిని, విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుభాష యొక్క ప్రాముఖ్యతను సీనియర్ ఉపాధ్యాయుడు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అనిల్‌కుమార్‌లు విద్యార్థులకు వివరించారు. గోపన్నపాలెంలోని గీతాంజలి కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగుభాష పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు.



తెలుగు భాష దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

ఆర్థిక స్వావలంభన దిశగా మహిళలు ముందుకు సాగాలి

పెదపాడు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న ఆర్థికపరమైన చేయూతతో వస్తువులను ఉత్పత్తి చేసే మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా ముందుకు సాగాలని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం సభ్యులు కోరారు. సెర్ప్ ఆధ్వర్యంలో వచ్చిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి సభ్యులు పెదపాడు మండల సమాఖ్య కార్యాలయంలో వివిధ గ్రామ సంఘాల మహిళలతో మాట్లాడారు. వారు ఏ విధంగా బ్యాంకుల నుంచి రుణాలను పొందుతున్నది, తిరిగి చెల్లించే విధానం, తీసుకున్న రుణాలను వారు ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ పెదపాడు మండలం మొత్తం 1551 సంఘాలుండగా వీటిలో 15498 మంది సభ్యులుగా వివిధ బ్యాంకుల నుంచి రుణాలను పొందడం జరిగిందన్నారు. వీరిచే ప్రతి నెలా సక్రమంగా పొదుపు చేయించడం, తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేలా మండల సమాఖ్య తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సమావేశంలో గ్రామ సంఘాల పనితీరు, చంద్రన్న బీమా క్లెయిమ్‌ల చెల్లింపు, వ్యక్తిగత మరుగుదొడ్లు, అన్న సంజీవని మందుల అమ్మకం తదితర అంశాలపై సమీక్షించారు. మండల సమాఖ్యకు నూతన భవన కార్యాలయ నిర్మాణమునకు స్థలం కేటాయించాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కస్తూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సెర్ప్ ప్రతినిధులు

ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన

దెందులూరు : అన్ని ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా, మరుగుదొడ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి, ఏ పథకంలోనైనా అవకతవకలు జరిగాయా అనే దానిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని ప్రభుత్వ పరిశీలన బృందం సభ్యుడు, పెదవేగి తహసీల్దార్ నజీముల్లాషా తెలిపారు. దెందులూరు మండలం సీతంపేటలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం ఎలా అందుతుంది అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చల్లచింతలపూడిలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌ను పరిశీలించారు. తరగతి గదులు, బాలబాలికల మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ మండలానికి ఆ మండలం అధికారులు కాకుండా వేరే మండలానికి చెందిన అధికారుల బృందం అన్ని ప్రభుత్వ పథకాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తోందని తెలిపారు.



సీతంపేటలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ పరిశీలన బృందం

'పంటకోత ప్రయోగాలను సమర్థవంతంగా నిర్వహించాలి'

పెదపాడు : మండలంలోని అన్ని గ్రామాల్లో పంటకోత ప్రయోగాలను సమర్థవంతంగా, కచ్చితమైన ఫలితాలను సాధించేలా నిర్వహించాల్సి ఉందని ముఖ్య ప్రణాళికా శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.సురేష్‌కుమార్ తెలిపారు. పెదపాడు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్ని గ్రామాల రెవెన్యూ అధికారులు, మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ అధికారులకు పంటకోత ప్రయోగాలు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డైరెక్టర్ టి.సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాల్లో పంట నమూనాలను సేకరించాలని, ఫసల్ బీమా పంట నమూనాలు సేకరణ, పంట కోత ప్రయోగాలను నిర్వహించాలని అన్నారు. పంట కోత ప్రయోగాల ద్వారా పంటల ఉత్పత్తి తదితర వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. పంటకోత ప్రయోగాల్లో అనుసరించాల్సిన నిబంధనలు, సూచనలను తెలియజేశారు. రెవెన్యూ సిబ్బంది, ఎంఈవోలు సమన్వయంతో వీటిని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ స్టాటికల్ ఆఫీసర్ టి.రమణ, వీఆర్వోల సంఘం పెదపాడు మండల అధ్యక్షులు నూలు జయపాల్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ టి.సురేష్‌కుమార్

చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమే

దెందులూరు : విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, శారీరక ధృఢత్వాన్ని, ఆరోగ్యాన్ని, మనస్సుకు ఉల్లాసాన్ని క్రీడలు కలిగిస్తాయని గోపన్నపాలెం సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాగంటి నారాయణప్రసాద్ (చిల్లుబాబు) అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం వ్యాయామ కళాశాలలో ప్రాజెక్టు డైరెక్టర్ పీవీకేడీ ప్రసాద్, ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో జాతీయ క్రీడా దినోత్సవంపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పలు ఈవెంట్స్‌ను నిర్వహించారు.

వృద్ధులకు అన్నదానం

పెదపాడు : పెదపాడు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద మంగళవారం వృద్ధులు, వికలాంగులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెదపాడు మండల అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారి వెదుళ్లపల్లి శేషగిరిరావు కుటుంబసభ్యుల ఆర్థిక సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెదుళ్లపల్లి రజని తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

దెందులూరు : నాగులదేవునిపాడు గ్రామపరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ వేగుంట రాణికిషోర్ ప్రారంభించారు. మంగళవారం ఆశా, అంగన్‌వాడీ వాలంటీర్ల ఆధ్వర్యంలో తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ పూర్తి చేయాలి

పెదపాడు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు జియోట్యాగింగ్‌ను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని పెదపాడు మండల విస్తరణాధికారి కె.మహలక్ష్మి తెలిపారు. పెదపాడు ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో కార్యదర్శులు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ మహాలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో నూరుశాతం ఇంటి పన్నుల వసూళ్లను నిర్వహించాలని, డిసెంబరు 30 నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం, గ్రామాల్లో పారిశుధ్యం తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

పెదవేగి : పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని పెదవేగి మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కె.వాత్సవి అన్నారు. గాలికుంటువ్యాధి కారణంగా పశువులు అనారోగ్యం పాలవుతాయని దీన్ని అధిగమించా లంటే ముందుగానే టీకాలను వేయించాలని ఆమె తెలిపారు. గాలికుంట వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేస్తోందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. వచ్చే నెలాఖరు వరకు ఈ టీకాల కార్యక్రమం జరుగుతుందన్నారు. పెదవేగి మండలంలో ఆవులు, గేదెలు సుమారు 43 వేల వరకు ఉన్నాయని, వెంటనే టీకాలు వేయించాలని అన్నారు. పశువులకు టీకాలు వేయించడంలో రైతులు సహకరించాలని ఆమె కోరారు.

యువత సాధికారతకే సోపానం

పెదవేగి : యువత నిరుద్యోగులుగా ఉంటే చెడు మార్గాలు పట్టే ప్రమాదం ఉందని పెదవేగి ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య అన్నారు. దీని నుంచి యువతను సన్మార్గంలో నడపడానికి స్వయం ఉపాధి సోపానం దోహదపడుతుందని ఆయన అన్నారు. పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలో కొప్పాకలోని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని కొప్పాక, అంకన్నగూడెం, పెదకడిమి, అమ్మపాలెం గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించారు. అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, అర్హుల ఎంపికకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ యువత ఖాళీగా ఉంటే చెడు వ్యసనాలకు బానిసయ్యే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి సోపానం పథకంలో యువతకు ఉపాధి మార్గాలను అందిస్తే ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులేస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకుడు రవిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా గణేశ్ నిమజ్జనం

దెందులూరు : గణేశ్ మహరాజ్‌కీ జై నినాదాలతో మండలంలోని పలు గ్రామాలు మారుమోగాయి. చల్లచింతలపూడిలోని గౌడపేటలో వినాయకుడికి చిత్రవిచిత్ర వేషధారణలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. దెందులూరు, కొవ్వలి, పోతునూరు, గోపన్నపాలెం తదితర గ్రామాల్లో బ్యాండ్, సన్నాయి, చిత్రవిచిత్ర వేషధారణలు, కోలాటాలతో వినాయకునికి ఊరేగింపు నిర్వహించారు. గోపన్నపాలెంలోని వినాయక ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెదవేగిలో...

పెదవేగి : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా పెదవేగి మండలంలో పలు గ్రామాల్లో వినాయకునికి ఊరేగింపు నిర్వహించారు. ఐదు రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన భక్తులు మంగళవారం ఉద యం ప్రత్యేకపూజల అనంతరం వినాయక నిమజ్జనం చేపట్టారు. ఊరేగింపు ముందు భాగాన తీన్‌మార్ డప్పులు, మేళతాళాలతో ఉత్సాహపరచగా, యువత నృత్యాలతో అలరించారు. లక్ష్మీపురం దిబ్బగూడెం సెంటర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని మంగళవారం ఊరేగించి, పోలవరం కాలువలో నిమజ్జనం చేశారు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి


పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



దారి కనుక్కోండి



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green



x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా?: జాతీయం
జంతర్‌మంతర్: 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్: 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL



తేనెటీగలు పగపడతాయి నాటికలో సన్నివేశం



జారుడు మెట్లు నాటకంలో సన్నివేశం

ఆలోచింపజేసిన నాటికలు

ఏలూరు రూరల్: హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర నాటక రంగ టెలివిజన్ అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వైఎంహెచ్ఎ హాలులో నిర్వహిస్తున్న నవ్యాంధ్ర నాటకోత్సవాల్లో మంగళవారం రాత్రి ప్రదర్శించిన నాటకాలు ప్రేక్షకులను అలరించాయి. నాటకాలు కథాబలంతో నటనానుభవంతో ప్రదర్శకులు తమ ప్రదర్శనలను రక్తి కట్టించారు. ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ వై.సాయిశ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని రెండో రోజు నాటికలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలకు కళలు, కళాకారులు ప్రతిరూపాలన్నారు. అనంతరం శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం శ్రీకాకుళం వారిచే 'తేనెటీగలు పగపడతాయి' నాటిక ఆకట్టుకుంది. బడుగు, బలహీన వర్గాలపై, దొరల పెత్తనం 40 ఏళ్ల క్రితం నాటి భూస్వామ్య వ్యవస్థకు దర్పణం పడుతూ సాగిన నాటిక రంజింపచేసింది. హైదరాబాదుకు చెందిన కళాంజలి సంస్థ 'జారుడుమెట్లు' సాంఘిక నాటకం సందేశాత్మకంగా సాగింది. తెల్లవారిపాలన పోయి మన పాలన వచ్చిన నేతలు ప్రజా సేవకన్నా తమ సేవ బంధుగణ సేవే ముఖ్యం కావడం ప్రజాస్వామ్యం పరిహసిస్తుంది. అందుకే మరో ఉద్యమం రావాలి, మరో స్వాతంత్ర్య పోరాటం జరిగి మరో జాతిపిత పుట్టాలి, ప్రజలు ఓటు అనే వజ్రాయుధంతో తిరగబడాలి, ప్రజా సేవకుల దిగజారుడుతనాన్ని చూపే నాటకమే జారుడు మెట్లు. విజయవాడకు చెందిన న్యూస్టార్ మోడరన్ థియేటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమర్పణలో 'కాంట్రవర్సీ' నాటిక ఆలోచింప చేసింది. శ్మశానాన్ని తలపించే సమాజంలో హక్కుల వెతుకులాట కోసం ఓ సగటు మనిషి పడే ఆవేదన, ఆక్రోశమే కథాంశంతో నాటిక సందేశాత్మకంగా సాగింది. సంఘం ప్రధాన కార్యదర్శి పెదపాటి రామకృష్ణ, మోదుగు కృష్ణారావు, ఎం.డి.ఖాజావలి పాల్గొన్నారు.

పట్టణాల్లో జీఐఎస్ సర్వే

◆ జియో ట్యాగింగ్‌లో ఇది ఓ భాగం ◆ ప్రభుత్వ ఆదాయం పెంచే దిశగా సన్నాహాలు ◆ ఖాళీ స్థలాలపై తప్పని పన్ను

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో ఆస్తులు ఉన్నా.. పన్ను చెల్లించడం లేదా? తక్కువ మొత్తంలో చెల్లించేలా ప్రలోభాలా పెట్టారా? పన్ను చెల్లించకుండా ఆస్తులను పరిరక్షించుకుంటున్నారా? ఇక అవేమీ చెల్లవు. పట్టణాల్లో వంద శాతం పన్ను చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారు. పన్ను చెల్లింపు మాత్రమే కాదు... భూయజమాని ఎక్కడ ఉన్నా సరే తన ఆస్తులను చూసుకోవాలన్నా వీలు పడేలా జియో ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్‌లో పొందుపరచనున్నారు. ఆ మేరకు పట్టణాల్లో సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనివల్ల మున్సిపాల్టీలకు సక్రమంగా పన్ను చెల్లించడం ద్వారా ఆదాయం పెరుగుతుంది. భూయజమానులకు ఆన్‌లైన్‌లో సమాచారం తెలుసుకునే ప్రయోజనం కలుగుతుంది. పట్టణాల్లో సమగ్ర ఆస్తుల వివరాలను జియోట్యాగింగ్ చేయడంలో భాగంగానే జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏలూరు నగరపాలక సంస్థతోపాటు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, కొవ్వూరు, నిడదవోలు, జంగారెడ్డిగూడెం పురపాలక సంఘాల్లో జీఐఎస్ సర్వే చేపట్టనున్నారు. ఇప్పటికే తణుకులో సర్వే ప్రారంభించారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘంలో నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించారు. అన్ని మునిసిపాలిటీల్లోనూ ఏకకాలంలోనే సర్వే నిర్వహించేందుకు త్వరలోనే బృందాలు రంగంలోకి దిగనున్నాయి. ప్రపంచబ్యాంకు నిధులతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మునిసిపాలిటీల్లో జీఐఎస్ సర్వేకు ఉపక్రమించింది.

డిజిటల్ డోర్ నెంబర్లు

జీఐఎస్ సర్వేలో ఆస్తుల వివరాలను నమోదు చేసుకుంటారు. నిర్మాణాలపై కేటగిరీల వారీగా వివరాలు సేకరిస్తారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో పొందుపరిచిన అసెస్‌మెంట్‌లు ఆధారంగా సర్వే చేపట్టనున్నారు. అసెస్‌మెంట్‌లో జాబితాలో లేకుండా పన్ను చెల్లించకుండా ఉండే ఆస్తులను జీఐఎస్ సర్వేలో గుర్తించనున్నారు. పన్ను చెల్లిస్తున్న భవనాలకు నిర్మాణాల్లో ఉపయోగించే టైల్స్ వంటి వసతులపైనా వివరాలు రాబడతారు. తద్వారా ఆస్తి పన్ను పూర్తిస్థాయిలో చెల్లిస్తున్నారా.. లేదంటే పన్ను తగ్గించుకునేందుకు తప్పుడువివరాలు సమర్పించారా? అనే విషయం కూడా జీఐఎస్ సర్వేలో తేటతెల్లం కానుంది. సర్వేలో భాగంగానే భవన విస్తీర్ణ వివరాలను అన్ని కోణాల్లో సేకరిస్తారు. తద్వారా వంద శాతం పన్ను రూపంలో మునిసిపాలిటీలకు ఆదాయం సమకూరనుంది. మరోవైపు ఇళ్లకు డిజిటల్ కోడ్‌ను ఇవ్వనున్నారు. పట్టణాలకు ప్రస్తుతం ఉన్న పిన్‌కోడ్ మాదిరిగానే ఇళ్లకు కూడా డిజిటల్ నెంబర్‌లను ఇవ్వనున్నారు. ఇవి అంతా ఒక క్రమపద్ధతిలో ఉంటాయి. చిరునామా తెలుసుకోవడానికి అనువుగా ఉంటాయి. రెవెన్యూ డివిజన్‌ల ఆధారంగా డిజిటల్ డోర్ నెంబర్లు కేటాయిస్తారు. డిజిటల్ డోర్ నెంబర్‌లో ఏపీ స్టేట్ కోడ్, టౌన్ కోడ్, రెవెన్యూ కోడ్, లోకల్ యూనిక్ కోడ్‌తో కలిసి డోర్ నెంబర్ ఉంటుంది.

ఖాళీస్థలాలకు కళ్లెం

పట్టణాల్లో ఖాళీ స్థలాలు సమస్యాత్మకంగా మారాయి. వర్షాలు పడితే కుంటలుగా మారిపోతున్నాయి. దోమలు విస్తరించేందుకు కారణమవుతున్నాయి. స్థల యజమానులకు నోటీసులు ఇవ్వలేకపోతున్నారు. యజమానులు ఎవరూ గుర్తించలేని పరిస్థితి నెలకొంటోంది. పన్ను చెల్లించకుండా తప్పించుకుంటున్నారు. ఖాళీ స్థలాలకు పన్ను చెల్లిస్తే మునిసిపాలిటీలకు ఆదాయం వస్తోంది. జీఐఎస్ సర్వే ద్వారా ఖాళీ స్థలాలకు కళ్లెం వేయనున్నారు. సర్వే నెంబర్ సరిహద్దులతో సహా ఖాళీ స్థలాల వివరాలు నమోదు చేస్తారు. పదేళ్ళతరువాత అయినా ఖాళీ స్థలాల్లో భవనాలు నిర్మించేందుకు పెట్టుకుంటే ఈ పన్ను చెల్లించాల్సిందే. పదేళ్ళ కాలానికి ఖాళీస్థలంపై పన్ను చెల్లించాలి. అప్పుడే ప్లాన్ మంజూరవుతుంది. ఇలా ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించకుండా ఉండే స్థల యజమానులకు జీఐయస్ సర్వే కళ్లెం వేయనుంది. మొత్తానికి మునిసిపాలిటీలకు పన్ను రూపేణా ఆదాయం పెంచేలా జీఐయస్ సర్వే దోహదపడనుంది. అలాగే స్థల యజమానులకు ఆన్‌లైన్‌లోనే వివరాలు చూసుకునే ప్రయోజనం కలుగుతుంది.

ఎంతటి పరాభవం

మొదటి పేజీ తరువాయి

ఫలితం వెలువడిన తరువాత వైసీపీ వర్గాలన్నీ దాదాపు సైలెంట్ అయ్యాయి. ప్రభుత్వ వ్యతిరేకత క్షేత్రస్థాయి వరకు పాతుకుపోయిందని, ఇక వైసీపీకి తిరుగులేదని పదే పదే వాదించిన వారంతా మా పార్టీకి మంచి అదృష్టం లేనట్టుగా కనిపిస్తోందంటూ వ్యాఖ్యానించే స్థాయికి వచ్చారు. ఎందుకనంటే కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో కాస్త వేడి పెరిగింది. కార్యకర్తల్లో ఉత్సాహం నూరిపోసేందుకు విశ్వ ప్రయత్నం జరిగింది. జిల్లా, మండలస్థాయిలో కొత్త కమిటీలు ఏర్పాటైన తరువాత కాస్త ఊపొచ్చిందని ఆ పార్టీ నేతలే తెగ సంబరపడిపోయారు. ఎలాగూ అన్నీ మనకే కలిసివస్తాయనే ధీమాతోనే నాయకత్వం ఉండేది. నంద్యాల ఉపఎన్నిక ప్రచార ఆరంభవేళ జగన్ సభలకు హాజరైన జనం.. ఫలితం పార్టీకి అనుకూలంగా ఉంటుందని సాగిన ప్రచారం వైసీపీలో ఎక్కడ లేని బలాన్ని పెంచింది. నంద్యాలలో ఉపఎన్నిక ప్రకటించిన నాడే చాలామంది నేతలు ఉప ఎన్నికలు ముగిసిన వెంటనే ఇతర పార్టీల నుంచి తమ పార్టీలో చేరే నాయకుల సంఖ్యను ఏకంగా జాబితాగా రూపొందించారు. అంతకు ముందు పీకే సర్వేలోనూ ఎవరైనా పెద్ద తలకాయలు వైసీపీలోకి చేరే అవకాశం ఉందా అనే జాబితాకు అదనంగా మరికొందరిని చేర్చేశారు. దాదాపు అరడజను నియోజకవర్గాల్లో కన్వీనర్లు మారబోతున్నారని, వీరిస్థానంలో కొత్తముఖాలు వస్తున్నాయనే ప్రచారం జరిగింది. దీనికంతటికి మూలం నంద్యాల ఉప ఎన్నిక ఫలితం అనుకూలంగా ఉంటుందనే. తీరా ఫలితం ప్రతికూలంగా మారడం పార్టీ శ్రేణుల్లో ఉన్న ఉత్సాహాన్ని పూర్తిగా నీరుగార్చింది. అనుకున్నది ఒకటి, జరిగింది ఒకటి. పార్టీకి నంద్యాలలో మంచి ఊపే కనిపించింది. ఇది అన్ని జిల్లాలకు వర్తిస్తుందనుకున్నాం. కాని అంతా తారుమారైంది. ఇప్పుడు మళ్లీ కేడర్‌లో వేడి రగిలించగలమా.. అనే సందేహం కనిపిస్తోంది. ఇది వైసీపీ ముఖ్యనేతల సంభాషణలో వినిపిస్తున్న మాట. తెలుగుదేశం కంచుకోట ఇక్కడ బద్దలు కొడతాం, ఆగండి.. నంద్యాల ఎన్నికల తరువాత చూద్దురుగానంటూ పదేపదే ధైర్యంగా చెబుతూ వచ్చిన నేతలు ఇప్పుడు తలలు పట్టుకున్నారు. అక్కడ వచ్చిన మెజార్టీ కూడా ఒక కారణం. నంద్యాల ఫలితంపై అత్యంత విశ్వాసంతో ఉన్న నాయకులు తెలుగుదేశం ఓటమి ఖాయమంటూ లక్షల్లో పందాలు కాసారు. ఎంతెలా అంటే తమ పార్టీకి పది వేలకుపైబడి మెజార్టీ సాధిస్తామని. ఇలా పందాలు కట్టిన వారంతా దిగాలు పడ్డారు. 'ఉప ఎన్నికల తరువాత మా నాయకుడు బాహుబలి అవుతాడనుకున్నాం. ఇలా బలహీనపడతారని అనుకోలేదు. ఎన్నికల వ్యూహం కూడా దెబ్బ తిన్నదేమోనని అనిపిస్తుంది' అని వైసీపీ నేతల ప్రైవేటు సంభాషణలో సాగుతున్న చర్చ ఇది. కాని కొందరు ఈ విషయంలో రాజీ పడడం లేదు. జనరల్ ఎన్నికలు జరిగేందుకు ఇంకా చాలా సమయం ఉంది. అదృష్టం కోసం మరోసారి పరీక్ష తప్పదు కదా.. అనేవారు లేకపోలేదు. తెలుగుదేశం విజయోత్సవ సంబరాలు జరుగుతున్న వేళ వైసీపీ అనుకూల వర్గాలన్నీ ఇలాంటి పండుగ చేసే అదృష్టం మాకెన్నడు.. నిట్టూర్పులు విడిచారు. ఇదే తరుణంలో జగన్ వైఖరి, వ్యవహార శైలి, మాటతీరు కొంత మార్చుకుంటే మంచిదనే అభిప్రాయపడేవారు లేకపోలేదు.

తర్వాత చూద్దాంలే..

వచ్చే సాధారణ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పుడిప్పుడే సిద్ధమవుతున్న నేతల్లోనే నైరాశ్యం నెలకొంది. పార్టీలో చేరేందుకు ముందుగానే అగ్ర నాయకత్వంతో ఒప్పందం చేసుకునేందుకు ఉవ్విళ్ళూరుతున్న నాయకులు మాత్రం కొంతకాలం వేచి ఉండడమే మంచిదనే అభిప్రాయానికి వచ్చారు. ఇప్పటికిప్పుడు పార్టీలో చేరి ఆర్థికంగా నష్టపోవడమే తప్ప మిగిలేదేముందన్న ప్రశ్న సంధిస్తున్నారు. కొన్నాళ్ళు ఆగి చూద్దామనే నిర్ణయానికి వచ్చినట్టు చెబుతున్నారు.



బస్ కాంప్లెక్స్ పరిశీలిస్తున్న ఆర్టీసీ ఈడీ శశిధర్

భీమవరం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌పై
సినిమా థియేటర్

◆ టెండర్లు పూర్తి ◆ రెండు రోజుల్లో ఖరారు ◆ త్వరలో పనులు ప్రారంభం

భీమవరం టౌన్ : పట్టణంలోని ఆర్టీసీ బస్ కాంప్లెక్స్‌పై భాగంలో సినిమా థియేటర్ రాబోతోంది. విజయవాడ బస్ కాంప్లెక్స్ మాత్రమే ఇలాంటి ఏర్పాటు ఉంది. ఇప్పుడు భీమవరం బస్ కాంప్లెక్స్‌పై ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన టెండర్ పక్రియ పూర్తయింది. ఐమాక్స్ తరహాలో ఈ థియేటర్ ఉంటుందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. బస్ కాంప్లెక్స్‌ల పైభాగాన్ని లీజుకు ఇచ్చి ఆర్టీసీ ఆదాయం పెంచుకునే ఆలోచన చేస్తున్నదన్నారు. జిల్లాలో కొన్ని బస్ కాంప్లెక్స్‌లను థియేటర్లకు ఇవ్వాలని నిర్ణయించగా ఒక్క భీమవరం బస్ కాంప్లెక్స్‌పై థియేటర్ నిర్మాణానికి ముందుకు వచ్చారని అంటున్నారు. ఇక్కడ థియేటర్ నిర్మాణానికి గత ఏడాదే ప్రతిపాదన చేశారు. పాలకొల్లు బస్ కాంప్లెక్స్‌ను ప్రతిపాదించినా ఎవరూ ముందుకు రాలేదని సమాచారం. భీమవరానికి సంబంధించి రెండు రోజుల్లో టెండర్ ఖరారు చేస్తారని సమాచారం.

బస్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఈడీ

రెండు రోజుల క్రితం కార్గో కార్యాలయం ప్రారంభానికి వచ్చిన ఆర్టీసీ ఈడీ (కమర్షియల్, ప్లానింగ్)శశిధర్ బస్ కాంప్లెక్స్‌పై భాగాన్ని పరిశీలించారు. థియేటర్ నిర్మాణానికి ఏ పక్కన ఇస్తే బాగుంటుందని పరిశీలన చేశారు. థియేటర్ నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు.

బిగ్ స్క్రీన్ ఏర్పాటు

బస్ కాంప్లెక్స్‌లో బిగ్ స్క్రీన్ ఏర్పాటుకు ఉన్నతాధికారులనుంచి అనుమతి లభించింది. యాడ్స్‌తో పాటు చలన చిత్రాలు కూడా ప్రదర్శిస్తారు.

'నన్నయ' అభివృద్ధే ధ్యేయం

నూతన రిజిస్ట్రార్ డాక్టర్ అశోక్

రాజమహేంద్రవరం: నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ఆదికవి నన్నయ విశ్వ విద్యాయలం రిజిస్ట్రార్‌గా నియమితులైన టి.అశోక్ అన్నారు. నన్నయ ఉపకులపతి ఆచార్య ముత్యాలనాయుడు, అశోక్‌కు రిజిస్ట్రార్ బాధ్యతలు మంగళవారం అప్పగించారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పెద్దదైన నన్నయ విశ్వ విద్యాలయాన్ని జాతీయ స్థాయిలో అభి వృద్ధి చేసే విధంగా అధికారులు చేస్తున్న కృషిలో తాను భాగస్వామ్యం అవుతానని చెప్పారు. సమర్థవంతమైన పాలన అందించడానికి చక్కని అవకాశం లభించిందని దీనిని సద్వినియోగం చేసుకుని విశ్వ విద్యాలయాన్ని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపకులపతి ముత్యాలనాయుడు మాట్లాడుతూ అశోక్ నుంచి అధ్యాపకుని గానే కాకుండా పాలనారంగాలలో చురుకైన పాత్ర పోషిస్తారన్నారు. కాకినాడ క్యాంపస్ ప్రత్యేక అధికారిగా పనిచేసి ప్రణాళికా రచనలో అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యారని తెలిపారు. విశ్వ విద్యాలయ ప్రతిష్టను పెంచే విధంగా అన్ని వేల కళాశాలలో ముందుంటారన్నారు. నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి పథంలో నడిపేవిధంగా నిరంతరం శ్రమించాలని నూతన రిజిస్ట్రార్ అశోక్‌కు ఉపకులపతి సూచించారు. కాగా అశోక్ నన్నయ విశ్వ విద్యాలయానికి కాకినాడలో గల ఎంఎస్ఎన్ ప్రాంగణం ప్రత్యేక అధికారిగా పని చేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా కొనసాగిన డాక్టర్ టి.మురళీధర్ చీఫ్ ఎగ్జామినర్‌గా నన్నయ విశ్వ విద్యాలయంలోనే కొనసాగుతారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన అశోక్‌ను విశ్వ విద్యాలయం ప్రాంగణంలోని కళాశాల ప్రిన్సిపాల్, డీన్‌లు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



పొలాలపైకి దూసుకెళ్తోంది : పోలవరంలో ఇసుక కాలువకు గండి పడి పొలాల వైపు వెళుతున్న నీరు

దారెలా : కొట్టుకుపోయిన కొత్తూరు కాజ్‌వే

విరుచుకుపడిన వాన

ముంచెత్తిన వాన - పోలవరం, కొయ్యలగూడెం మండలాల్లో కుండపోత - పొంగిన వాగులు - ముంపులో 150 ఎకరాలు

పోలవరంలో 77.8 మి.మీ..

పోలవరం : వరుణుడు.. ముంచెత్తాడు.. వాగులు నిండుగా ప్రవహించాయి..కాలువలు పోటెత్తాయి.. చేలు నిండుగా కనిపించాయి..ఎక్కడికక్కడ వాన నీటితో నిండిపోయింది. పోలవరం మండలంలో మంగళవారం కుండపోత వాన కురిసింది.ఒక్కసారిగా వానదేవుడు విజృభించడంతో ప్రజలు తేరుకోలేక పోయారు.భారీ వర్షానికి కాలువ గట్లు గండ్లు పడ్డాయి. పోలవరం మండలంలో ఉన్న కొవ్వాడ కాలువ, ఇసుక కాలువ, పేట్రాల కాలువ,సున్నం కాలువ, కొత్తూరు కాలువలు విరుచుకుపడ్డాయి. మంగళవారం ఉదయం నాటికి పలు గ్రామాల్లో వరి చేలు చెరువులా మారాయి. పోలవరంలో 77.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు సమాచారం. పోలవరం సమీపంలో ఇటుకలకోట నుంచి వచ్చే ఇసుక కాలువ పొంగి పొర్లడంతో దేవరగొంది పునారావాస సమీపంలో కాలువ గట్లు తెగి పడ్డాయి. దాంతో వరి చేలపై ఇసు మేటలు వేశాయి.పోలవరంలో సుమారు 150 ఎకరాలు నీట మునిగినట్లు సమాచారం. కొత్తూరు కాలువ విరుచుకుపడడంతో కొత్తూరు కాజ్‌వే కాలువ ఉధృతికి కొట్టుకుపోయింది. దీంతో ఏజెన్సీలో ఉన్న 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.కొత్తూరు, పేట్రాల కాలువ నుంచి భారీగా వరద నీరు రావడంతో పట్టిసీమ వద్ద కొవ్వాడ అవుట్ పాల్ స్లూయిజ్ ద్వారా గోదావరిలోకి మళ్లించారు. కడెమ్మ కాలువ నీరు కడెమ్మ స్లూయిజ్ నుంచి గోదావరిలోకి మళ్లింది. ఇసుక కాలువ గండి కారణంగా 7 ఎకరాల్లో వరి పంటపై ఇసుక మేటలు వేసింది.వరిచేలను పోలవరం తహసీల్దార్ ముక్కంటి, ఏవో కె.విజయ్‌కుమార్ పరిశీలించారు.

కొయ్యలగూడెంలో 75.4

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండలంలో మంగళవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, చెరువులు నిండాయి. అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మండలంలో 75.4 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదైనట్లు సమాచారం. ఈ వర్షాకాలంలోనే అతి పెద్ద వర్షమని రెవెన్యూ అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి వర్షం కురుస్తూనే ఉంది. అయితే అర్ధరాత్రి దాటాక పెద్ద పెద్ద శబ్దాలతో ఉరుముతూ.. భారీ వర్షం పడింది. దీంతో పంట పొలాలు నీటితో నిండాయి. మండలంలోని పొంగుటూరు, కొయ్యలగూడెం నుంచి కన్నాపురం వెళ్ళే రహదారుల్లో అనేక చోట్ల రోడ్లపై నుంచే వర్షపు నీరు ప్రవహించింది. దీంతో మంగళవారం వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.



గోదారిలోకి మళ్లింపు : పట్టిసీమ అవుట్ పాల్ స్లూయిజ్ నుంచి గోదారిలోకి నీరు



గేట్లు తెరుచుకున్నాయ్ : కడెమ్మ స్లూయిజ్ నుంచి నీరు



మునిగింది : పొంగుటూరులో రోడ్డుపై నిలిచిన వాననీరు



పేద గూడు పోయింది : మంగపేటలో కూలిన ఇల్లు



ఇసుక కావాలి : నరసాపురంలో ట్రాక్టర్ల క్యూ

కొండెక్కిన ఇసుక ధర..

నరసాపురం : గోదావరికి వరదపోటు తాకింది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో పది రోజుల నుంచి లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. ఈ కారణంగా జిల్లాలోని దిగువ గోదావరి పరీవాహక ప్రాంతాల్లో నీటి మట్టాలు ఒక్కసారిగా పెరిగాయి. ఇసుక ర్యాంపులు నీట మునగడంతో ఇసుక కొరత ఏర్పడింది.దీంతో ఇసుక ధరకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం ఇసుక కొరత ఏర్పడడంతో వ్యాపారులు డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక విక్రయిస్తున్నారు. యూనిట్ ధర రూ.3 వేలు పలుకుతోంది. అదే ఐదు యూనిట్ల లారీ అయితే రవాణా ఛార్జీలతో కలిపి రూ.15 వేలు చెబుతున్నారు. పది రోజుల కిందట వరకు ఇదే ఇసుక యూనిట్ రూ.2,400 ఉండేది.అదే ఐదు యూనిట్లు అయితే రూ.12,500లకు విక్రయించేవారు. వరదతో ఒక్కసారిగా ధరను పెంచేశారు. ప్రస్తుతం ఈ ఇసుక కూడా కొవ్వూరు, గోపాలపురం, తాళ్ళపూడి, పోలవరం ప్రాంతాల్లో మాత్రమే లభిస్తోంది. జిల్లాలోని కోడేరు, తీపర్రు, ఔరంగబాద్, నిడదవోలు, సిద్ధాంతం, నరసాపురం, దొడ్డిపట్ల ర్యాంపులు నీట మునగడంతో ఇసుక లేకుండా పోయింది.దీంతో నిర్మాణదారులంతా ఎగువ ప్రాంతాల నుంచి అధిక ధరలను చెల్లించి ఇసుకను తెప్పించుకుంటున్నారు. ఆర్థిక స్థోమత లేని వారు నిర్మాణాలను తాత్కాలింకగా నిలిపివేశారు. ప్రస్తుతం గోదావరిలో వరద ప్రవాహం తగ్గలేదు. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది. అప్పటి వరకు ఇసుక కొరత తప్పదని ర్యాంపు నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇక నరసాపురం ర్యాంపులో యూనిట్ ఇసుక రవాణ ఛార్జీలతో కలిపి రూ.1500లకే విక్రయిస్తున్నారు. అదే పాలకొల్లు, ఇతర ప్రాంతాలకు అయితే రూ.2 వేలు వరకు వసూలు చేస్తున్నారు. దీనికి కూడా గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. పడవల్లో వస్తున్న ఇసుకను బట్టి వరుస క్రమంలో ట్రాక్టర్లను ర్యాంపుల్లోకి పంపుతున్నారు.



అక్షయ అరుముగమ్ (తమిళనాడు)

అక్షిత (ఆంధ్రప్రదేశ్)

హోరా..హోరీ!

భీమవరంలో మూడవ రోజు రసవత్తరంగా బ్యాడ్మింటన్ పోటీలు

భీమవరంఎడ్యుకేషన్ : బ్యాడ్మింటన్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఆరు రాష్ట్రాల క్రీడాకారులు నువ్వా నేనా అంటూ తలపడుతున్నారు. కాస్మోపాలిటిన్ క్లబ్‌లో గోకరాజు గంగరాజు మెమోరియల్ 73వ సౌత్ జోన్ ఇంటర్ రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. మెన్స్, ఉమెన్స్ సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో ఫస్ట్‌రౌండ్, క్వార్టర్ ఫైనల్ పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు. అదే విధంగా అండర్-19 బాలురు, బాలికల సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ పోటీల్లో కూడా ఫస్ట్‌రౌండ్, క్వార్టర్ పోటీల్లో ఇరువురు క్రీడాకారులు సత్తాను చాటడంతో కొన్ని పోటీల్లో మూడో సెట్‌లో కూడా క్రీడాకారులు తలపడ్డారు. మిక్స్‌డ్ డబుల్స్ సెమిస్ పోటీలు జరిగాయి. మిగిలిన విభాగాల సెమీస్ ఫైనల్ పోటీలు బుధవారం జరగనున్నాయి. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ట్రోఫీలను బుధవారం   అందజేయనున్నట్లు క్లబ్ సెక్రటరీ తటవర్తి కృష్ణబాబు తెలిపారు. ట్రోఫీల ప్రధానోత్సవానికి నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్ హాజరవుతారని తెలిపారు.

విజేతలు వీరే..



ఆదిత్య (తెలంగాణ)

బాలురు, బాలికలు డబుల్స్ క్వార్టర్ ఫైనల్ : వేద వ్యాస్ సాయి, సి గోపీనాధ్(ఏపీ),కెవి గణేష్, ఎస్‌పి కృష్ణప్రసాద్(కర్ణాటక) విజయం సాధించారు. పి.మేఘ, వై.అశ్రిత(ఏపి), , పి.కీర్తన, ఎస్ మేధ(కర్ణాటక) విజయం సాధించారు.

మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్ : ఏ.అభి, హెచ్.రంజిని (కర్ణాటక),ఎం.తరుణ్, కె భార్గవి(తెలంగాణ) విజయం సాధించారు.

వుమెన్స్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్ : ఏ అభిలాష, పూర్వి సింగ్(తెలంగాణ), కె స్నేహ, ఎం అరుణ(పాండిచ్చేరి)ల పై 21-14, 21-16స్కోర్‌తో విజయం సాధించారు.

మెన్స్ డబుల్స్ సెమిఫైనల్స్ : ఎస్.ప్రకాష్‌రాజ్, వైభవ్ (కర్ణాటక), ఇ మోహన్‌రాజ్, ఎస్ గోవిందరాసు(తమిళనాడు) విజయం సాధించారు.

పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

మార్టేరు (పెనుమంట్ర) : ప్రభుత్వం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పీఎన్వీ ప్రసాదరావు అన్నారు. మార్టేరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన ఏపీటీఎఫ్ పెనుగొండ జోన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌కు ఏపీటీఎఫ్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు భోదనేతర పనులలో నియమించకూడదని సంఘం కో-కన్వీనర్ సి.జనార్ధన స్వామి అన్నారు. సమావేశంలో పెనుగొండ జోన్ కన్వీనర్ సీహెచ్ సత్యనారాయణ, పెనుగొండ, పెనుమంట్ర, ఆచంట మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ ఎం. గంగు నాయుడు, పీహెచ్‌సీ, భట్లమగటూరు

వర్షాకాలం వైరల్ జ్వరాలు, అతిసార వంటి సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున ప్రతీ ఒక్కరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి ఆవరణలో వర్షపు నీరు, మురుగునీరు నిల్వ ఉండ కుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని తాగటం మంచిది. నిలువ ఉన్న ఆహార పదార్థాలు తినకూడదు. భట్లమగటూరు పరిధిలోని ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి.

● పెనుమంట్ర

పోడూరు మండల పంచాయతీల ఫోన్ నంబర్లు

పోడూరు	08814-257142
కవిటం	08814-257961
పి పోలవరం	08814-233063
కొమ్ముచిక్కాల	08814-233754
వేడంగి	08814-224638
జిన్నూరు	08814-242121
మట్టపర్రు	08814-221265
పెనుమదం	08814-259105
గుమ్మలూరు	08814-250324
రావిపాడు	08814-259124
వద్దిపర్రు	08814 252755
మినిమించిలిపాడు	08814-257176
పండితవిల్లూరు	08819-246268
తూర్పుపాలెం	08819-235705

సినిమా గైడ్

ఆచంట :
కళ్యాణ చక్రవర్తి — లై
వల్లూరు :
విజయకృష్ణ — జయ జానకి నాయక
పెనుగొండ :
వినర్వా — డీజే

విగ్రహాల ఏర్పాటుకు ఆమోదం

● పార్క్ వద్ద ఏర్పాటుకు పంచాయతీ తీర్మానం
● సర్పంచ్ వెళ్లిపోవడంపై సభ్యుల అసంతృప్తి



ఆచంట పోలీస్ స్టేషన్‌లో దళిత నాయకులు

పెనుగొండ : జాతీయ నాయకుల విగ్రహాలన్నింటినీ పార్క్ వద్ద ఏర్పాటు చేయాలన్న పెద్దమనుషుల ఒప్పందాన్ని పంచాయతీ పాలకవర్గం ఆమోదించింది. పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్లో ఆగష్టు నెలలో రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు భగత్‌సింగ్, అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రాం విగ్రహాలను పెట్టారు. దీనిపై స్పందించిన అధికారులు కొత్తగా పెట్టిన విగ్రహాలు తొలగించగా దళిత సంఘాల ఆందోళన చేశాయి. దీనిపై మంత్రి పితాని సత్యనారాయణ స్పందించి గ్రామంలో శాంతి నెలకొనేలా ఇరువర్గాలను కొమ్ముచిక్కాలలో సమావేశపరిచి విగ్రహాలను ఒకే చోట ప్రతిష్ఠించేలా ఇరువర్గాల మధ్య రాజీ కుదిర్చారు. ఈ మేరకు పంచాయతీ తీర్మానం చేయడానికి రెండోసారి మంగళవారం అత్యవసరస మావేశం ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రారంభమైన సమావేశానికి సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి అధ్యక్షత వహించారు. ఆది నుంచి వాదోపవాదాలు సాగాయి. సభ్యులు పలువురు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా పంచాయతీ వ్యవహరించిందని, సమస్య ఉత్పన్నం కాకుండానే ముందుగానే స్థల నిర్ణయం చేసి ఉంటే ఇపుడు ఈ ఇబ్బంది ఉండేది కాదన్నారు. అదే విధంగా అర్థరాత్రివేళ దొంగచాటుగా జాతీయనాయకుల విగ్రహాలు పెట్టి కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నించారని, జాతీయ నాయకుల విగ్రహాలు తొలగించే పరిస్థితి కల్పించారని వారిపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయాలని పట్టుబట్టారు. దీనిపై సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి మాట్లాడుతూ పంచాయతీ అజెండాలో పొందుపరిచిన అంశంపైనే సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పాలని పట్టుబట్టారు. దీనిపై పలువురు సభ్యులు మాట్లాడుతూ ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం తీర్మానం చేయాలని పట్టుబట్టారు. దీంతో సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు.

పార్క్ వద్ద ఏర్పాటుకు తీర్మానం..

కీలకమైన సమస్యపై సభ్యులు చర్చిస్తుండగా సర్పంచ్ ఆశాజ్యోతి సమావేశాన్ని వాయిదా వేసి వెళ్లిపోవడంపై ఉపసర్పంచ్ నూలి ధీరజ్, 12 మంది సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ నిష్క్రమించిన అనంతరం ఉపసర్పంచ్ నూలి ధీరజ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి పంచాయతీ పార్క్‌వద్దనే ఇటీవల తొలగించిన విగ్రహాలతో పాటు గాంధీ బొమ్మల సెంటర్‌లో ఉన్న విగ్ర హాలు ప్రతిష్ఠించాలని తీర్మానం ఆమోదించారు. పంచాయతీ స్థలాల్లో అనుమతులు లేకుండా ఎలాంటి విగ్రహాలు ఏర్పాటు చేయకూడదని, దీన్ని అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. సమావేశంలో పంచాయతీ సభ్యులు చలుమూరి తులసీ అన్నపూర్ణ, పెచ్చెట్టి వరలక్ష్మి, కత్తుల వెంకటేశ్వర్లు, శింగంశెట్టి రామతులసి, తిరుపతి వెంకటేశ్వరరావు, సూర్నీడి కోటేశ్వరరావు, సూరిశెట్టి అయ్యన్న, ఏ.లక్ష్మి, వీ. పార్వతి, సీహెచ్ సత్యవతి, కే. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఆశాజ్యోతి

అరెస్టులు దారుణం

ఆచంట : పెనుగొండ గ్రామ పరిధిలో గాంధీ బొమ్మల సెంటర్‌లో ఉన్న విగ్రహాలను తొల గించడం దారుణమని మాలమహానాడు జిల్లా సమన్వయ కర్త నన్నేటి పుష్పరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలను తొలగించడం పద్ధతి కాదని వాటిని అదే స్థానంలో ఉండేలా పంచాయతీ తీర్మానం చేయాలని కోరతూ ర్యాలీగా వెళుతున్న తమను ఆచంట ఎస్సై ఏజీఎస్ మూర్తి అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇలాంటి దారుణాలకు వడిగడితే దళితుల సత్తా ఏమిటో రానున్న ఎన్నికలో చూపిస్తామని హెచ్చరిం చారు. అరెస్ట్ అయిన వారిలో ఆచంట మండల అధ్యక్షులు రావి నాగరాజు, దొడ్డి దుర్గారావు, చిలకపాటి నవీన్, బండి రాజు, సదమళ్ళ నాగరాజు, దొడ్డ అశోక్, దిగుపాటి ఖానరాజు, దొడ్డ లక్ష్మణ్, ఇంజేఈ సుధాకర్, దొడ్డ మధు, సదమళ్ళ నరేష్, ఊటాల రమేష్ తదితరులు ఉన్నారు.

అర్హులైనవారికే రుణాలు మంజూరు

పోడూరు : అర్హులైన లబ్ధిదారులకే ఉపాధి సోపానం రాయితీ రుణాలు మంజూరు చేస్తామని పోడూరు జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉపాధి సోపానం రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావు మాటాడుతూ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాలు పొందిన లబ్ధిదారులు తగిన యూనిట్లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా రాణించాలన్నారు. పెనుమదం చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని పెను మదం, అప్పన్నచెర్వు, మట్టపర్రు గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఎంపీడీవో ఎంకె.ప్రసన్న, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ పెన్మెత్స రామభద్రరాజు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మూడు గ్రామాలకు చెందిన 192 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరై సర్టిఫికెట్‌లు పరిశీలన చేయించు కున్నారు. కార్యక్రమంలో పెనుమదం ఎంపీటీసీ దేవరపు పద్మనాగలక్ష్మి, అప్పన్నచెర్వు ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు, ఉపాధి సోపానం విభాగం ఆఫీసర్ బి.రాజా రామ్మోహన్‌రావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ బొక్కా నాగేశ్వరరావు

తెలుగుభాషకు గొడుగు 'గిడుగు'

పెనుగొండ : ఏ భాషయినా జనసామాన్యంలో నడయాడినపుడే సజీవంగా ఉంటుందని, అటువంటి సుందర భాష తెలుగుకు గిడుగు గొడుగులా నిలిచారని ప్రముఖ కవి, రచయిత ఎన్కే నాగేశ్వరరావు అన్నారు. చెరుకువాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో గిడుగు జయంతిని నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు జీవీఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తీయనైన తేనెలొలుకు తెలుగు భాషా సౌందర్యం గొప్పదని అన్నారు. ఏ భాషకు లేనని గొప్పదనాలు తెలుగుభాషకు ఉన్నాయన్నారు. తెలుగు ఉపాధ్యాయులు కే.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషా పరిణామక్రమాన్ని వివరించారు. తెలుగు పండితురాలు పి.సుందరనిర్మల శ్రావ్యంగా తెలుగుపద్యాలు ఆలపించి పద్య వైభవాన్ని, భాష గొప్పదనాన్ని వివరించారు. కవి, రచయిత ఎన్కేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీ.శ్రీనివాసరావు, కేఎస్‌వీఎన్‌రెడ్డి, బీఐఎస్ గుప్త, ఎం. పద్మావతి, ఏ. నాగలక్ష్మి, జి. దుర్గారావు, ఆండాళ్ తదితరులు పాల్గొన్నారు.



రచయిత ఎన్కేను సత్కరిస్తున్న హెచ్‌ఎం జీవీఎస్, తదితరులు

వైభవంగా గణేశ్ నిమజ్జనం

ఆచంట: వినాయక చవితి సందర్భంగా మండలంలో పలు కూడలిల్లో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యలను మంగళవారం ఊరేగించి నిమజ్జనం చేశారు. తీన్‌మార్ డప్పులు, సన్నాయి మేళాలు, బుట్టబొమ్మలు, గరగనృత్యాల నడుమ ఊరేగింపు నిర్వహించారు. పలు చోట్ల అన్న సమారాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆచంటలో ఊరేగుతున్న గణేశుడు



పోటీలకు ఎంపికయిన విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు

రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక

పెనుమంట్ర: రాష్ట్రస్థాయిలో నిర్వహించే అండర్-19 కిక్ బాక్సింగ్ పోటీలకు పెనుమంట్రలోని ఆంధ్రా అసోసియేషన్ జూనియర్ కాలేజీకి చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారని కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.సత్యప్రకాష్ తెలిపారు. ఇటీవల ఏలూరులో నిర్వహించిన అండర్-19 కిక్ బాక్సింగ్ జిల్లాస్థాయి పోటీలలో కళాశాల నుంచి పాల్గొన్న ఆరుగురు విద్యార్థులు తమ ప్రతిభ చూపటంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థులు పీవీ రామిరెడ్డి, వీకేయన్.ప్రసాద్, విజయకుమార్, కేడీ సురేష్‌రెడ్డి, వి.సాయికృష్ణ, బి.కుషల్‌సింగ్‌లను కాలేజీ కరస్పాండెంట్ టి.సంజీవ రెడ్డి, బాక్సింగ్ కోచ్ కె.చిరంజీవి తదితరులు అభినందించారు.

ముగిసిన సోపానం ఇంటర్వ్యూలు

ఆచంట : 2017-18 సంవత్సరానికిగాను స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు మంగళవారంతో ముగిశాయి. ఆఖరి రోజు మంగళవారం సెంట్రల్ బ్యాంక్ మార్టేరుకు సంబంధించి 218 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 110 మంది హాజరయ్యారని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. మొత్తం 536 యూనిట్లకుగాను 1645 మంది దరఖాస్తులు చేసుకోగా సుమారు వెయ్యి మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. లబ్ధిదారులను ఏరోజుకారోజే ఎంపిక చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆఖరి రోజున జరిగిన ఇంటర్వ్యూల్లో ఎంపీపీ మేకా పద్మకుమారి, బీరా నరసింహామూర్తి, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు, పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

ఆచంట : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎంపీపీ మేకా పద్మకుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశానికి సభ్యులు, అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకవాలని ఎంపీడీవో కోరారు.



ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :
రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది. డిపో మేనేజర్ గిరిధర్ కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు


అదృశ్యం అయిన నాగిడి రమేష్

భీమవరంక్రైం : తన కుమారుడు కొద్దిరోజులుగా కనిపించడం లేదంటూ భీమవరం మండలం యనమదుర్రు గ్రామానికి చెందిన నాగిడి దశరధుడు రూరల్ పోలీసులకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారు. దశరధుడు కుమారుడు నాగిడి రమేష్ (22) ఇంటి వద్దే ఉంటున్నాడు. అయితే నాలుగు రోజుల క్రితం ద్విచక్రవాహనంలో పెట్రోలు పోయించుకుని వస్తానని చెప్పి బయటకు వెళ్ళాడు. అయితే అప్పటి నుంచి ఇంటికి రాలేదు. ఎక్కడ వెతికినా ఫలితం కనపడకపోవడంతో దశరధుడు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అతనిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సీహెచ్ఎస్ రామచంద్రరావు తెలిపారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	**జయజానకీ నాయక**
పద్మాలయ కాంప్లెక్స్ :	**ఆనందోబ్రహ్మ , లై గ్రీన్‌కార్డులు**
నటరాజ్	**నేనేరాజు నేనే మంత్రి**
కిషోర్ హబ్	**ఫిదా, నేనేరాజు నేనే మంత్రి**
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	**జయజానకీ నాయక ,లై**
గీతా మల్టీప్లెక్స్ :	**నేనేరాజు నేనే మంత్రి , జయజానకీ నాయక, లై , ఆనందోబ్రహ్మ**

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పాఠశాలలు, స్కూళ్ళలో విద్యార్థులకు పోటీలు

విజేతలకు బహుమతులు

గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులు


ఆదిత్య డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులు


సీవీ రామన్ స్కూల్‌లో తెలుగు భాష ప్రాధాన్యం వివరిస్తున్న విద్యార్థిని

భీమవరం ఎడ్యుకేషన్ : తెలుగు భాషా దినోత్సవాలను పట్టణంలోని పాఠశాలలు,కళాశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపేలా విద్యార్థులతో ర్యాలీలు, పోటీలు నిర్వహించారు. ప్రతి కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పలువురు ప్రముఖులు పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు.

భారతీయ విద్యాభవన్స్‌లో...

భవన్స్ ప్రధానోపాధ్యాయురాలు షీలా తెలుగు భాషా విశిష్టతను, ప్రాధాన్యాన్ని వివరించారు.గిడుగు రామమూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి గురించి విద్యార్థులకు వివరించారు. స్కూల్ డైరెక్టర్ డాక్టర్ శేషగిరిరావు, గుంటూరు వేణుగోపాలశర్మ, కృష్ణభాస్కరరావు, సునీత, రమణశ్రీ, జగదీశ్వరి, అన్నపూర్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, దుర్గ, సాయినాధ్ ఉన్నారు.

సర్ సీవీ రామన్ స్కూల్‌లో..

స్కూల్ డైరెక్టర్స్ రాంబాబు, రాజాలు మాట్లాడుతూ తెలుగు భాష తల్లి నుంచి ఉద్భవించిందన్నారు. అనంతరం తెలుగు భాషపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ నాగమణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎన్ఆర్ కళాశాలలో..

డీఎన్ఆర్ కళాశాలలో గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ రామకృష్ణంరాజు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలిపారు.భారతదేశంలోని అతి ప్రాచీన భాషల్లో తెలుగు ఒకటి అని, అందువల్లే భారత ప్రభుత్వం తెలుగు భాషకు 2008లో ప్రాచీన భాషగా హోదా ఇచ్చి గౌరవించిందన్నారు. వైస్‌ప్రిన్సిపాల్ రఘుపతిరాజు, అధ్యాపకులు చిట్టిబాబు, రమేష్, సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌బీఆర్ఎం పాఠశాలలో..

ఎస్‌హెచ్‌బిఆర్ఎం పాఠశాలలో శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎస్టీవీ రాజగోపాలాచార్యులు మాట్లాడుతూ తెలుగు భాషకు అత్యంత ప్రాముఖ్యత సంతరింపచేసిన మహోన్నత మహామనిషి గిడుగు రామమూర్తి పంతులని అన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీహరిరాజు, కళాశాల ప్రిన్సిపాల్ సనత్‌కుమార్,రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జనార్ధనరావు, పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో..

కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశభాష లెందు తెలుగు భాష గొప్పదని అన్నారు. ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు భాషను ప్రజలు వాడుకునే భాషలోకి తీసుకువచ్చారని అన్నారు.

వీఎస్‌కెలో డిగ్రీ కళాశాలలో..

అధ్యాపకుడు కెఎస్ శర్మ మాట్లాడుతూ తెలుగు భాషకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఏవీ రమణ, ఎన్‌సీసీ ఆఫీసర్ స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గునుపూడిలో విద్యా గణపతికి వివిధ రకాల పండ్లతో అలంకారం

పండ్ల అలంకారంలో విద్యా గణపతి

భీమవరం టౌన్ :వినాయక చవితి ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం గునుపూడి విద్యాగణపతి ఆలయంలో స్వామివారిని వివిధ రకాల పండ్లతో అలంకారం చేశారు. ఆలయ అర్చకుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెల్లవారు జామున స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాతలు దూలం రమేష్‌రాజు, పెన్మెత్స రామకృష్ణంరాజుల సౌజన్యంతో పండ్లతో అలంకారం చేశారు. కార్యక్రమంలో గునుపూడి బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు బ్రహ్మజోశ్యుల సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న గౌరదాస

రాధారాణి ఆవిర్భావ దినోత్సవం

భీమవరం టౌన్ : ఎఎస్ఆర్ నగర్‌లోని అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాధారాణి ఆవిర్భావ దినోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.నామహట్ట మందిరంలో నిర్వాహకుడు గౌరదాస ఆధ్యాత్మిక ప్రసంగంచేశారు. రాధారాణి విశిష్టతను వివరించారు. భజనలు చేశారు. భక్తుల చేత రామరామ హరేహరే మహామంత్రాన్ని కీర్తించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని అందించారు.


పల్లకీ మోస్తున్న మహిళా భక్తులు

ఘనంగా గణపతి నిమజ్జనం

భీమవరం టౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నాచువారి సెంటర్‌లో ఉన్న వినాయక స్వామి ఆలయంలో మంగళవారం నిమజ్జనోత్సవం నిర్వహించారు. స్వామివారిని పల్లకీలో ఉంచి మహిళలు గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయం వద్ద అర్చకులు పూజలు చేసిన అనంతరం పల్లకీలో స్వామివారిని ఉంచి బాణసంచా కాల్పులతో గణపతి బప్పామోరియా అంటు గ్రామోత్సవం చేశారు. గునుపూడిలోని పలు ప్రాంతాల్లో స్వామివారిని ఊరేగించిన అనంతరం తాడేరు కాల్వలో నిమజ్జనం చేశారు.

వ్యర్థాలను సముద్రంలోకి పంపేందుకు పైప్‌లైన్లు

భీమవరంరూరల్ : కామన్ ఎఫ్లెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా పొల్యూషన్ బోర్డు కమిటీ ఈఈ వెంకటేశ్వర్లు యనమదుర్రు డ్రైయిన్ పరిసర ప్రాంతాలను మంగళవారం పరిశీలించారు. దెయ్యాలతిప్ప, గొల్లవానితిప్ప గ్రామాల్లో ఖాళీ ప్రదేశాలను పరిశీలించారు. తణుకు, భీమవరం మునిసిపాలిటీ నీరు, శుద్ధి పరిచే ప్లాంట్, తదితర ఫ్యాక్టరీల నుంచి వెలువడే నీటిని సముద్రంలోకి పంపేలా ఏర్పాటు చేసే పైపులైన్‌లు ఏర్పాటుకు ఖాళీ స్థలాల కోసం పరిశీలించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. తహసీల్దార్ ప్రసాద్, ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, డ్రైయినేజీ డీఈ సుజాత, డ్రైయినేజీ ఏఈ అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

భీమవరంక్రైం : భీమవరం పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న కామాక్షి అమ్మవారి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ రైటర్ సత్యనారాయణ మంగళవారం తెలిపారు.సుమారు నెలక్రితం కామాక్షి అమ్మవారి దేవాలయంలో దొంగలు పడి రూ.25 వేలు విలువ గల వెండి వస్తువులను అపహరించారని ఆలయ పూజారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం జెల్లూరు గ్రామానికి చెందిన వలిశెట్టి సతీష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు

నోటీస్ ఇవ్వకుండా హౌస్ అరెస్ట్ చేస్తారా..?

కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు

భీమవరంక్రైం : ఈనెల 30వ తేదీన తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి గ్రామంలో కాపు జేఏసీ సమావేశంలో భాగంగా ముందస్తు చర్యలు పోలీసులు చేపట్టారు. ఈ నేపథ్యంలో జిల్లా కాపునాడు అధ్యక్షుడు చినమిల్లి వెంకట్రాయుడు నివాసమైన భీమవరం మండలం రాయలం గ్రామానికి భీమవరం టూటౌన్ పోలీసులు ఉదయాన్నే చేరుకున్నారు. ఆయన్ను బయటకు వెళ్ళొద్దని పోలీసులు హెచ్చరించడంతో వెంకట్రాయుడు పోలీసులను నిలదీశారు. తానెక్కడికి వెళ్ళనని, హౌస్ అరెస్ట్ చేసే ఆదేశాలు ఉంటే తమకు నోటీసు ఇవ్వకుండా ఇక్కడకు రావడం ఏమిటంటూ ప్రశ్నించారు. దీనితో పోలీసులు తామేమి హౌస్‌అరెస్ట్ చేయడానికి రాలేదని, మంగళవారం ఒక్కరోజు భీమవరం పట్టణంలోనే తిరగాలని చెప్పడానికి వచ్చామని,బుధవారం జరిగే జేఏసీ సమావేశానికి హాజరు అవ్వచ్చుని సీఐ చంద్రశేఖర్ చెప్పడంతో ఆయన వెనక్కు తగ్గారు. అయితే ఈ సంఘటన వల్ల కొంతసేపు అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

నేడు కౌన్సిల్ సమావేశం

భీమవరంటౌన్ : కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు (చినబాబు) తెలిపారు. తోట సీతారామ లక్ష్మి కౌన్సిల్ హాల్ జరిగే సమావేశంలో అజెండాలో పొందుపరచిన అంశాలను చర్చిస్తారని, కౌన్సిల్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎస్ఆర్‌కెఆర్‌లో 31న అంతర్జాతీయ సదస్సు

భీమవరం ఎడ్యుకేషన్ : ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 31వ తేదీ గురువారం ఇంజనీరింగ్ మెటీరియల్స్ నూతన ఆవిష్కరణలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పార్థసారధివర్మ చెప్పారు. ఒకరోజు జరిగే అంతర్జాతీయ సదస్సుకు చిలి దేశంలోని సిపా నుంచి డాక్టర్ కె.వరప్రసాద్, అబుదాబి నుంచి డాక్టర్ కె.దుర్గాప్రసాద్, డీఎస్‌టీ నుంచి డాక్టర్ వేణురెడ్డి, ఆంధ్రాయూర్శిటీ నుంచి డాక్టర్ వైఎల్ఎన్ మూర్తి వంటి నిష్ణాతులు పాల్గొని ఇంజనీరింగ్ మెటీరియల్స్‌పై ఇటీవల జరుగుతున్న పరిశోధనలపై వివరిస్తారన్నారు. ఇవి భావి పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అంతర్జాతీయ సదస్సు కోఆర్డినేటర్స్, కళాశాల కెమిస్ట్రీ విభాగం హెడ్ డాక్టర్ కె.అంజిరెడ్డి, ప్రొఫెసర్ దివాకర్ తెలిపారు.

డాక్టర్ సలహా



జ్వరాలను అశ్రద్ధ చేయొద్దు

డాక్టర్ ఎం.వీరాస్వామి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్, భీమవరం

చిన్నపాటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయవద్దు. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి. చిన్నపాటి జ్వరం వచ్చినా కూడా వెంటనే డాక్టర్లను సంప్రదించి తగిన రక్తపరీక్షలు చేయిస్తే అది ఏ జ్వరమో తెలుస్తుంది. దీంతో సంబంధిత మందులను వైద్యులు ఇచ్చి రోగాన్ని అరికట్టడానికి కృషి చేస్తారు. ఈ మధ్యకాలంలో కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా ఎటువంటి వ్యాధి వచ్చినా ప్రజలు దగ్గరలోని మెడికల్ షాపుల్లోకి వెళ్ళి మందులను తీసుకుని నిర్లక్ష్యం చేస్తున్నారు. దీనివల్ల వ్యాధి ముదిరి ప్రాణాలకే ముప్పు వస్తున్నది. ప్రస్తుతం వర్షాకాలం..ఎక్కడికక్కడ నీళ్ళు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందడంతో ఇటువంటి జ్వరాలు రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి. వాటిని ఉపయోగించుకోవాలి.

● భీమవరం క్రైం

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	జయజానకీ నాయక

కాకినాడ మేయర్ పదవి టీడీపీదే

నంద్యాలలో జగన్ కుట్రలను ప్రజలు తిప్పికొట్టారు

టీడీపీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి



భీమవరం : చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కడుతున్నారని, అందుకు నిదర్శనం నంద్యాల విజయవం అని. ఇప్పుడు కాకినాడలో కూడా మేయర్ పదవిని తెలుగుదేశం గెలుచుకుంటుందని టీడీపీ జిల్లా అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు తోటసీతారామలక్ష్మి పేర్కొన్నారు. కాకినాడ నగరాన్ని స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేస్తున్నందున కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అందుకే మంగళవారం నాటి పోలింగ్‌లో ప్రజలు టీడీపీకే పట్టం కట్టారని తెలిపారు. నంధ్యాల ఉపఎన్నిక ఫలితాలను చూసి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌లో మార్పు రావాలని అన్నారు. నోటి దురుసుతనం ప్రదర్శించడం కూడా ప్రజలు జగన్ పార్టీని తిరస్కరించారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని సీట్లను తెలుగుదేశం దక్కించుకుంటుందని సీతారామలక్ష్మి తెలిపారు.



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న సోమసుందర్

టెక్నాలజీని విజ్ఞానం కోసం వాడాలి

యువత సమాజంలో ఛాందసత్వాన్ని పారదోలాలి

ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు సోమసుందర్

భీమవరం : శాస్త్ర సాంకేతిక విజయాల ఆధారంగా ముందంజ వేస్తున్న భారతీయ సమాజాన్ని ఛాందసత్వం దిశగా వెనక్కి మళ్ళించేందుకు జరుగుతున్న ప్రయత్నాల పట్ల యువకులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు డి.సోమసుందర్ అన్నారు. భీమవరం క్లాత్ మర్చంట్ భవనంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. శాస్త్రీయ విధానాలతో మాత్రమే సమాజాన్ని ప్రగతి పథంలోకి తీసుకువెళ్ళగలమన్నారు. కుల, మత ఛాందసవాదాలు సమాజాన్ని విచ్ఛిన్నం చేస్తాయన్నారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌ల పరిస్థితులపై మాట్లాడారు. అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.నాగార్జునసాగర్ యువతపై ప్రపంచీకరణ ప్రభావం గురించి వివరించారు. అనంతరం సోమసుందర్‌ను పూలమాలలు,దుశ్శాలువాతో సత్కరించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మాజీ అధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు, రైతు సంఘ నాయకులు వైట్ల విద్యాధరరావు, సీపీఐ కార్యదర్శి సీతారాంప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతి వెలిగించి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

హాకీ అభివృద్ధి కృషి చేస్తా

ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు

భీమవరం అర్బన్: హాకీ జాతీయ క్రీడగా ప్రపంచ ఖ్యాతి పొందిందని, భారతదేశ క్రీడా రంగంలో హాకీ ప్రముఖ స్థానాన్ని సంపాందించుకున్నదని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామంజనేయులు అన్నారు. సెయింట్‌మేరీస్ హైస్కూల్, భీమవరం టౌన్‌హాల్ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవాలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమానికి టౌన్‌హాల్ అధ్యక్షుడు మెంటే పార్ధసారధి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే అంజిబాబు హాకీలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న సెయింట్‌మేరీస్ పీఈటీ అల్లు అప్పారావును సత్కరించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో గెలుపొంది పట్టణానికే మంచి పేరు తీసుకొచ్చారన్నారు. పట్టణంలో హాకీ అభివృద్ధికి సంబందిత అధికారులతో సంప్రందించి తనవంతు కృషి చేస్తానన్నారు. మున్సిపల్ ఛైర్మన్ చినబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెరిగేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో క్రీడా ర్యాలీ నిర్వహించారు. టౌన్‌హాల్ కార్యదర్శి దాస్, ఏఎంసీ ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సూర్యనారాయణ రాజు, రంగసాయి, గ్రంధి సురేష్, టౌన్ హాల్ సభ్యులు శ్రీరాములు, పిరోజ్ బాబు, గుప్త, తదితరులు పాల్గొన్నారు.



టౌన్ రైల్వేస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న రైల్వే అధికారులు

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలి

టౌన్ రైల్వేస్టేషన్ సూపరింటెండెంట్ దేవకుమార్

భీమవరంక్రైం : ప్రతీఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత ఉందని భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ దేవకుమార్ అన్నారు. స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం టౌన్ రైల్వేస్టేషన్ ఆవరణలో భీమవరం మునిసిపాలిటీ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. దేవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చెట్లు హరించిపోతున్నాయని, చెట్లను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా రైల్వేశాఖ 15 రోజుల పాటు పక్షోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. రైల్వే అధికారులు, కంతేటి వెంకట్రాజు, మునిసిపల్ సిబ్బంది, రంగసాయి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్ జి.మోహన్

డిజైనింగ్ రంగంలో విస్తృత ఉద్యోగావకాలు

భీమవరం ఎడ్యుకేషన్ : డీఎన్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏపీఎస్ఎస్‌డీసీ వారిచే మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. ఏపీఎస్ ఎస్‌డీసీ ట్రైనర్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులకు కెటియా సాఫ్ట్‌వేర్‌లో ఉన్న విభాగాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. డిజైన్ రంగంలో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని, ఆటోమొబైల్, వైమానిక రంగం, క్షిపణిల తయారీ విభాగాల్లో ఈ సాఫ్ట్‌వేర్ ఆవశ్యకత ఎంతో ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకటనరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ప్రిన్సిపాల్ రంగరాజు, ప్రొఫెసర్ జగన్నాధం, విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల వేషధారణలు

రవీంద్రభారతిలో పేరెంట్స్ డే

భీమవరం ఎడ్యుకేషన్ : రవీంద్రభారతి స్కూల్‌లో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించారు. ప్రిన్సిపాల్ సయ్యద్ తల్లిదండ్రుల గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.స్కూల్ డివిజనల్ ఇన్‌ఛార్జి రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

17న వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో గాలా ఫెస్ట్-2017

భీమవరం ఎడ్యుకేషన్ : వెస్ట్‌బెర్రీ స్కూల్‌లో వచ్చే నెల 17వ తేదీన నర్సరీ నుంచి ఒకటవ తరగతి విద్యార్థులకు గాలా ఫెస్ట్- 2017 నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సునీత గుజ్జుల తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టేలా నాలుగు ఈవెంట్లలో పోటీలు నిర్వహిస్తామన్నారు.పాటల పోటీలు, ఫ్యాన్సీడ్రెస్ కాంపిటీషన్, డ్యాన్స్ పోటీలు,ది స్టోరీ మేకర్స్ ఇలా నాలుగు ఈవెంట్‌లలో పోటీలు నిర్వహిస్తామన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్

భవిత కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్

భీమవరం ఎడ్యుకేషన్ : పట్టణంలోని భవిత విద్యాకేంద్రంలో మంగళవారం ప్రభుత్వ వైద్యఆరోగ్య శాఖ వారు దివ్యాంగులకు రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుమలరావు, గొల్లవానితిప్ప పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రుబెల్లా వ్యాక్సిన్ ద్వారా ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చునని సూచించారు. వ్యాక్సిన్ ద్వారా ముందస్తుగా తట్టు, పొంగు వ్యాధులను నివారించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు శామ్యూల్, కె.దుర్గాప్రసాద్, దివ్యాంగులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణ వాయిదా..!

వాతావరణం సహకరించక మందు పంపిణీలో జాప్యం

భీమవరం రూరల్ : సామూహిక ఎలుకల నిర్మూలనలో బాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందించే ఎలుకల మందు వాతావరణం మార్పుల కారణంగా వాయిదా పడుతూనే వచ్చింది. దీంతో మండలంలో ఇప్పటి వరకు ఎలుకల మందు పంపిణీ జరగలేదు. పదిరోజుల క్రితమే ఎలుకల మందు పంపిణీ చేయాల్సి ఉండగా పంపిణీ సమయంలో అల్పపీడనం ఏర్పడటం, మూడు రోజుల పాటు వర్షాలు పడటంతో ఎలుకల మందు పంపిణీని వ్యవసాయ అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ఎండ ఉన్న సమయంలోనే ఎలుకల మందు పంపిణీ చేయడం, మందును ఎలుకల బొరియల్లో పెట్టడం చేస్తే ఎలుకల నివారణ పూర్తిగా జరుగుతుందని అధికారుల అంచనా. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా వాతావరణం మబ్బు, వర్షాలుగా సాగుతుండటంతో పంపిణీ మాత్రం జరగలేదు. సార్వాసాగు రోజులు గడిచిపోతున్నాయి. చేలు పిలకలు తొడిగే సమయం కావడంతో ఈ సమయంలోనే ఎలుకలు చేలకు నష్టం చేకూర్చే అవకాశం ఉంది. వాతావరణం సహకరించకపోవడం వలన ఎలుకల మందు పంపిణీ జరగకపోవడంతో చేసేదేమి లేక రైతులే ఎలుకలు పట్టే వారి చేత సొమ్ము చెల్లించి మరీ ఎలుకలు పట్టించే ఏర్పాట్లలో పడ్డారు.

ఆలయ అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ద్వారకాతిరుమల : వేంకటేశ్వరస్వామి ఆలయ అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం అందజేసినట్టు ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నానికి చెందిన బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ధనలక్ష్మి శ్రీవారి అన్నదాన ట్రస్టుకు లక్షా ఒక వెయ్యి 116 రూపాయలను మంగళవారం విరాళంగా అందజేశారు. దాతలకు ఏఈవో రామానుజాచార్యులు బాండ్‌ను అందజేశారు.


బాండును అందజేస్తున్న ఏఈవో రామానుజాచార్యులు

ద్వారకా తిరుమల మండలంలో..

ఆస్పత్రి సమాచారం :
ద్వారకా తిరుమల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలూ వైద్యసేవలు అందిస్తారు. వైద్యాధికారిణి కె.కేథరిన్ ఉదయం 9 గంటల నుంచి అందుబాటులో ఉంటారు. ఫోన్ : 9441718768

సంత మార్కెట్‌లు..
ఆదివారం ద్వారకా తిరుమల, బుధవారం జి.కొత్తపల్లి, గురువారం పంగిడిగూడెం, శుక్రవారం తిమ్మాపురం గ్రామాల్లో...

ధ్యాన, యోగా కేంద్రాలు :
దొరసానిపాడు గ్రామశివారులో శ్రీధ్యానమహా క్షేత్రంలో ధ్యాన శిబిరం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ గంటసేపు ధ్యానం చేసుకోవచ్చు.. ఈ ధ్యాన క్షేత్రంలో అమావాస్య, పౌర్ణమినాడు శిక్షణ ఇస్తారు.
ఫోన్: 99484 44455(కొండబాబు, గురువు)

అన్నదానం :
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి రోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. ఐదువేల మంది వరకు అన్నప్రసాదం అందజేస్తారు. శని, ఆది పర్వదినాల్లో మరింత ఎక్కువ మందికి అన్నప్రసాదం అందజేస్తారు..
ఫోన్ : 08829 271427
- ద్వారకా తిరుమల

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	20.00	25.00
50 కేజీల బస్తా..		
	1000	1250

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	అర్జున్ రెడ్డి
రామనాథ్	జయ జానకీ నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	అర్జున్ రెడ్డి

అనంతపల్లి :

అన్నపూర్ణ	అర్జున్ రెడ్డి

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు


ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

ద్వారకా తిరుమల : ప్రజల సమస్యలను ఎప్పటికప్పుటికప్పుడు తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ద్వారకాతిరుమల మండలంలో మంగళవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌ను నిర్వహించారు. ప్రజల నుంచి 52 దరఖాస్తులు వచ్చాయి. వీటిని అక్కడికక్కడే పరిష్కరించేలా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడారు. ప్రతి మంగళవారం మండలాల వారీగా ప్రజాదర్బార్ నిర్వహిస్తామని, ఇప్పటి సమస్యలను మరలా ప్రజాదర్బార్ సమయానికి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ద్వారకాతిరుమలలో పసరకోనేరు వద్ద ప్రతిష్ఠించిన వినాయకుడిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, మండలాధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చెలికాని సోంబాబు, జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి, ఎంపీడీవో కె.వాణి, తహసీల్దార్ సుజాత, పాల్గొన్నారు.

దేశాల మధ్య క్రీడాకారులు రాయబారులు

దేవరపల్లి : క్రీడాకారులు దేశాల మధ్య రాయబారులు వంటివారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేవరపల్లి వీహెచ్‌ఎస్‌ఆర్ అండ్ వీఎల్‌ఎం డిగ్రీ,పీజీ కళాశాల ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యతను తెలిపారు. కళాశాల పీడీ కె.వి.బి.వి.ప్రసాద్ ధ్యాన్‌చంద్ విజయాలను వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆనందరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.భాస్కరరావు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

‘తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలుసుకోవాలి’


దేవరపల్లిలోని సమావేశంలో మాట్లాడుతున్న నాగాస్త్ర

దేవరపల్లి : తెలుగు భాష ప్రాముఖ్యతను తెలుసుకోవాలని రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగాస్త్ర పేర్కొన్నారు. మంగళవారం దేవరపల్లి డిగ్రీ కళాశాల ఆవరణలో గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీజీ తెలుగు విభాగాధిపతి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో నాగాస్త్ర మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కళాశాల చైర్మన్ బి.సువర్ణ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఎంఏ తెలుగు, డిగ్రీ సోషల్ తెలుగు కోర్సులను అందించడం జరుగుతుందన్నారు. పోలుమాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషావ్యాప్తికి గిడుగు రామ్మూర్తి పంతులు ఎంతో కృషి చేసి విజయం సాధించారన్నారు. ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి మంగరాజు దేశభక్తి గేయాలను ఆలపించి తెలుగు భాష గొప్పతనాన్ని చాటారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకుడు శ్రీనివాసరావు, సరిపల్లి వెంకటేశ్, బ్రహ్మయ్య, ఎం.మంగాయమ్మ, కీర్తి నారాయుడు, వీఆర్వో చిన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పంగిడిగూడెంలో గిడుగు జయంతి..

ద్వారకా తిరుమల : గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మాతృభాషా దినోత్సవం, క్రీడాదినోత్సవం నిర్వహిస్తున్నారు. పంగిడిగూడెం జడ్పీ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి మాట్లాడుతూ తెలుగు భాషకు 2 వేల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. గిడుగు చిత్రపటాన్ని తెలుగు ఉపాధ్యాయుడు మద్దాల పెద్దిరాజు పాఠశాలకు బహూకరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు మల్లయ్య మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు.


సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

దూబచర్లలో చంద్రన్న రైతు క్షేత్రం

నల్లజర్ల : దూబచర్లలో చంద్రన్న రైతు క్షేత్రంలో వేరుశెనగ పంటపై రైతులకు అవగాహన కల్పించారు. సోమవారం దూబచర్ల, కొత్తగూడెం గ్రామాల్లో రైతు అల్లూరి కమలయ్య, పరిమి నరసింహరావు వ్యవసాయ క్షేత్రంలో చంద్రన్న రైతు క్షేత్రం నిర్వహించారు. ఏవో సోమశేఖర్ మాట్లాడుతూ వేరుశెనగ పంట సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌వో లక్‌పతి, సర్పంచ్ సుందరరావు, ఇమ్మణ్ణి సత్తిపండు ఏఎంసీ డైరెక్టర్లు తానిగడప బాలయ్య పాల్గొన్నారు.


రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం

గోపాలపురం : మండలంలో మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షం కావడంతో ఎగువ ప్రాంతం నుంచి దిగువకు వరద జలపాతంలా పారుతోంది.జగన్నాథపురం నుంచి గుడ్డిగూడెం, భీమోలు మీదుగా గజ్జరం వెళ్లే రహదారి, కోమటిగుంట, కరిచర్లగూడెం, సంజీవపురం గ్రామాల్లోని రోడ్లు వర్షపునీటితో నిండి పోయాయి. వర్షాల వల్ల తమకు మేలేనని వరి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

ద్వారకా తిరుమల : ద్వారకాతిరుమలలోని స్థానిక పాత ఆంధ్రాబ్యాంకు వద్ద నాలుగురోడ్ల కూడలిలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఆర్‌అండ్‌బీ అధికారుల సూచనల మేరకు విగ్రహాన్ని నెలకొల్పాలని తెలిపారు. పలువురు దళిత నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్, మండలాధ్యక్షుడు సుంకవల్లి బ్రహ్మయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు, మొగతడకల శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి, దొరసానిపాడు సర్పంచ్ మొగతడకల సత్యనారాయణ, కూరాకుల బుజ్జి, సిర్రా భరత్, యిమ్మడి రత్నాజీ, కూనపాముల రామారావు, మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

దేవరపల్లి : దుద్దుకూరు గ్రామానికి చెందిన దుగ్గిన వెంకట కృష్ణకు మంగళవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు రూ.50 వేలు విలువైన సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు.ప్రజలకు తమ ప్రభుత్వంపై బలమైన విశ్వాసం ఉందని నంద్యాల ప్రజలు నిరూపించారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముళ్ళపూడి వెంకట్రావు,బీసీ సంఘం జిల్లా నాయకుడు ముమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే నంద్యాల ప్రజలు పట్టం కట్టారు

ద్వారకాతిరుమల : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలవడంతో మండలంలోని పంగిడిగూడెంలో ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ ప్రసాద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేసే అభివృద్ధి కార్యక్రమాల వల్లే నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అఖండ మెజార్టీతో గెలిచిందన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీలు అత్యధిక డివిజన్‌లు గెలుపొందుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పసరకోనేరు వద్ద అన్నసమారాధన

ద్వారకాతిరుమల : ద్వారకా తిరుమల పసరకోనేరు వద్ద వినాయకుడి ఉత్సవాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఇమ్మడి రత్నాజీ దంపతులు అన్నసమారాధనకు పూర్తి ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. అలాగే ఇమ్మడి నాగు దంపతులు విగ్రహానికి ఆర్థికసాయం అందజేశారు. 2 వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనోత్సవం..

ద్వారకాతిరుమల ఫ్యాన్సీషాపుల సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించి మంగళవారం ఊరేగింపు జరిపారు. గ్రామ వీధుల్లో ఊరేగింపు అనంతరం నరసింహసాగర్‌లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మెట్టపల్లి లక్ష్మణరావు, కూరాకుల బుజ్జి, అంబటి అంజిబాబు పాల్గొన్నారు.

వరిలో అగ్గి తెగులు నివారణకు కృషి చేయాలి

ద్వారకాతిరుమల : పంటలో అగ్గితెగులు నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండుగొలనుగుంటలో పంట పొలాలను మంగళవారం వ్యవసాయాధికారులు పరిశీలించారు. వరిలో వచ్చిన అగ్గితెగులు నివారణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో సిద్ధయ్య, ఎంపీఈవో వనీలా, సర్వేశ్వరరావు, అద్దంకి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

గోపాలపురం : స్థానిక హైస్కూల్లో మంగళవారం మాతృభాష, జాతీయ క్రీడా దినోత్సవాలను నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి.జోసప్ ఆధ్వర్యంలో ముందుగా తెలుగుతల్లి, గిడుగు రామ్మూర్తి పంతులు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం తెలుగుభాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. తెలుగు భాషకు ఎంతో చరిత్ర ఉందని, విద్యను తెలుగు భాషలోనే నేర్చుకోవాలని సూచించారు. అనంతరం క్రీడల ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ పింఛన్‌లకు దరఖాస్తు చేయండి

జంగారెడ్డిగూడెం టౌన్ : బ్రాహ్మణ కార్పొరేషన్ అమలు చేస్తున్న కశ్యప పెన్షన్ పథకానికి పేర్లు నమోదు కార్యక్రమం ప్రారంభమైనట్లు బ్రాహ్మణ వేల్ఫేర్ కార్పొరేషన్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొప్పాక శ్రీనివాస రావు తెలిపారు. ఈ పథకం నమోదు సెప్టెంబర్ 15వ తేదీతో ముగుస్తుందన్నారు. ఈ పథకం కింద 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అలాగే 14 సంవత్సరాల లోపు అనాథలు, ఒంటరిగా ఉంటున్న మహిళలు, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారు అర్హులన్నారు. ఎన్టీఆర్ భరోసా తీసుకుంటున్నప్పటికీ వీరికి అదనంగా మరో రూ.2 వేలు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు.

కల్తీలు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఆర్డీవో లవన్న


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎస్.లవన్న

జంగారెడ్డిగూడెం టౌన్: కల్తీ ఆహార పదార్థాల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో ఎస్.లవన్న అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆహార సలహా సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అందుబాటులో ఉండాల్సిన జనరిక్ మందులను అధిక ధరలకు అమ్మడం, వంటగ్యాస్ రవాణా చార్జీలు వసూలు చేయడంపై అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హోటల్‌లో అధిక ధరలను నియంత్రించేందుకు హోటల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి ధరలు నియంత్రించాల్సిందిగా మునిసిపల్ కమిషనర్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. తహసీల్దార్ జీవివి సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి, ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, కుక్కునూరి రామచంద్రరావు, బూరుపల్లి సూరిబాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలుష్యం నుంచి రక్షించాలని వినతి

జంగారెడ్డిగూడెం టౌన్ : కాలుష్యం బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని ఆర్డీవో లవన్నకు మండల వినియోగదారుల కౌన్సిల్ అధ్యక్షులు కుక్కునూరు రామచంద్రరావు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఓ ఫ్యాక్టరీ నుంచి వ్యర్థంతో కలిసి నీరు కాకర్ల జంక్షన్ వద్దకు చేరి చెరువుగా ఏర్పడిందన్నారు. రాత్రి సమయంలో రోడ్డుపై వెళ్ళే వాహనాలకు రోడ్డు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. తీవ్ర దుర్గంధంతో పాటు మురికి నీరు ఆప్రాంతంలో చేరి అక్కడ నివసిస్తున్న వారు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును ప్రజలకు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.


మద్ది ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మద్ది ఆలయంలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామిని మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఒక్కరోజే మద్ది ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.73,711 ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పెన్మెత్స విశ్వనాధరాజు, ఛైర్మన్ యిందుకూరి రంగరాజులు తెలిపారు.

పవిత్రోత్సవాలు

ఆలయానికి విచ్చేసే భక్తులు తెలిసో తెలియకో చేసే దోషాల వల్ల ఆలయ వర్చస్సుకు కళంకం రాకుండా సర్వదోష పరిహారార్థం మద్ది ఆలయంలో చేసే పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సెప్టెంబర్ 3వ తేదీన పవిత్రోత్సవ హోమాలతో పాటు గణపతి హోమం చేసి విద్యార్థులు చదువులో రాణించాలని యజ్ఞప్రసాదంగా ప్రతీ విద్యార్థికి ఒక పెన్ను బహుకరిస్తామని ఈవో విశ్వనాధరాజు తెలిపారు.



బస్సుల సమాచారం

- జంగారెడ్డిగూడెం నుంచి విజయవాడకు ప్రతీ ఇరువై నిమిషాలకు ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు ఉంటుంది.
- జంగారెడ్డిగూడెం ఆర్టీసీ బస్టాండ్ నుంచి ప్రతీ రోజు విశాఖకు రాత్రి 9:30 గంటలకు ఒక బస్సు ఉంటుంది
- హైదరాబాద్‌కు ప్రతీ రోజు రాత్రి 8 గంటల నుంచి 10 గంటల లోపు 4 లక్జరీ బస్సుల సౌకర్యం ఉన్నది.

ఆధ్యాత్మికం..

- గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామికి నిత్య పూజల తో పాటు శనివారం ఉదయం పంచామృతాభిషేకాలు, మంగళవారం లక్ష తమలపాకుల పూజలు చేస్తారు
- మద్ది క్షేత్రంలో ప్రతీ రోజు ఉదయం అన్నదానం చేస్తారు
- గోకుల తిరుమల పారిజాత గిరిలో నిత్యపూజలు చేస్తారు. ప్రత్యేకించి శనివారం అన్నదానం ఉంటుంది.


తెలుగు అధ్యాపకులు నరసింహారావును సత్కరిస్తున్న దృశ్యం



ప్రతిభ స్కూల్‌లో విద్యార్థినుల ప్రదర్శనలు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జంగారెడ్డిగూడెం : వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగుభాషా దినోత్సవాన్ని చైతన్య పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశ్రాంతి ఎంఈవో చావా రమేష్ బాబు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి జీవిత విశేషాలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం డి.శ్రీనివాసరావు, ఏవో కె.శ్రీనివాసరావు, డీన్ అజ్ఘర్‌ఆలీ తదితరులు పాల్గొన్నారు.

- గాయత్రీ ప్రాంతీయ బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు కెఎల్ఎన్ ధనకుమార్ అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు అధ్యాపకులు, కవి, రచయిత టివి వెంకటనరసింహారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ చింతలపూడి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొప్పాక శ్రీనివాసరావు, తిప్పాభట్ల రామకృష్ణ, టి.మధుకుమార్, కనుపర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
- మాతృభాష తెలుగుకు ప్రాచీన వైభవాన్ని తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అకడమిక్ డైరెక్టర్ సుభాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రతిభ స్కూల్‌లో మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు అక్షరాల ఫ్లెక్సీలను ప్రదర్శించారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు చేశారు. తెలుగు పద్యాలు, పాటలు పాడారు. తెలుగు తల్లి వేషధారణలో ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, సింధూషారెడ్డి, సంగీతారెడ్డి, డాన్స్ టీచర్ రూపాదేవి, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న త్రివేణి ప్రతినిధి నరేష్

పాఠశాలకు 'త్రివేణి' విరాళం

జంగారెడ్డిగూడెం టౌన్ : శ్రీనివాసపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం త్రివేణి విద్యా సంస్థల అధినేత హనుమార మురళీమోహన్, సాయిలక్ష్మీశ్వరి దంపతులు రూ.6 వేలు విరాళాన్ని అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ తన కుమారుడు ప్రియదర్శన్ 4 వ వర్ధంతిని పురస్కరించుకొని విద్యార్థులందరికీ భోజన సదుపాయాన్ని కల్పించామన్నారు. అనంతరం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. త్రివేణి విద్యా సంస్థల ప్రతినిధి పారేపల్లి నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.పోతురాజు, సిహెచ్ నాగ వెంకటలక్ష్మి, సిఆర్‌పి ఎల్‌వి. రామకృష్ణ, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	వివేకం
,, స్క్రీన్-2	అర్జున్‌రెడ్డి
శ్రీ పద్మ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీ రాజరాజేశ్వరి	ఆనందో బ్రహ్మ

వైసీపీ మహిళల ఆందోళన

రోజాపై అభ్యంతరకర ఫ్లెక్సీ ఏర్పాటు చేశారంటూ డీఎస్పీకి ఫిర్యాదు


ఫ్లెక్సీ వద్ద ఆందోళన చేస్తున్న వైసీపీ శ్రేణులు

జంగారెడ్డిగూడెం: రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మహిళలపై దాడులు, అవమానాలే అడుగడుగునా ఎదురవుతున్నాయని వైసీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు వందనపు సాయిబాలపద్మ ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రోజాకు గుండు గీసినట్టుగా ఉన్న చిత్రంతో ఉన్న ఫ్లెక్సీని పట్టణంలోని జేపీ సెంటర్‌లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏర్పాటు చేశారు. దీంతో మంగళవారం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాలసాయిపద్మ మాట్లాడుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన దోషులను గుర్తించి వెంటనే వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఎస్పీ మురళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోల్నాటి బాబ్జి, బీవీఆర్ చౌదరి, చనమల శ్రీను, రవిచంద్రారెడ్డి, తాతకుంట్ల రవి, సురేష్‌రెడ్డి, ఆదివిష్ణు, భవణ ఋషి, పంది రాజ, కొయ్యా లీలాధరరెడ్డి, మరియమ్మ, నాగదేవి, సునీత, సత్యవతి, రామకుమారి తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే

జంగారెడ్డిగూడెం టౌన్ : రవీంద్ర భారతి పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి. ప్రసాద్ మాట్లాడుతూ అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్యల ప్రేమాప్యాయతలు పిల్లలు కోరుకుంటున్నారని కాని ఆయా పరిస్థితుల వల్ల అవి వారికి అందడం లేదన్నారు. అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యల వద్ద ఉంచడం వల్ల సంస్కృతి, సంప్రదాయాలు, మానవత్వపు విలువలు తెలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీ అందర్ని ఆకర్షించింది. చిన్నారులు గీతనృత్యాలతో అలరించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054





కొవ్వూరు రైల్వే సమాచారం..

రైలు నంబర్ - బండి పేరు - సమయం

●విజయవాడ వైపు...

57230	మచిలీపట్టణం-నరసాపురం (పా)	00.14
57272	రాయగడ - విజయవాడ(పా)	01.38
17449	పూరీ -తిరుపతి (ఎక్స్)	03.38
17481	బిలాస్‌పూర్-తిరుపతి (ఎక్స్)	03-38
67262	రాజమండ్రి - విజయవాడ (పా)	04-02
77242	రాజమండ్రి - భీమవరం(పా)	04-43
57232	కాకినాడ పోర్ట్- విజయవాడ (పా)	06-27
57322	రాజమండ్రి - నరసాపురం(పా)	08-16
57258	కాకినాడ పోర్ట్ -తిరుపతి(పా)	09-32
17240	సింహాద్రి(ఎక్స్)విశాఖ-గుంటూరు	10-52
77238	రాజమండ్రి-భీమవరం(పా)	12-33
57226	విశాఖపట్టణం-విజయవాడ(పా)	13-56
13351	బొకారో ధన్‌బాద్-అలెప్పీ (ఎక్స్)	13-29
17644	సర్కార్ కాకినాడ ఫోర్-చెన్నై ఎగ్మోర్	16-01
17488	తిరుమల విశాఖపట్టణం - తిరుపతి(ఎక్స్)	17.32
67299	రాజమండ్రి -విజయవాడ(పా)	17-32
12737	గౌతమి (ఎక్స్) కాకినాడ పోర్ట్ - సికింధరాబాద్	21.52

విశాఖపట్టణం వైపు...

5727	విజయవాడ - రాయగడ (పా)	00-17
57229	మచిలీపట్టణం-నరసాపురం (పా)	2.05
12738	గౌతమి సికిందరాబాద్ -కాకినాడ పోర్టు	5.10
17487	తిరుమల (ఎక్స్) తిరుపతి-విశాఖ	5.32
17643	సర్కార్ చెన్నై ఎగ్మోర్ - కాకినాడ పోర్ట్	7.09
67300	విజయవాడ-రాజమండ్రి(పా)	8.21
77237	భీమవరం - రాజమండ్రి(పా)	9.26
13352	బొకారో అలెప్పీ-ధన్‌బాద్-టాటానగర్	9.42
57225	విజయవాడ-విశాఖ(పా)	11.50
17239	సింహాద్రి(ఎక్స్) గుంటూరు -విశాఖపట్టణం	12.47
57321	భీమవరం - రాజమండ్రి(పా)	16.28
57257	తిరుపతి - కాకినాడ పోర్టు	17.42
57231	విజయవాడ - కాకినాడ పోర్టు (పా)	20.08
67261	విజయవాడ - రాజమండ్రి (పా)	21.28
77241	భీమవరం - రాజమండ్రి(పా)	22.49
17480	తిరుపతి -పూరీ (ఎక్స్)	23.26
17482	తిరుపతి -బిలాస్‌పూర్ (ఎక్స్)	23.26

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	అర్జున్ రెడ్డి
అనన్య	ఆనందో బ్రహ్మ

చాగల్లు :

వెంకటకృష్ణ	అర్జున్ రెడ్డి
వెంకట్రామా	ఆనందో బ్రహ్మ

పట్టణంలో మల వ్యర్థ శుద్ధి పార్కు

పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక

స్వచ్ఛాంధ్ర మిషన్

ఎగ్జిక్యూటివ్ వీసీ వెంకట్రావు

కొవ్వూరు టౌన్ : అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన మల వ్యర్థ శుద్ధి పార్కును పట్టణంలో ఏర్పాటు చేస్తామని స్వచ్ఛాంధ్ర మిషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ పీఎల్.వెంకట్రావు తెలిపారు. మంగళవారం పట్టణానికి విచ్చేసిన ఆయనకు రైల్వేస్టేషన్ వద్ద మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, సుబ్బరాయచౌదరి దంపతులు, వైస్ చైర్మన్ దుద్దుపూడి రాజారమేష్, మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాలువ కప్పి సత్కరించారు. అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛాంధ్ర మిషన్‌లో భాగంగా నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ పట్టణాల్లో సెప్టిక్ ట్యాంక్‌ల నుంచి వచ్చే వ్యర్థాలను ఎరువుగా మారుస్తామన్నారు. పట్టణంలో ప్రభుత్వం స్థలం లేకపోవడంతో వేరే శాఖకు సంబంధించిన స్థలాన్ని లీజు పద్ధతిలో తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూమి సేకరించిన తరువాత కోటి 20లక్షలతో 60 రోజుల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. నరసాపురం మునిసిపాలిటీలో చేపట్టిన ప్రాజెక్టుకు అక్టోబర్ నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెంకట్రావు తెలిపారు. నరసాపురం, కొవ్వూరు, పాలకొల్లు పట్టణాల్లో ప్రాజెక్టులను పూర్తి చేసి, మిగిలిన 110 మునిసిపాలిటీల్లోనూ ఏర్పాటు చేస్తామన్నారు. నరసాపురం ప్లాంట్ ప్రారంభించిన అనంతరం ఈ ప్లాంట్ నిర్వహణ, నిర్మాణానికి వినియోగిస్తున్న ఖర్చు తగ్గించుకునేందుకు ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై స్వచ్ఛభారత్ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖల అధికారులతో పాటు జర్మనీ, ఫ్రాన్స్, మలేషియా, కెనడా, సింగపూర్ వంటి దేశాల్లోని ఆధునిక సాంకేతిక నిపుణులతో నరసాపురంలో అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయనున్నామన్నారు.

ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించాలి...

పట్టణంలో మల వ్యర్థ శుద్ధి పార్కు ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ భూమిని కేటాయించాలని తహసీల్దార్ విజయకుమార్‌ను ఎగ్జిక్యూటివ్ వీసీ వెంకట్రావు ఆదేశించారు. ప్రభుత్వ భూములు లేకపోవడంతో దేవస్థానం, ఇరిగేషన్‌కు సంబంధించి భూములను పరిశీలించాలన్నారు. పంట కాలువలు, తాగునీరు, నివాస ప్రాంతాలకు 200 మీటర్లు దూరంలో ఈ పార్కు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించినట్లు అయితే ప్లాంట్‌ను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దీనికి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు డాక్టర్ మాలిని రెడ్డి, జొన్నలగడ్డ రాధారాణి, సుబ్బరాయ చౌదరి, రాజా రమేష్, సూరపనేని చిన్ని, తహసీల్దార్ కె.విజయకుమార్, బూరుగుపల్లి వీరరాఘవులు, నాయుడు వెంకటేశ్వరరావు, మురుకొండ రమేష్, ఆర్ఐ ఎస్.సర్వేశ్వరరావు పాల్గొన్నారు.



వెంకట్రావును సాలువా కప్పి సత్కరిస్తున్న రాధారాణి, తదితరులు

వృద్ధులకు అన్నదానం

కొవ్వూరు టౌన్ : గోష్పాద క్షేత్రంలోని పవన్ కల్యాణ్ అభిమానులు, జనసేన సేవాదళ్ సభ్యులు మంగళవారం వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జన సేన సేవాదళ్ సభ్యుడు జక్కన శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2న పవన్‌కల్యాన్ పుట్టిన రోజు పురస్కరించుకుని కొవ్వూరు నియోజకవర్గంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా మదర్ థెరిస్సా హోంలోని విద్యార్థులకు కోడిగుడ్లు పంపిణీ, మొక్కలు పంపిణీ, మంగళవారం వృద్ధులకు అన్నదానం చేశామన్నారు. 2వ తేదీ వరకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎ.అచ్యుతరాయుడు, కె.శ్రీనివాస్, నవీన్, గణపతి, పవన్‌కల్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.



గోష్పాద క్షేత్రంలో పేదలకు అన్నదానం చేస్తున్న పవన్ అభిమానులు

6,400 మందికి ఎంఆర్ టీకాలు

దొమ్మేరు(కొవ్వూరు) : దొమ్మేరు పీహెచ్‌సీ పరిధిలో 6 వేల 400 మందికి మిజిల్స్, రూబెల్లా టీకాలను వేసినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పీహెచ్‌సీలో పాత్రికేయులతో మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 6 వేల 56 మందిని గుర్తించామన్నారు. మీజిల్స్, రూబెల్లా వంటి వ్యాధులను ఒకే టీకాతో నిరోధించడానికి వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 79 టీమ్‌లతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఇంకా ఎవరైనా వ్యాక్సిన్ వేయించుకోని వారు ఉంటే ఏఎన్ఎంలను సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఇసుక ర్యాంపులపై నిఘా..!

పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు

కొవ్వూరు : ఇసుక ర్యాంపుల్లో అక్రమ దారులను నియంత్రించేందుకు జిల్లా యంత్రాంగం కదిలింది. ప్రతీ సామాన్యుడికి ఇసుక అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత ఇసుక పథకాన్ని ప్రవేశపెట్టింది. పథకాన్ని కొంత మంది తప్పుదోవ పట్టించి ర్యాంపుల్లో బాటలు వేశారు. ఇసుక వ్యాపారానికి చెందినవారంతా ఒక్కసారిగా గోదావరి ఏటిగట్లను కొల్లగొట్టి ర్యాంపులు ఏర్పాటు చేస్తూ ఇసుక తవ్వకాలు కొనసాగించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ భాస్కర్ ర్యాంపుల్లో ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, మైన్స్, మునిసిపల్ అధికారులతో ఆరుగురు సభ్యుల బృందాన్ని ర్యాంపులలో నిఘా పెట్టనున్నారు. దీంతో పాటు ఇసుక ర్యాంపుల్లో జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నిఘా బృందాలకు ప్రత్యేక ట్యాబ్‌లు అందజేయనున్నారు. ఈ నిఘా బృందాలు షిఫ్టులు వారీగా ర్యాంపుల్లో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణా, ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించనున్నాయి. ప్రతీ సామాన్యుడికి ప్రభుత్వ పథకాలకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం ఇసుక అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలుపుతున్నారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభం

హాజరు కానున్న ఎంపీ మురళీమోహన్, మంత్రి జవహర్

కొవ్వూరు : పట్టణంలో సుమారు రూ.65లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ ప్రారంభించనున్నారని టీడీపీ నాయకుడు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి తెలిపారు. పట్టణంలోని 16వ వార్డులో ఎంపీ నిధులు రూ.13లక్షలతో చేపట్టిన ఎస్సీ ఏరియాలోని కమ్యూనిటీ హాలు, కోర్టు సముదాయాలు ప్రాంగణంలో రూ.15లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్వచ్ఛ భారత్‌లో భాగంగా రూ.6 లక్షలతో చేపట్టిన మరుగుదొడ్లు, 6వ వార్డు కోడూరి భాస్కరరావు కుటుంబ సభ్యులు సహకారం రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన మునిసిపల్ పార్కును, 7వ వార్డు కొవ్వూరమ్మ గుడి వీధిలో రూ.15 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఎంపీ మురళీమోహన్, మంత్రి జవహర్, టీడీపీ నాయకులు పెండ్యాల అచ్చిబాబు, మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి బుధవారం ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

అభివృద్ధి కోసమే టీడీపీలో చేరిక

కొవ్వూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ అన్నారు. మండలంలోని వాడపల్లికి చెందిన 9వ వార్డు మెంబర్ జె.సూర్యప్రకాష్ మంగళవారం మంత్రి కార్యాలయంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ ఉత్సాహవంతులు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరితే నియోజకవర్గ అభివృద్ధికి మరింత ముందుకు సాగగలమన్నారు. గెల్లా సూర్యప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలోని 9వ వార్డులో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్నాన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బూరుగుపల్లి వీరరాఘవులు, సర్పంచ్ గెల్లా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



వార్డు మెంబర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

రేపు మునిసిపల్ అత్యవసర సమావేశం

కొవ్వూరు : పురపాలక సంఘ అత్యవసర సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశ మందిరంలో పట్టణంలో జరుగుతున్న, జరగబోయే వివిధ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు.

ఈ సమావేశానికి 23 వార్డుల కౌన్సిలర్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల చైర్‌పర్సన్ రాధారాణి కోరారు.

నేడు 'ఉపాధి సోపానం' ఇంటర్వ్యూలు

కొవ్వూరు : కొవ్వూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వాడపల్లి, మద్దూరు, సీతంపేట గ్రామాలకు సంబంధించి స్వయం ఉపాధి సోపానం పథకంలో రుణాలు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో రాము తెలిపారు. దరఖాస్తుదారులంతా తమ ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

కొవ్వూరు పురపాలక సంఘ పరిధిలో..

బుధవారం జిల్లా సహకార బ్యాంక్‌కు సంబంధించి స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మునిసిపల్ చైర్ పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి తెలిపారు. డీసీసీ బ్యాంక్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలు కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు తమ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు. అర్హులందరూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణపై ఆరా

పెరవలి : తణుకు బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తణుకు పెరవలి ఎస్‌ఐలు కలిసి మంగళవారం పెరవలి మండలలోని జాతీయ రహదారిపై ఉన్న ప్రమాదకర స్థలాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు నాగరాజు, పోలీసులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పరిశీలన

ఉండ్రాజవరం : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న బృందానికి పంచాయతీ కార్యదర్శులు సహ కరించాలని ఎంపీడీవో బి.వీరాస్వామి చెప్పారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సూర్య నారాయణ రాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

14వ రోజుకు రిలే దీక్షలు

చాగల్లు : జైపూర్ షుగర్ కంపెనీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 14వ రోజుకు చేరాయి. దీక్ష శిబిరంను దొమ్మేరు పింగాణి ఫ్యాక్టరీ కార్మిక సంఘం నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. జైపూర్ షుగర్ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్‌వీ.కృష్ణారావు, ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతు సంఘ నాయకులు, కౌలు రైతు సంఘం నాయకులు కంకటాల బుద్దుడు, బీసీ సంఘం నాయకులు సంసాని సత్యనారాయణ, కౌరు శ్రీనివాసరావు తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు.

పసలపూడిలో వనం - మనం

ఉండ్రాజవరం : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణం రక్షించాలని పసలపూడి సర్పంచ్ మొగళ్లపు సువర్ణ అన్నారు. మంగళవారం వనం-మనంలో భాగంగా పసలపూడి రోడ్డుకు ఇరుపక్కలా మొక్కలు నాటారు. తణుకు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు బలుసు వెంకటరత్నం, వెలుగు ఏపీఎం ఏసురత్నం, మొగళ్లపు పార్థసారథి పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

వేలివెన్ను గ్రామస్థులకు ఇంటింటికి కొబ్బరి మొక్క, మామిడి మొక్కలను బుధవారం ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు చేతుల మీదుగా పంపిణీ చేస్తామన్నారు. ఉప సర్పంచ్ కర్త బూరుగుపల్లి శ్రీనివాస్ అందించిన మొక్కలను పంపిణీ చేస్తున్నట్టు సర్పంచ్ సుబ్బారావు తెలిపారు.

368 మందికి ఇంటర్వ్యూలు

చాగల్లు : స్వయం ఉపాధి సోపానం రుణాల కోసం మంగళవారం ఎస్‌బీఐ చాగల్లు పరిధిలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 500 మంది దరఖాస్తు చేసుకోగా 368 మంది హాజరయ్యారు. ఎంపీపీ కోడూరి రమామణి, ఎంపీడీవో కే పురుషోత్తమరావు, బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల

సొమ్ము స్వాహా



ఉసులుమర్రు గ్రామంలో మహిళలు

పెరవలి: డ్వాక్రా మహిళలు ఒక్కో రూపాయి కూడబెట్టుకుని పొదుపు చేసుకుంటున్న సొమ్మును మధ్యవర్తులు సొంతానికి వాడుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ప్రతి నెలా కూడబెట్టిన సొమ్మును బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది.. అయితే ఈ నగదును బ్యాంకులో జమ చేయడానికి ఒకరికి అప్పగిస్తారు. వీరు డ్వాక్రా సంఘాల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు ఆరా తీయకపోవడంతో కొందరు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. బ్యాంక్ కరస్పాండెంట్‌ల ద్వారా ఈ రుణాలు చెల్లింపు చేస్తున్నారు. నగదు ఆయా ఖాతాల్లో జమ అవుతున్నదీ లేనిది స్థానికంగా ఉండే వీవోఏలు మండల స్థాయిలో ఏపీఎంలు సమీక్షించాల్సి ఉంటుంది. కొన్ని గ్రామాల్లో వీవోఏలు, బ్యాంక్ కరస్పాండెంట్‌లు ఒక్కరే ఉండటం వల్ల పరిశీలన సాధ్యపడక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. పెరవలి మండలంలో 18గ్రామాలకు 53 గ్రామ సంఘాలు ఉన్నాయి. ఒక్కో గ్రామ సంఘానికి సుమారు 30 గ్రూపుల చొప్పున 1,551 డ్వాక్రా గ్రూపులున్నాయి. మొత్తానికి మండలంలో సుమారు 15 వేల మందికి పైగా మహిళలు డ్వాక్రాలో ఉన్నారు. మండలంలోని ఉసులుమర్రులోని 29 గ్రూపులకు సంబంధించిన రూ.3 లక్షల సొమ్ము స్వాహా అయినట్టు మహిళలు వాపోతున్నారు. గత వారం ఈ విషయం పై అధికారులు వివరాలు సేకరించగా 12 గ్రూపులకు గాను రూ.72 వేలు తేడా రావడంతో బ్యాంక్ కరస్పాండెంట్ చిన్నారి నుంచి జమ చేయించినట్టు సమాచారం. ఇంకా మిగిలిన గ్రూపుల సమాచారాన్ని ఆరా తీస్తున్నారు. డ్వాక్రా సొమ్ము పక్కదారి పట్టడానికి ముఖ్యంగా వీవోఏ, బ్యాంక్ కరస్పాండెంట్‌లే కారణమయ్యే అవకాశాలున్నాయని స్థానికులు అంటున్నారు.

గ్రూపు సభ్యుల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు

సొమ్ము రికవరీ చేసి ఖాతాల్లో జమ

చర్యలు తీసుకుంటాం :

ఆలపాటి రామకృష్ణ, ఏపీఎం, పెరవలి

ఇప్పటికే ఆ గ్రామంలో వివరాలు అడిగి తెలుసుకోక 12 గ్రూపులకు గాను రూ.72 వేలు తేడా వచ్చింది. మిగిలిన గ్రూపులను కూడా తెలుసుకుంటున్నాం. తేడా వచ్చిన రూ.72 వేలు బ్యాంక్ కరస్పాండెంట్ చేత జమ చేయించాం. మరెక్కడా ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటాం.

ఆందోళన చెందాం



మాది సోనియా గ్రూపు. ప్రతి నెలా ఎప్పటికపుడు క్రమం తప్పకుండా రుణం చెల్లిస్తుంటాం. ఈ మొత్తం డబ్బులు బ్యాంక్ కరస్పాండెంట్‌గా పని చేస్తున్న చిన్నారికి అందిస్తున్నాం. అయితే అర్జీలో కొన్ని నెలలు కట్టలేదని అనడంతో మా గ్రూపు సభ్యులంతా ఆందోళన చెందాల్సి వచ్చింది. ఈ విషయం అధికారులకు తెలియజేశాం. - గుమ్మాపు రాణి

అధికారులు చర్యలు తీసుకోవాలి



ఎప్పటికపుడు నగదు ఖాతాల్లో జమ అవుతున్నాయని అనుకుంటున్నాం. చివరికి చూస్తే మధ్యలో కొన్ని నెలలు జమ కాలేదు. ఆ విషయాన్ని బ్యాంక్ కరస్పాండెంట్‌ను అడగ్గా ఇవ్వలేదని అనడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాం. మా డబ్బులు మా ఖాతాల్లో జమ చేసి మరోసారి ఈ తేడా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. - గుమ్మాపు మణికుమార్

పేదల సొమ్ము కాజేస్తారా



మాది గంగోత్రి గ్రూపు, మా గ్రూపులోనే కాకుండా మరికొన్ని గ్రూపుల్లో కూడా డబ్బులు తేడా వచ్చి ఉంటాయి. రెక్కాడితేనేగాని డొక్కాడని మాలాంటి వారి డబ్బులు కాజేయాలనుకోవడం మంచి పద్ధతి కాదు. వెంటనే చర్యలు తీసుకోవాలి. - మోర్త మంగ

సీసీ రోడ్డుకు భూమి పూజ

బల్లిపాడు(తాళ్ళపూడి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నంద్యాల ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించడానికి దోహదపడిందని మంత్రి కేఎస్.జవహర్ పేర్కొన్నారు. బల్లిపాడులో ఎస్సీ సబ్ ప్లాన్‌లో కోటి రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడానికి మంగళవారం ఆయన బల్లిపాడు విచ్చేశారు. స్థానిక ఎస్సీ పేటలో సర్పంచ్ కొడమంచిలి పాపారత్నం ఆధ్వర్యంలో సీసీ రోడ్లుకు ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్లలో రూ.650 కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. గ్రామంలో రెండు కిమీటర్ల నిడివిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణాలకు కోటి రూపాయల నిధులతో పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపారత్నం సైమన్, ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, చిట్టిబాబు, జడ్పీటీసీ కైగాల మంగాభవాని శ్రీనివాస్, ఆత్కూరి రాంబాబు, పీఆర్ ఏఈ కాశీ, వల్లభని శ్రీనివాస్, నాయుడు వాస్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లకు భూమిపూజ చేస్తున్న మంత్రి జవహర్

‘మాతృభాషలోనే విద్యనభ్యసించాలి’

ఉండ్రాజవరం : పాఠశాల స్థాయి వరకు మాతృభాషలోనే విద్యనభ్యసిస్తే విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని ప్రధానోపాధ్యాయుడు ఐ.రాజగోపాల్ అన్నారు. మంగళవారం సూర్యారావుపాలెం ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. వాడుక భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి పంతులు ఎంతో కృషి చేశారన్నారు. తెలుగు భాషా ఉపాధ్యాయిని కె.అమృతవల్లి మాట్లాడుతూ తెలుగు భాషకు ఎంతో చరిత్ర ఉందన్నారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో తెనాలి రామకృష్ణ నాటికను ప్రదర్శించారు. కెప్టెన్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవాన్ని సూర్యారావుపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఐ.రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు క్రీడల పట్ల అభిరుచి పెంచుకుని మంచి క్రీడాకారులుగా రాణించాలన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

బల్లిపాడు(తాళ్ళపూడి) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఆత్కూరి రాంబాబు కృషి చేయడం అభినందనీయమని మంత్రి కేఎస్.జవహర్ కొనియాగారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆత్కూరి రాంబాబు 1, 2, తరగతులు చదువుతున్న విద్యార్థులకు రూ.4 వేలు విలువ చేసే ఇంగ్లీష్ మీడియంకు సంబంధించిన గణితం, సైన్స్, కాపీరాత పుస్తకాలను కొనుగోలు చేసి మంత్రి కేఎస్.జవహర్‌తో పాటు ఆయన, ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, జడ్పీటీసీ కైగాల మంగాభవాని, సర్పంచ్ కొడమంచిలి పాపారత్నం, కాకర్ల శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు. మంత్రి మాట్లాడుతూ రాంబాబును ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు మరింతమంది ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కూచిపూడి రమేష్, డీ.రాము, వల్లభని శ్రీనివాస్ పాల్గొన్నారు.



పెరవలి : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వినాయకుడి చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు. విగ్రహాల నిమజ్జనోత్సవాలు, పూజలు జరిపారు. ఖండవల్లిలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. పెరవలిలో, ఖండవల్లి చెరువుగట్టు రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలను గ్రామాల్లో ఊరేగించారు.

వేడుకగా వినాయకుడి

ఊరేగింపులు

చాగల్లులో నేటి కార్యక్రమాలు

చాగల్లు : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చాగల్లు, నెలటూరు వర్తక సం ఘం కళా వేదికపై బుధవారం మయూరి నాట్యాలయం (జంగారెడ్డిగూడెం) వారిచే భరత నాట్యం ప్రదర్శిస్తారని నిర్వాహకులు తెలిపారు. చాగల్లు తెలగా సంఘం కళా వేదికపై రాత్రి 8 గంటలకు వేణుగోపాల నాట్య మండలి సమర్పణలో శ్రీకృష్ణరాయభారం ప్రదర్శిస్తారు. ప్రముఖ రంగ స్థలకళాకారులు పాల్గొంటారని అన్నారు.

ధ్యాన్‌చంద్‌కు నివాళి

చాగల్లు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని నిర్వహించారు. హైస్కూల్ ప్రాంగణంలోని ధ్యాన్‌చంద్ విగ్రహానికి ఎస్ఐ ఎం.జయబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన క్రీడా జ్యోతిని వెలిగించారు. క్రీడా జ్యోతితో మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.నాగరాజు, శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రషీదా, తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ సలహా



ఎంఆర్ టీకా వేయించాలి

శ్రీకాంత్, వైద్యుడు, తాడిమళ్ల

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ఆరోగ్యవంతమైన జీవనానికి భరోసా కలుగుతుంది.. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు వారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి. సెప్టెంబరు 8వ తేదీ వరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ వేస్తారు. పుట్టుకతో సంక్రమించే నీటి కాసు, శుక్లం, బుద్ధిమాధ్యం, వినికిడి లోపం, గుండె సంబంధిత జబ్బులు రాకుండా ఈ టీకా ఉపయోగపడుతుంది. రుబెల్లా సోకిన గర్భిణులకు రక్తస్రావం, గర్భవాతం, మృత శిశువులు జన్మిస్తారు. ఇటువంటివి దరిచేరకుండా ఉండాలంటే ఈ ఎంఆర్ టీకా వేయించుకోవాలి..

● నిడదవోలు రూరల్

రవీంద్ర భారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే

నిడదవోలు : నిడదవోలులోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ పాల్గొని సందడి చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్.పద్మజారాణి పాల్గొన్నారు.

చవితి వేడుకలు

ఉండ్రాజవరం : మండలంలో తాడిపర్రు, ఉండ్రాజవరం, మోర్త గ్రామాల్లో వినాయక చవితి ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు. హంస వాహనాలుపై వినాయకుడిని తీన్‌మార్ డప్పులు, పలు రకాల వేషధారణల మధ్య ఊరేగించారు. బాణసంచా కాలుస్తూ సందడి చేశారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

తెలుగు భాషను మరువకూడదు..

మాతృభాషా దినోత్సవంలో వక్తలు

నిడదవోలు : ఆంగ్ల భాషపై మోజుతో మాతృ భాషను మరువకూడదని తెలుగు రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు ఆరవల్లి నరేంద్ర అన్నారు. మంగళవారం నిడదవోలులోని ఆదరణాలయంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత తెలుగుభాషా పండితుడు ఆరాధ్యుల సుబ్రహ్మణ్యంను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు ఆరవల్లి నరేంద్ర మాట్లాడుతూ మనుగడ కోసం పోరాడే ఏ వ్యక్తికైనా మాతృభాషపై మమకారం ముఖ్యమని అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.గిడుగు రామ్మూర్తి పంతులను ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలన్నారు. ఆరాధ్యుల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అమ్మ ప్రేమలోను, అమ్మ భాషలోను కల్తీ ఉండదన్నారు. తెలుగు భాషలో ఉన్నంత కమ్మదనం ఎక్కడా దొరకదన్నారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అగరాల నాగరాజు, ఎస్‌టీపీ కృష్ణ రాఘవాచార్యులు, కృష్ణకుమారి, సీతారామచంద్ర, ఆరాధ్యుల శ్రీరామ చంద్రమూర్తి, కామేశ్వరి, స్వాతిశ్రీ, హర్షిణి, రవికిరణ్ పాల్గొన్నారు.



తెలుగు పండితుడు సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న ఆరవల్లి నరేంద్ర



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కమిషనర్ కృష్ణమోహన్



ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు

దరఖాస్తుదారులకు సోపానం ఇంటర్వ్యూలు

నిడదవోలు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారినే వివిధ కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేస్తున్నామని మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని మునిసిపల్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్లకు సంబంధించి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ రోడ్డులో దరఖాస్తు చేసుకున్న వారికి బ్యాంక్ అధికార్లతో కలిసి ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని నిరుద్యోగులు స్వశక్తితో ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని 28 వార్డులలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రైల్వే స్టేషన్ రోడ్డులోని శాఖకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణేష్ చౌక్ బ్రాంచ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని దరఖాస్తుదారులంతా ఉదయం 9 గంటలకే మునిసిపల్ కార్యాలయానికి రావాలని అన్నారు.

సమిశ్రగూడెంలో నేడు ఇంటర్వ్యూలు

నిడదవోలు రూరల్ : స్వయం ఉపాధి సోపానం రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఉదయం 10గంటలకు కెనరా బ్యాంక్ నిడదవోలు బ్రాంచ్ అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల ప్రజా పరిషత్ అధికారి అబ్బిలి ఆంజనేయులు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు రెండు ఖాతాలు ప్రారంభించేందుకు అవసరమైన డేటాతో హాజరుకావాలన్నారు.



అన్నదానం చేస్తున్న పవన్ కల్యాణ్ అభిమానులు

చర్ల సుశీల వృద్ధాశ్రమంలో అన్నదానం

నిడదవోలు : పట్టణంలోని చర్ల సుశీల వృద్ధాశ్రమంలో మంగళవారం సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పుట్టిన రోజు వేడుకలో భాగంగా వృద్ధులకు, పేదలకు అన్న దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలిరెడ్డి రాంబాబు, తోలేటి కృష్ణ, కాపకాయల సతీష్, మేకల నారాయణ, సజ్జా ప్రసాద్, గంగిరెడ్డి శ్రీను, లక్కాకుల సతీష్, పిలకా సురేష్, బండారు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కొండముచ్చు మృతి..

నిడదవోలు రూరల్ : ఒక కొండముచ్చు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చూపరులను కలచివేసింది. నిడదవోలు మండలం సమిశ్రగూడెం ప్రధాన మార్గంలో మదర్‌యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే రెండు కొండముచ్చులు అటూఇటూ గెంతుతూ ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న ఒక కారు కొండముచ్చును ఢీకొట్టింది. ఈప్రమాదంలో కొండముచ్చు తలకు బలమైన గాయం తగలడంతో చాలాసేపు విలవిలలాడింది. అటుగా వెళ్తున్న జంతు ప్రేమికుడు నీళ్లుపోసి సపర్యలు చేసినా ఫలితం లేకుండాపోయింది. అనంతరం కొండముచ్చు మృతదేహాన్ని మదర్ యూత్ యువజన సంఘం ఊరేగింపుగా తీసుకెళ్లి ఖననం చేశారు. ప్రమాదానికి కారణమైన కారు ఆగకుండా వెళ్లిపోయింది..



మృతి చెందిన కొండముచ్చు



బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న సీఐ ఎం.బాలకృష్ణ

శాంతినగర్‌లో బంగారం, వెండి వస్తువుల చోరీ

నిడదవోలు : పట్టణంలోని శాంతినగర్‌లో ఒక ఇంట్లో సోమవారం రాత్రి దొంగలు పడి బంగారం, వెండి వస్తువులు దోచుకుపోయారు. శాంతినగర్‌లో నివాసముంటున్న పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం ఇంట్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు పడి 8 కాసుల విలువైన బంగారు ఆభరణాలు, వంద గ్రాములు వెండి ఆభరణాలను దొంగిలించుకు పోయారని ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలకృష్ణ పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఏలూరు నుంచి వచ్చిన క్లూస్ టీమ్ వేలిముద్రలను సేకరించారు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ జి.సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



క్రీడా రన్ ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్

రోటరీ ఆధ్వర్యంలో క్రీడారన్

నిడదవోలు : హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం ఆనందదాయకమని రోటరీ క్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్ర ప్రసాద్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని క్రీడా రన్ నిర్వహించారు. క్రీడారన్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రోటరీక్లబ్ అధ్యక్షులు నీలం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొని దేశానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. రోటరీక్లబ్ కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో స్టేడియం సాధన కన్వీనర్ జువ్వల రాంబాబు, పీఈటీలు బండి ప్రదీప్, గుడ్ల ప్రసాద్, టి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, వరసాల డేవిడ్‌రాజు, రాహుల్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



నగదును పంపిణీ చేస్తున్న క్లబ్ అధ్యక్షుడు నాగేంద్రప్రసాదు

25 మంది వృద్ధులకు ఆర్థిక సాయం

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) : సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాదు అన్నారు. తిమ్మరాజుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద నిడదవోలు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అయినీడి పల్లారావు ఆర్థిక సాయంతో 25 మంది వృద్ధులకు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఆదరణ కోల్పోయిన వృద్ధులకు నెలకు రూ. 200లు చొప్పున అందజేసి ఆదుకుంటున్న పల్లారావు అభినందనీయుడన్నారు. పల్లారావును అంతా ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో మానేపల్లి నాగేశ్వరరావు, అయినీడి పల్లారావు, కారింకి సాయిబాబా, జవ్వాది పృధ్వీరాజ్, జి.వేణు, గాజుల రంగారావు, గోపిరెడ్డి శ్రీనివాసు, బాస్కర భట్ల రాజారామ్మోహన రాయ్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	వివేకం
రాధాకృష్ణ	నేనేరాజు నేనే మంత్రి
గణపతి	జయజానకీ నాయక



డాక్టర్ సలహా



సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

డాక్టర్ మహేష్
తూర్పుతాళ్ళు, వైద్యులు

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. వర్షాలు కురుస్తున్నందున అంటురోగాలు ప్రభలే ప్రమాదం ఉంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాచిన నీరునే తాగాలి. దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలి. పరిసర ప్రాంతాలను పరిశుభ్రత ఉంచుకోవాలి. వేడి పదార్థాలు తీసుకోవాలి. చెరువు చేపలు తినడం మానుకుంటే చాలా మంచిది. జ్వరాలు తగ్గకపోతే వెంటనే వైద్యులను సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి.

• నరసాపురం రూరల్



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం	: 99854 08990
,, రూరల్	: 80087 07494
నరసాపురం అర్బన్	: 9491018919
మొగల్తూరు	: 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	వివేకం
శ్రీదేవి జానకి మినీ	ఆనందో బ్రహ్మ



సన్‌షైన్‌లో బుంగా నాగభూషణంను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు



బీజీబీఎస్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిని సన్మానిస్తున్న కరస్పాండెంట్, అధ్యాపకులు



అల్లూరి మెమోరియల్ కేంద్రంలో ప్రసంగిస్తున్న మెడసాని మోహన్

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

సీనియర్ తెలుగు అధ్యాపకులు, కవులకు ఘన సన్మానం

నరసాపురం టౌన్ : తెలుగుభాష దినోత్సవాన్ని మంగళవారం పట్టణ, మండలంలో ఘనంగా నిర్వహించారు. స్కూళ్లు, కళాశాలల్లో సీనియర్ తెలుగు అధ్యాపకులు, కవులను సన్మానించారు.

అల్లూరి మెమోరియల్ హాల్లో.. పట్టణంలోని అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ వాఙ్మయ అధ్యయన సంస్థ నిర్వాహకులు డాక్టర్ మేడసాని మోహన్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మాతృభాషకు నన్నయ, తిక్కన్నల కాలం నుంచి నేటి వరకు అనేక మంది తెలుగుపండితులు భాషకు ఎనలేని సేవలందిస్తున్నారన్నారు. ఈ సంపదను తరతరాలకు అందించాలని పిలుపునిచ్చారు. మధురమైన తెలుగుభాషను సజీవంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగువారిపై ఉందన్నారు. అనంతరం మోహన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాపూజీ, పి.రామారావు, రెడ్డప్పధవేజీ తదితరులు పాల్గొన్నారు.

సన్‌షైన్ స్కూల్లో.. పట్టణంలోని సన్‌షైన్ స్కూల్లో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు మేకా శ్రీధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా స్కూల్లో 25 ఏళ్లుగా పని చేస్తున్న బుంగా నాగభూషణంను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎన్‌వీవీ పాపారావునాయుడు, ఏవో పెద్దిరాజు పాల్గొన్నారు.

మహిళా కళాశాలలో... పట్టణంలోని బీజీబీఎస్ కళాశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెలుగు వ్యాఖ్యాతలు దంతులూరి సత్యనారాయణరాజు, కళాశాల తెలుగు అధ్యాపకులు మంతెన సత్యనారాయణరాజు విచ్చేశారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆధ్వర్యంలో మంతెన సత్యనారాయ ణరాజును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ అమ్మాజీ, జి.రాధ, రోజా, భవాని, ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎన్ కళాశాలలో.. పట్టణంలోని వైఎన్ కళాశాలలో తెలుగుభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల విశ్రాంతి అధ్యాపకులు పొన్నపల్లి రామారావు విచ్చేసి తెలుగుభాష విశిష్టతపై ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి యర్రమిల్లి గోపాలకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు జీవీకే రామారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, సెంటర్ హెచ్‌ఆర్‌డీ నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ మిషన్ వైస్‌చైర్మన్‌కు ఘన సన్మానం

నరసాపురం : స్వచ్ఛాంధ్రప్రదేశ్ మిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ సీఎల్ వెంకట్రావును పట్టణ పీఎంపీ, ఆర్‌ఎంపీల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక రాయపేట భవానీ నర్సింహ హోమ్‌లో జరిగిన కార్యక్రమానికి సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ శిరిగినీడి నాగభూషణం, మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఎన్నికల్లో ప్రభుత్వ ఇచ్చిన హామీ ప్రకారం గ్రామీణప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలందిస్తున్న పీఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కనకం వరప్రసాద్, కుమారస్వామి, సుగుణరావు, సుబ్బరాజు, సంగాని బాబూరావు, సువర్ణరాజు, మైలా సుబ్బారావు, వి. నర్సింహరావు, రామచంద్రరావు, మధు, సతీష్ పాల్గొన్నారు.



డాక్టర్ వెంకట్రావును సన్మానిస్తున్న పీఎంపీ, ఆర్‌ఎంపీ అసోసియేషన్

ఎరువుల వినియోగం తగ్గించాలి

నరసాపురం రూరల్ : ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించుకోవాలని ఏవో డాక్టర్ రహీమ్ అన్నారు. మంగళవారం ఎల్‌బీచర్ల గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. సాగుపై పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు కటకంశెట్టి పెద్దిరాజు, సర్పంచ్ సంగాని రాధ, పలువురు రైతులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం చేస్తున్న పవన్ అభిమానులు

వృద్ధాశ్రమంలో పవన్ జన్మదిన వేడుకలు

నరసాపురం టౌన్ : సినీ హీరో పవన్‌కళ్యాణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని వివేకానంద వృద్ధాశ్రమంలో జనసేన సేవాదళ్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. కూనపరెడ్డి రామకృష్ణ, కొండేటి చిన్న శ్రీనివాసు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 50 మంది పేదలకు అన్నదానం చేశారు. పవన్ అభిమానులు ఎండి సలీం, నల్లి ప్రసాద్, పరసా ముత్యం, యాదంరెడ్డి సుబ్బారావు, కర్రి సూర్యతేజ పాల్గొన్నారు.

మెగాస్టార్‌ను కలసిన 'వైఎన్' పాలకవర్గం

నరసాపురం : వైఎన్ కళాశాల పాలకవర్గం మంగళవారం మెగాస్టార్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపారు. హైద్రాబాద్‌లో చిరంజీవిని ఆయన నివాసంలో కలసి కళాశాల అభివృద్ధికి ఎంపీ నిధుల నుంచి రూ. 50 లక్షలు మంజూరు చేసినందుకు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, పాలవకవర్గ సభ్యులు రఘురాం, అందే కిషోర్ మెగాస్టార్‌కు బొకే అందజేసి అభినందనలు తెలిపారు. పూర్వ విద్యార్థిగా కళాశాల అభివృద్ధికి సహకరించడం హర్షనీయమన్నారు. భావితరాలకు గుర్తుండే విధంగా మీపేరున ఒక బ్లాక్ నిర్మిస్తామని సూచించారు. దీని ప్రారంభోత్సవానికి విచ్చేయాలని అహ్వానించింది. దీనికి మెగాస్టార్ సానుకూలంగా స్పందించినట్టు డాక్టర్ చినమిల్లి తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో అమలు జరుగుతున్న కోర్సులు, విద్యార్థులు, ఉత్తీర్ణత తదితర విషయాలను చిరంజీవి అడిగి తెలుసుకున్నట్టు వారు తెలిపారు. వీరితో పాటు మెగాస్టార్ అభిమానులు పులపర్తి ప్రతాప్, దివి సత్యన్ ఉన్నారు.



మెగాస్టార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న 'వైఎన్' పాలకవర్గ సభ్యులు

నర్సరీ కార్మికులకు బకాయిలు చెల్లించాలి

సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ధర్నా

నరసాపురం టౌన్ : నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని ప్రభుత్వ నర్సరీల్లో పని చేస్తున్న కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణం విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ఆటవీశాఖ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కవురు పెద్దిరాజు రుస్తుంబాద, సీతారాంపురం, మొగల్తూరు, వైఎస్‌పాలెం మండలాల్లోని నర్సీరల్లో పని చేస్తున్న కార్మికులు ఎనిమిది నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. ఒక్కొక్క కార్మికుడికి రూ. 10 వేలు వరకు ప్రభుత్వం బకాయిపడిందన్నారు. వీరికి వారం లోపు జీతాలు ఇవ్వకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు విమల, రామాంజనేయులు, బుజ్జిబాబు, శ్రీనివాస్, సత్యవతి, సావిత్రి, ఆదిలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు, నర్సరీ కార్మికులు



డాక్టర్ సలహా



సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ బి. సుగుణరాజు, దొడ్డిపట్ల పిహెచ్‌సి, యలమంచిలి

వర్షాకాలంలో ఎక్కువగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. వానలో తడవడం వల్ల, ఇంటి పరిసరాల్లో చెత్తా చెదారం, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల వాటిలో దోమలు పెరిగిపోతాయి. వాటివల్ల మలేరియా, డెంగ్యూ సోకే ప్రమాదం ఉంది. అదేవిధంగా కాచి చల్లార్చిన నీటినే త్రాగాలి. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే పీహెచ్‌సీలో వైద్యం పొందాలి. జ్వరం తగ్గకుండా ఉంటే కచ్చితంగా పరీక్షలు చేయించుకుని మందులు వాడాలి.

● యలమంచిలి

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పాలకొల్లు అర్బన్: స్థానిక 1వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మహిళా మోర్చా నాయకులు వసంతాల పద్మజ, మద్దా సుజాత, బలుసు మాధవి లత, మామిడిశెట్టి రాధలు మంగళవారం పరిశీలించారు. చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	వివేకం
శ్రీనివాస మినీ	నిన్నుకోరి
శ్రీనివాసా డిజిటల్	అర్జునరెడ్డి
రంజని	నేనే రాజు నేనే మంత్రి
దాసరి మినీ	ఆనందో బ్రహ్మ
మారుతి	జయ జానకి నాయక



పార్కింగ్ టైల్స్ నిర్మాణం కోసం తవ్వి వదిలేసిన దృశ్యం

ఇదేనా పట్టణ సుందరీకరణ?

తవ్వి వదిలేసిన రోడ్డుతో వాహనదారుల పాట్లు

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్...

పాలకొల్లు టౌన్: పార్కింగ్ టైల్స్ వేసి ఫుట్‌పాత్‌కు, ఆర్ అండ్ బీ రోడ్డుకు మధ్య మట్టి లేకుండా పట్టణాన్ని సుందరంగా తీర్చి దిద్దాలనే ఆశయానికి గండి కొడుతూ కాంట్రాక్టరు నిర్లక్ష్యం వహించడాన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో ద్విచక్రవాహనదారులు తరచు ప్రమాదాల బారిన పడుతున్నారు. పట్టణాన్ని సుందరీకరించే ఉద్ధేశ్యంతో రూ. 50 లక్షల నిధులతో సుమారు 200 మీటర్ల దూరం కాలువ వెంబడి పార్కింగ్ టైల్స్ వేసే పనులను ఇటీవల ప్రారంభించారు. పనుల్లో భాగంగా రోడ్డు పొడవునా తవ్వి చిప్స్ వేసి వదిలేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో లోతు ఎక్కువగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు పెద్ద వాహనాలను తప్పించుకునే క్రమంలో గోతిలో పడిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్...

పనులు వేగవంతంగా చేయాలంటూ శంకుస్థాపన సమయంలో కాంట్రాక్టరును, అధికారులను ఎమ్మెల్యే రామానాయుడు ఆదేశించారు. అయితే ఆ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ తవ్వి వదలి వేయడంతో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సాధారణంగా కాంట్రాక్టు పని ప్రారంభించే సమయంలోనే మొత్తం పని పూర్తి చేసేందుకు అవసరమైన టైల్స్, కంకర వంటి సామగ్రిని సమకూర్చిన తర్వాతే వర్క్ ఆర్డర్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే అధికారులు నిర్లక్ష్య ధోరణితో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ లేకుండానే తవ్వేందుకు ఆదేశాలు ఇవ్వడంతో రోడ్డు పొడవునా తవ్వి నల్ల కంకర (బేబి చిప్స్) వేసి వదిలి వేశారు. దీంతో వాహనచోదకులు తరచు ప్రమాదాలకు గురవుతుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే పార్కింగ్ టైల్స్ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



బుర్రకథ ప్రదర్శన చేస్తున్న భారతీయ విద్యాభవన్స్ విద్యార్థులు



గిడుగు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీ వైష్ణవి స్కూల్ విద్యార్థులు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

పాలకొల్లు టౌన్/పాలకొల్లు అర్బన్ పట్టణంలోని పలు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగును వ్యవహరిక భాషగా మార్చిన గిడుగు రామూర్తి పంతులు జయంతిని తెలుగు బాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని షన్‌షైన్‌స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎన్‌వివిఎస్ పాపారావునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు బాష ఉపాధ్యాయులు శ్రీకాంత్, లక్ష్మికుమారి, శివ పార్వతి, సుజాతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పద్యాల పోటీలు నిర్వహిచారు. విజేతలకు బహుమతులు అందించారు.

● స్థానిక రవీంద్రభారతి స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్యలు, నానామ్మ, అమ్మమ్మలను పాఠశాలకు ఆహ్వానించి వారికి ఫైర్‌బాల్, టచ్‌మి వంటి పోటీలు నిర్వహించి బహుమతులు నిర్వహించారు. పలువురు గ్రాండ్ పేరెంట్స్‌ని సత్కరించారు. ప్రిన్సిపాల్ డి సుభాషిణి మాట్లాడుతూ తెలుగుబాష దినోత్సవం సందర్భంగా తమ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్‌డేను నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థులకు నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు.

● స్థానిక వైష్ణవి స్కూల్‌లో జరిగిన వేడుకల్లో విద్యార్థులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●స్థానిక గురుకుల్ విద్యాలయలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యాఖ్యాత, రచయిత చక్రావధానుల రెడ్డప్ప దవేజీ రామ్మూర్తి పంతులు జీవిత విశేషాలు వివరించారు.



దవేజీని సత్కరిస్తున్న దృశ్యం

అనంతరం దవేజీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ గణేశ్వర్ మహాపాత్ర, ఛైర్మన్ గొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

●భారతీయ విద్యాభవన్స్‌లో విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. బుర్రకథ అందరినీ ఆకట్టుకుంది. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని రిటైర్డు పిఇటి కెవి ఆచార్యులు, తెలుగు రిటైర్డు ఉపాధ్యాయుడు వంకాయల భిక్షావతిలను సత్కరించారు. ప్రిన్సిపాల్ మూర్తి పాల్గొన్నారు.

●తెలుగు భాషను గ్రాంధిక భాష అనే చెర నుంచి తప్పించిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులని పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కెజె ప్రకాష్ నారాయణ అన్నారు. స్థానిక క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ ఝాన్సీలక్ష్మిభాయ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు జి. సుబ్బలక్ష్మి, సిహెచ్ రజని, పి బాబ్జి, బిహెచ్ లక్ష్మీకాంతం, యు. పెద్దిరాజు, డి బంగార్రాజు, కొప్పర్తి సూర్యనారాయణ, నిట్టల శైలజ పాల్గొని రామ్మూర్తి పంతులు జీవిత విశేషాలను వివరించారు.

పరిశుభ్రతను పాటించాలి

పాలకొల్లు టౌన్: పరిశుభ్రతను పాటించకపోవడం తగదని రాజమండ్రికి చెందిన కళాశాల విద్య ఆర్జేడీ కే ప్రమీల అన్నారు. మంగళవారం స్థానిక ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆమెతోపాటు విజయవాడ కమిషనర్ కార్యాలయానికి చెందిన అకడమిక్ అధికారులు ఎ. రోజాలిండా, ఎస్. మాధవి తనిఖీచేశారు. ఈ సందర్భంగా ప్రమీల విలేకర్లతో మాట్లాడుతూ కళాశాల నిర్వహణ తీరుపై తమకు ఫిర్యాదు అందిందని కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలిపారు. అనంతరం ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం అధ్యాపకులు ఆర్జేడీని కలసి విద్యార్థినులు మరింత మంది ధైర్యంగా చదువుకునేందుకు తాము కృషి చేస్తున్నామని ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపినట్టు ప్రమీల వెల్లడించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ఎంవి జయప్రకాశంతో సమావేశాన్ని నిర్వహించి కళాశాల నిర్వహణ తీరుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చామని ఆర్జేడీ ప్రమీల తెలిపారు.



సీఎం చంద్రబాబు చిత్రపటానికి పూలాభిషేకం చేస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యులు

సీఎం చంద్రబాబు చిత్రపటానికి పూలాభిషేకం

పాలకొల్లు టౌన్: సీఎం చంద్రబాబు నాయుడుకు ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీవీవీఎస్ రామ్‌నాథ్ ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం స్థానిక త్యాగరాజ భవనంలో రామ్‌నాథ్ అధ్యక్షతన నిర్వహించిన తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్ అసోసియేషన్, ఆర్ఎంపీల సంఘ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సిఎల్ వెంకట్రావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలకు వైద్యం చేసే అవకాశం గతంలో ఉండేది కాదని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత వీరికి వైద్యం చేసుకునే అవకాశం కల్పించడమే కాక సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుమతులు ఇచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం వెంకట్రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నారాయణమూర్తి, వైస్ ఛైర్మన్ రోజారమణి, ఆర్ఎంపీల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, జిల్లాలోని పలువురు ఆర్ఎంపిలు, పిఎంపిలు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో వైసీపీ నాయకులు

ప్రజలను భయపెట్టి గెలిచారు : గుణ్ణం

పాలకొల్లు టౌన్: నంద్యాలలో ప్రజలను భయపెట్టి టీడీపీ గెలిచిందని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ గుణ్ణం నాగబాబు ఆరోపించారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నాగబాబు మాట్లాడుతూ నంద్యాల విజయాన్ని తెలుగు తమ్ముళ్ళు గొప్పగా చెప్పుకుంటున్నారని ఢిల్లీ, గోవాలలో కూడా అధికార పార్టీయే విజయం సాధించిన విషయం గుర్తుంచు కోవాలన్నారు. చెల్లెం ఆనంద్‌ప్రకాష్ మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలో వైసీపీని గెలిపించి చూపిస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ వెంకట్రావు

త్వరలో వ్యర్థాల శుద్ధి యంత్రం ఏర్పాటు

స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ వెంకట్రావు

పాలకొల్లు టౌన్: పట్టణంలో త్వరలో సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను శుద్ధిచేసే యంత్రాన్ని నెలకొల్పుతామని స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీఎల్ వెంకట్రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే ప్రథమంగా నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాల్లో సెప్టిక్ వ్యర్థాలను శుద్ధిచేసే ప్రక్రియను ప్రారంభించేందుకు యూనిట్లును ఏర్పాటు చేసే దిశగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రూ. 1.20 కోట్లు ఖర్చుతో రెండు నెలలు కాలంలోనే పాలకొల్లులో ఏర్పాటు చేసేందుకు స్థలాలను పరిశీలించామని తెలిపారు. హైదరాబాద్ ప్యాకల్ వేస్ట్ మేనేజ్ మెంట్ కన్వీనర్ డాక్టర్ శ్రీనివాసాచారి, పట్టణ అభివృద్ధి శిక్షణ సంస్థ అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగిరెడ్డి, మున్సిపల్ డీఈ బి నర్సింహరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కర్నేన రోజారమణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

'తామరపు' సేవలు అభినందనీయం

నరసాపురం టౌన్ : చదువుకున్న స్కూల్‌కు ఎంతో కొంత సాయం చేయాలన్న ఉద్దేశంతో తామరపు కృష్ణ తన తల్లి దండ్రులైన తామరపు పార్వతి, సత్యనారాయణ పేరిట ట్రస్టు నిర్వహించి విద్యార్థులకు సేవలందించడం అభినందనీయమని టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పాడ రవి, గుగ్గిలపు ధర్మా అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీహరిపేట మున్సిపల్ స్కూల్లో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్‌లను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో తామరపు కృష్ణ ఇటువంటి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్కూల్ హెచ్ఎం ఎన్. లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు ధనుంజయ, రమేష్, సాహెద్, రాజశేఖర్, టీడీపీ నాయకులు నట్టా నరేష్, సతీష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు షీల్డ్‌లను అందిస్తున్న టీడీపీ నాయకులు

వదలని ముంపు.. ముందుకు సాగని సాగు



రామన్నపాలెం అడవిపర్రులో సాగు చేయకుండా వదిలేసిన వ్యవసాయ భూములు

మొగల్తూరు : వర్షం నీటితో పాటు ధర్భరేవు డ్రెయిన్ ఆటుపోటుల ప్రభావంతో చేలల్లోకి నీరు చేరి బయటకువెళ్లే పరిస్థితి కనిపించకపోవడంతో రైతులు సార్వా పంటకు దూరంగా ఉన్నారు. సకాలంలో కాలువలు వదిలి ఏరువాక కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించినప్పటికీ మండలంలోని రామన్నపాలెం అడవిపర్రులో ముంపునీటి ప్రభావంను తట్టుకోలేక, సాగు చేస్తే వచ్చే నష్టాలను భరించలేక సుమారు 500 ఎకరాల్లో సాగు విరామం చేశారు. ధర్భరేవు డ్రెయిన్ నరసాపురం మండలంలోని ధర్భరేవు నుంచి ప్రారంభమై పసలదీవి, రామన్నపాలెం అడవిపర్ర, మొగల్తూరు పంచాయతీ కొత్తకాయలతిప్ప ముత్యాలపల్లి మీదుగా సముద్ర ముఖద్వారానికి చేరుకుంటుంది. సముద్ర పోటు ప్రభావంతో డ్రెయిన్ పొడవునా సుమారు నాలుగు వేల ఎకరాల్లో వ్యవసాయం, చేపల చెరువులు సాగు చేస్తున్నారు. అయితే డ్రెయిన్ పోటు ప్రభావం తట్టుకునేందుకు ముత్యాలపల్లి పంచాయతీ గెడళ్ళవంపు, కొత్తకాయతిప్ప, రామన్నపాలెం, పసలదీవి గ్రామాల్లో తూరలు ఏర్పాటు చేశారు. సుమారు 3 దశాబ్దాల కిందట ఏర్పాటు చేసిన తూరలు శిథిలావస్థకు చేరుకోవడంతో చేలల్లోని నీరు బయటకు వెళ్లడం లేదు. దీంతో వర్షాకాలంలో నెలల తరబడి పంటచేలు నీటితో మునిగిపోతున్నారు. అధికారులు, ప్రతినిధులు స్పందించి ధర్భరేవు డ్రెయిన్‌పై రెగ్యులేటర్‌లు నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

నెలల తరబడి నీరు నిలిచిపోతోంది.



కొద్దిపాటి వర్షాలతో పాటు ధర్భరేవు డ్రెయిన్ ఆటుపోటులతో నెలలు తరబడి నీరు నిలిచిపోవడంతో సుమారు 20 ఎకరాల్లో సాగు చేపట్టలేదు. సార్వా సాగుకు ముంపు కారణంగా ప్రతీ ఏటా తీవ్రంగా నష్టపోతున్నాం. తమ సమస్యను ఇప్పటికే ఎమ్మెల్యేకు వివరించాం. ధర్భరేవు డ్రెయిన్‌పై కొత్తకాయలతిప్ప, గెడళ్ళవంపు గట్టు, పసలదీవిలోనూ రెగ్యులేటర్ నిర్మాణాలు చేపడితే ఎంతటి వర్షం కురిసినా నీరు నిలబడదు. దీని కోసం ఎమ్మెల్యే మాధవనాయుడు ద్వారా కృషి చేస్తున్నాం.

- ఆరేటి రాజా, రైతు, రామన్నపాలెం

రెగ్యులేటర్ నిర్మాణానికి హామీ

గత ఏడాది కురిసిన వర్షాలతో చేలు ముంపుబారిన పడుతుండడంతో ఎమ్మెల్యే మాధవనాయుడు, నాటి సబ్ కలెక్టర్ దినేష్ కుమార్ పర్యటించి ధర్భరేవు డ్రెయిన్‌పై కొత్తకాయలతిప్ప వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీతో డ్రెయినేజీ అధికారులు రూ.3 కోట్లుతో అంచనాలు రూపొందించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. అయితే ఇంకా మంజూరు కాలేదు. వచ్చే ఏడాదికి మంజూరు చేయించి మే నెలలో పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

2 నుండి శ్రీఅష్టభుజ లక్ష్మీనారాయణస్వామి వారి పవిత్రోత్సవములు

పాలకొల్లు అర్బన్: స్థానిక వైష్ణవ దేవాలయం శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో సెప్టెంబర్ 2 నుంచి 6వ తేదీ వరకు స్వామివారి పవిత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో టి. బాలకృష్ణ చైర్మన్ ఎం శేషకిరణ్‌గుప్త, ట్రస్టీలు, పవిత్రోత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2వ తేది శనివారం సాయంత్రం 6.30గంటలకు అంకురార్పణ వంటి కార్యక్రమాలతో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు దంపతులు ప్రారంభించనున్నారని వారు తెలిపారు. ప్రతి రోజు స్వామివారికి వివిధ రీతుల్లో పూజలు, తిరుమంజన సేవలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులంతా పాల్గొనాలని కోరారు.



అంజలి స్కూల్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తున్న డాక్టర్ బాబ్జి

అంజలి మానసిక వికలాంగుల పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలకొల్లు అర్బన్: స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాల భవనంపై అంతస్తు అభివృద్ధి పనులకు గాను పాఠశాల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి(బాబ్జి) మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులు నిమిత్తం ఇస్రో రిటైర్డు ఇంజనీరు డి వెంకటేశ్వరరావు కుమార్తె, అల్లుడు చిలకల సుజాత, మురళీమోహన్ (యుఎస్ఏ) అభివృద్ధి పనులకు రూ. 4 లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఈనిధులతో అభివృద్ధి పనులు చేయడానికి డాక్టర్ బాబ్జి శంకుస్థాపనలు చేసినట్లు డైరెక్టర్ విడివి ప్రసాదరావు తెలిపారు. ఈ నిధులు సమకూర్చడంలో హైకోర్టు అడ్వకేట్ పి. రాజగోపాల్ అవిరాళ కృషిచేశారని ఆయన తెలిపారు.

శ్రీసరస్వతి శిశుమందిర్ స్కూల్‌కు లయన్స్ క్లబ్ వితరణ

పాలకొల్లు అర్బన్: స్థానిక హనుమాన్ కాలనీలోని శ్రీసరస్వతి శిశుమందిరం స్కూలు అభివృద్ధికి గాను లయన్స్ క్లబ్ చార్టర్ మెంబర్, మాజీ అధ్యక్షుడు పెన్మెత్స విజయకుమార్ రాజు 73వ జన్మ దినోత్సవం సందర్భంగా మంగళవారం రూ. 5000లు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు దేవత రవికుమార్ మాట్లాడుతూ విద్యకు వయస్సు అడ్డురాదని, ఏవయస్సులోనైనా విద్యను అభ్యసించవచ్చునన్నారు. అంతే కాకుండా తల్లిదండ్రులను సేవించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పౌష్ఠికాహారం అందించారు.

లయన్స్ ఆధ్వర్యంలో 1400 మంది చిన్నారులకు ఎం ఆర్ వ్యాక్సిన్లు

లయన్స్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్లను మంగళవారం పట్టణంలోని ఎల్ఆర్‌పేట మాంటిస్సోరీ స్కూల్‌కు చెందిన 1027 మందికి సరస్వతి శిశుమందిరంకుచెందిన 222 మంది విద్యార్థులకు, జవి విద్యానికేతన్ విద్యాయర్థులు 73 మందికి జివిఎస్‌వివార్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 74 మందికి తట్టు, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్లను వేయించారు.

టీడీపీ గెలుపుపై సంబరాలు

పాలకొల్లు టౌన్: స్థానిక పట్టణ 29వ వార్డు దేశాలమ్మ గుడి సెంటర్‌లో 29వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మజ్జి శంకరం ఆధ్వర్యంలో నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలిచిన సందర్భంగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి పథకాలే నంద్యాల ప్రజలు ఆకర్షితులై టిడిపిని గెలిపించారని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి శంకరం, వలిరెడ్డి నాగేశ్వరరావు, మండాది అవినాష్, దనాల మావుళ్ళు, శిడగం రామలింగేశ్వరరావు, దనాల మణికంఠ, వి బాబ్జి, మజ్జి అశోక్, నిమ్మల భాను ప్రకాష్, శిడగం చందు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న

రేపు భారత విముక్త సంచారజాతుల స్వాతంత్ర్య దినోత్సవం

జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు వీరన్న పిలుపు

పాలకొల్లు టౌన్: భారత విముక్త సంచార జాతుల 65వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న కోరారు. మంగళవారం స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేకర్ల సమావేశంలో వీరన్న మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ ఉదయం 10 గంటలకు పాలకొల్లు అగ్రికల్చరల్ మార్కెట్ యార్డులో జరగనున్న ఈ కార్యక్రమానికి తరలి రావాలని సంచార జాతులకు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర దళిత మహాసభ అధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సంచార జాతులకు సంక్షేమ ఫలాలు అందడం లేదని, వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లోను అవకాశం ఇవ్వాలని, రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ మేడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ హయాంలో సంచార జాతులకు చేయూత లభిస్తుందని ఆకాంక్షిస్తున్నామన్నారు. సమావేశంలో బేడబుడగ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగువ చిన్నసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో పీతల సాగు చేయాలి

నరసాపురం రూరల్: ఆధునిక పద్ధతుల్లో పీతలు, పండుగప్ప సాగు చేయాలని మత్స్యశాఖ డీడీ డాక్టర్ ఫణి ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని తూర్పుతాళ్ళు గ్రామంలో రెండో రోజు ఆక్వాసాగుపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి సాగులో పాటించాల్సిన పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్మోహనరావు, పట్నాయక్, ఏడీఈ రమణ, ఎఫ్‌డీవో ఏడుకొండలు పాల్గొన్నారు.

సీడ్స్ సంస్థ డైరెక్టర్ పగానో మృతి

బుట్టాయగూడెం : ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన సీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ డిడ్డ పగానో(61) మంగళవారం తెల్లవారు జామున అనారోగ్యంతో హైదారాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణిం చారని ఏరియా కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మూర్తి తెలిపారు. ఏజెన్సీలో బుట్టాయగూడెం మండలం కేంద్రంగా ఆయన అనేక కార్యక్రమాలను చేపట్టారు. అంగన్ వాడీ కేంద్రాలు లేని గ్రామాల్లో బాల్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలను కల్పించారు. మండలంలోని గ్రామాల్లో వ్యవసాయ బోర్లు, మంచినీటి చేతి పంపులు, వాటర్ ట్యాంకుల నిర్మించారు.

డాక్టర్ సలహా



కాచి చల్లార్చిన నీటిని తాగాలి

డా. ఎస్.కాజా రసూల్,
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బొర్రంపాలెం

"వర్షాకాలంలో జ్వరం, జలుబు, దగ్గు ఎక్కువగా వస్తుంటాయి. వృద్ధులు, పిల్లలు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగునీరు గుంటల్లో నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. ఎల్లప్పుడూ కాచి చల్లార్చి వడపోసిన నీటిని తీసుకోవాలి. చలి ఎక్కువగా ఉండటం వలన ఆస్తమా రోగులకు ఇబ్బంది ఎక్కువగా ఉంటుంది. చల్లదనం బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవాలి. కలుషితమైన నీటిని తాగరాదు. వేడిగా ఉన్నప్పుడే ఆహారం తినాలి."

● టి.నర్సాపురం

మాతృభాషను మరువకూడదు

● ఘనంగా మాతృ భాష దినోత్సవం
● తెలుగును పరిరక్షించాలని పిలుపునిచ్చిన వక్తలు



జీలుగుమిల్లి పాఠశాలలో తెలుగు భాష దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థినులు

జీలుగుమిల్లి : మాతృ భాషపై మమకారం తగ్గితే కన్నతల్లిపై ప్రేమానురాగాలు తగ్గినట్లేనని తెలుగు భాష పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ములగలంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.నాగేశ్వరరావు తెలి పారు. మాతృభాష దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి సర్పంచ్ బేతి దుర్గమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తెలుగు ఉపాధ్యాయులు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణ ప్రతీ ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు మిడత నాగేశ్వరావు, జిన్నే రాము, ఆకిరెడ్డి ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో....

కొయ్యలగూడెం : అన్ని భాషల కన్నా తెలుగు భాష గొప్పదని జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఎస్ఆర్ఆర్ సుభద్రాదేవి అన్నారు. వెంకటపతిరాజు విద్యాసంస్థల ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాష ఔన్నత్యానికి ఎంతో కృషి చేశారని, ఆయన జన్మదినాన్ని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాషను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎస్.నరసింహరాజు, శ్రీలక్ష్మి, ముకుందాచార్యులు పాల్గొన్నారు.



తెలుగు భాష దినోత్సవంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సుభద్రాదేవి

రైతు బజార్ కోసం స్థల పరిశీలన

టి.నర్సాపురం : ప్రతీ మండలంలో రైతుబజార్ల ఏర్పాటు చేయడానికి ప్రభు త్వం చర్యలు చేపడుతోందని అదనపు జాయింట్ కలెక్టర్ ఎండీ షరీఫ్ తెలి పారు. రైతు బజార్ ఏర్పాటు చేయడానికి సహకార సంఘం పక్కన గల ఎర్రచెరువులో ఐదు సెంట్లు, గండిగూడెం రహదారి పక్కన 20 సెంట్ల భూమిని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను నేరుగా రైతు బజార్‌లో విక్రయించవచ్చన్నారు. రైతు బజార్ ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రదేశంలో షెడ్ల నిర్మాణం చేసి రైతులకు ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.నాగరాజు, మార్కెటింగ్ కార్యదర్శి ఎంవీ శ్రీనివాసరావు, సునీల్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.



స్థల పరిశీలన చేస్తున్న అదనపు జాయింట్ కలెక్టర్ ఎండీ.షరీఫ్



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎంఐపీ పీడీ కె.షాజానాయక్

డ్రిప్ విధానంతోనే నీటిని పొదుపు

బుట్టాయగూడెం : బిందు, తుంపర సేద్యం విధానాన్ని అవలంబించడం వలన రైతులు నీటిని పొదుపు చేయవచ్చని ఏపీఎంఐపీ పీడీ కె.షాజానాయక్ అన్నారు. బిందు, తుంపర సేద్యం వాడుకునే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గోపన్నపాలెంకు చెందిన రీజనల్ హార్టీకల్చర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం కేఆర్‌పురం ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీడీ షాజానాయక్ మాట్లాడుతూ డ్రిప్ పద్ధతిలో నీటిని పొదుపు చేయడంతోపాటు కలుపును తగ్గించవచ్చని తెలిపారు. ఈ విధానం రైతులకు ఎంతగానో మేలు చేస్తుందన్నారు. 2017-2018 సంవత్సరంలో జిల్లాలో 45 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయాలని లక్ష్యం పెట్టుకోగా ఇప్పటివరకు 10 వేల 200 హెక్టార్లలో రైతుల రిజిస్ట్రేషన్ పూర్తయినట్లు తెలిపారు. 2016-2017లో కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలోని 1722 గిరిజన రైతులకు 2227 హెక్టార్ల భూమిలో డ్రిప్ ఇరిగేషన్ పథకం మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పీవో హేమ కుమారి, ఏపీఎంఐపీ, ఎంఐడీసీ సత్యనారాయణ, ఆర్‌హెచ్‌టీఏ ప్రిన్సిపాల్ ఎ.కోటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

అధిక రక్తపోటుతో కానిస్టేబుల్ మృతి

పోలవరం : పోలవరంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సున్నం నాగరాజు ఆకస్మికంగా మృతి చెందాడు. పోలవరం మండలం చేగొండపల్లి గ్రామానికి చెందిన సున్నం నాగరాజు స్పెషల్ బ్రాంచ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం అధిక రక్తపోటు రావడంతో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబసభ్యులు ప్రథమ చికిత్స అందించి రాజమండ్రి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఆయన మృతి పట్ల పోలవరం డీఎస్పీ ఏటీవీ రవికుమార్, ఎస్ఐ.శ్రీహరిరావు,సీఐ బాలరాజులతో పాటు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుడు నాగరాజు మరో నాలుగు నెలల్లో పదవీ విరమణ చేయనున్నాడు. మంగళవారం సాయంత్రం ప్రభుత్వ లాంచనాలతో ఆయనకు అంత్యక్రియలునిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ మహేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బాస్కరరావు తది తరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ రికార్డుల పరిశీలన

టి.నర్సాపురం : టి.నర్సాపురం మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన రికార్డులను జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారి కంతేటి శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కేంద్ర బృందం కర్నూలు జిల్లాలో పర్యటించి ఉపాధి హామీ పథకం పనుల రికార్డులను పరిశీలించగా సక్రమంగా నిర్వహించడం లేదని గుర్తించారు. ఈ కారణంగా ఉపాధి హామీ పథకంలో విడుదల చేయాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిలుపుదల చేసిందన్నారు. ఈ నేపథ్యంలో టి.నర్సాపురం మండలంలో ఉపాధి హామీ పనుల రికార్డులు పరిశీలించామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.వేణుగోపాలరెడ్డి, ఏపీవో జాన్ వెల్లస్లీ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారి శ్రీదేవి

వెటర్నరీ పథకంలో పాడిగేదెలు అందజేత

బుట్టాయగూడెం : పశుసంవర్ధక శాఖ నిధులతో కొనుగోలు చేసిన పాడిగే దేలను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. పాడిగేదెల పథకంలో భాగంగా పశు సంవర్ధక శాఖ 45 వేల రూపాయలను ఖర్చు చేస్తుండగా అర్హు లైన లబ్ధిదారులు ఒక్కొక్కరు 15 వేల రూపాయలు చెల్లించాలి. మొత్తం 60 వేల రూపాయలతో హర్యానా జాతికి చెందిన తొలిచూరి పాడిగేదెలను కొనుగోలు చేసి అందజేశారు.

మండలానికి 80 కుట్టు మిషన్లు

కొయ్యలగూడెం : మండలానికి కాపు కార్పొరేషన్ ద్వారా 80 కుట్టు మిషన్లు వచ్చాయని మహిళ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ గంగిరెడ్డి మేఘలాదేవి తెలి పారు. ఇటీవల కాపు మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇచ్చామని, వారందరికీ మిషన్లు వచ్చాయని అన్నారు. మిషన్‌తో పాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్నవారికి రూ.2వేలు ప్రోత్సాహక నగదు కూడా వారి ఎకౌంట్లకు వేయడం జరిగిందన్నారు. మండలానికి వచ్చిన కుట్టు మిషన్లను త్వరలోనే అందరికీ అందజేస్తామని ఆమె తెలిపారు.

కాపులను అడ్డుకున్న పోలీసులు

కొయ్యలగూడెం : చలో ముద్రగడ యాత్రను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. ముద్రగడ స్వగ్రామమైన కిర్లంపూడి వెళ్లడానికి కాపు నాయకులు సమాయత్తమయ్యారు. విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం పోలీసులు కిర్లంపూడి వెళ్లవద్దని కాపు నాయకులను వారించారు. దీంతో కాపు నాయకులు యాత్రను ఆపేశారు. కార్యక్రమంలో శ్రీను, చోడిపిండి సుబ్రహ్మణ్యం, పైడిముక్కల మురళీకృష్ణ, నక్కా బాబీ, జొన్నల బాస్కర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కాపు నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

రేషన్‌లో పంచదార ఇవ్వాలి

పోలవరం : రేషన్ షాపుల్లో ప్రతీ నెల బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు, కిరోసిన్ ఇవ్వాలని పోలవరం మండల విజిలెన్స్ కమిటీ తీర్మానిం చింది. మంగళవారం మధ్యాహ్నం పోలవరం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ముక్కంటి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గతంలో రేషన్ షాపుల ద్వారా అందించినట్లుగానే లబ్ధిదారులకు బియ్యంతో పాటు ప్రతీ నెల కేజీ కందిపప్పు, కేజీ పంచదార, కిరోసిన్ అందించాలన్నారు. సమావేశంలో సీఎస్‌డీటీ సలీమ్, ఎంపీపీ పైలా అరుణకుమారి, టీడీపీ , వైసీపీ, సీపీఎం మండల అధ్యక్షులు పాపోలు రత్తయ్య, సుంకర వెంకటరెడ్డి, జలేపల్లి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో సమావేశమైన మండల విజిలెన్స్ కమిటీ



డాక్టర్ వాయిస్



ఉచితంగా సుగర్ ఇన్సులిన్

డాక్టర్ బంగార్రాజు, పీహెచ్‌సీ, రేలంగి

బీపీ, సుగర్ వ్యాధులతో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. జన్యుపరమైన కారణంగా సుగర్ వ్యాపిస్తుంది.ఆహారపు అలవాట్లు కూడా దీనికి కారణం. సుగర్ వస్తే క్రమం తప్పకుండా ట్యాబ్లెట్లు వాడాలి.. ఎక్కువైతే ఇన్సులిన్ వాడాల్సి ఉంటుంది. ఇదీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అంది స్తున్నాం. సుగర్ ఉంటే ఉదయం ఒక కప్పు రైస్.. సాయంత్రం ఒక కప్పున్నర రైస్ తీసుకోవాలి. సాయంత్రం సమయంలో ఎక్కువగా పుల్కావంటివి తినాలి. వ్యాయామం చేస్తే చాలా మంచిది.

● ఇరగవరం

గ్యాస్ సమాచారం

■ సుబ్బారావు అండ్ కో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 21వ తేదీన గ్యాస్ నమోదు చేసుకున్న వారికి ఈ నెల 30న డెలివరీ ఇస్తారు.. ఫోన్‌: 222144, 222534

■ దుర్గా ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 24,25 తేదీల్లో బుక్ చేసిన వారికి ఈ నెల 30న డెలివరీ ఇస్తారు.ఫోన్ : 224330

■ సందీప్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఈ నెల 23,24 తేదీల్లో గ్యాస్ నమోదు చేసు కున్న వారికి ఈ నెల 30న డెలివరీ ఇస్తారు. ఫోన్ : 229776.

- తణుకు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	అర్జున్ రెడ్డి
నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
మినీ నరేంద్ర	వివేకం
శ్రీచిత్ర	వివిపీ -2
వెంకటేశ్వర	ఆనందో.. బ్రహ్మ
ప్రత్యూష	ఫిదా
ప్రత్యూష మినీ	అర్జున్ రెడ్డి

అత్తిలి :

వెంకట్రామ	వివేకం
కనకదుర్గ	జయ జానకి నాయక



భాష్యం స్కూలులో కవులు, రచయితల వేషధారణలో విద్యార్థులు



ఎస్‌కెఎస్‌డీ కళాశాలలో పండితుడు మైలవరపు శ్రీనివాసరావుకు సన్మానం

తెలుగును..మరవొద్దు..

- ఘనంగా మాతృ భాషా దినోత్సవం - అమ్మ భాషను ఆదరిద్దామని ప్రతిన



బాలుర ఉన్నత పాఠశాలలో గురువులకు సన్మానం

తణుకు : అమ్మభాషను మరిస్తే.. మనకు జన్మనిచ్చిన అమ్మను మరచినట్టేనని ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాలలో మంగళవారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. మాతృభాషా ప్రయోగం సరళమైందని, సులభమైందని, స్పష్టమైన ఉచ్చారణ పలుకుబడి మన తెలుగు భాషకే సొంతమన్నారు. మనం ఏ వృత్తిలో ఉన్నా భాషా జ్ఞానం వదిలి పెట్టకూడదన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు సామాన్యమైన తెలుగు భాషను పరిచయం చేసినందుకు మనందరం రుణపడి ఉందామన్నారు.కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సుబ్బారావు మాట్లాడుతూ మాతృభాషను విద్యార్థులు మరువకూడదన్నారు. ట్రెజరర్ నందిగం సుధాకర్ మాట్లాడుతూ తెలుగు భాషను మనందరం పరిరక్షించుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ గ్రాంధిక భాషలో ఉన్న తెలుగును గిడుగు రామ్మూర్తి పంతులు వ్యవహారిక భాషగా ప్రాచుర్యంలోకి తెచ్చారన్నారు.అనంతరం మైలవరపు శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అరుణ, ఏవో డాక్టర్ జె. చంద్రప్రసాద్,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్స్ డిగ్రీ డాక్టర్ బి.నాగపద్మావతి,డి.కుమార స్వామి, అధ్యాపకులు పి.శివప్రసాద్, ఎస్. సుమ, డాక్టర్ జి.అమృతవల్లి, కేవీ శ్యామలాదేవి, ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏకేటీపీ పాఠశాలలో...

తెలుగు భాషాభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పాటుపడాలని ఏకేటీపీ జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఐ.విజయలక్ష్మి సూచించారు. పాఠశాలలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.టీచర్ వరలక్ష్మి మాట్లాడుతూ తీయనైనా తెలుగును పరిరక్షించుకోవాలన్నారు.

జడ్పీ బాలుర హైస్కూల్‌లో..

మనం తెలుగులో పుట్టి.. తెలుగులో పెరుగు తామని.. అటువంటి తెలుగు భాషను మరవొద్దని ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లిన రామచంద్రరావు సూచించారు. జడ్పీ బాలుర హైస్కూలులో మంగళవారం నిర్వహించిన మాతృ భాషా దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు. తల్లీబిడ్డల అనుబంధం భాషతో పెనవేసుకుంటుందన్నారు.అనంతరం తాడేపల్లి వీరలక్ష్మి,తాడేపల్లి యజ్ఞ సత్యనారాయణ, కె. పార్వతి ,టీవీ సోమయాజులను హెచ్‌ఎం బందెల శ్రీ కాళ హస్తీశ్వరరావు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తాతిన రామబ్రహ్మం, గమిని రాజా, మునిసిపల్ వైస్ ఛైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం,జడ్పీటీసీ ఆత్మకూరి బుల్లి దొరరాజు, న్యాయవాది కిశోర్, భమిడి కమలాదేవి, అక్కిపెద్ది రామ సూర్యనారాయణ,లక్ష్మీకాంతం, ఆళ్ల పాపయ్య, సంజయ్ గాంధీ,ఉదయభాస్కర్,ఉమ,సూర్యనారాయణ పాల్గొన్నారు.



సాయి కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేత

ఇండియన్ కల్చరల్ అసోసియేషన్..

మన తెలుగు భాషను మించిన భాష లేదని ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తాడి నాడ భాస్కరరావు అన్నారు.శ్రీ సాయి జూనియర్, డిగ్రీ కళా శాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ సభలో ఆయన మాట్లాడారు.మనమంతా తెలుగు భాషకు ఊపిరిపోద్దామన్నారు.తెలుగు టీచర్ చదరం వెంకట్రావు మాట్లాడుతూ అమ్మ భాషను మరిచి.. ఇంగ్లీష్ భాషపై మక్కువ చూపవద్దన్నారు."తెలుగు భాష వికాసం మనకర్తవ్యం" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీవీఎన్ అప్పారావు,విద్యా సంస్థల ఛైర్మన్ జి. సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అశ్వని కుమార్, డైరెక్టర్ ఎం. సూరిబాబు, జి.అవినాష్, కె.స్వామినాయుడు పాల్గొన్నారు.

భాష్యం స్కూలులో...

భాష్యం స్కూలులో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎ.శ్రీమన్నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగు కమ్మనైన భాష అన్నారు. విద్యార్థులు గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం,చిలకమర్తి నరసింహం వేషధారణలు వేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.పాండు రంగారావు, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ వి.అన్నపూర్ణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రూట్స్ స్కూలులో...

రూట్స్ స్కూల్ ఆఫ్ ఎసెన్షియల్ ఫ్యాకల్టీస్‌లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ ఎల్‌కె త్రిపాఠి తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు బీఎల్ శర్మ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.ఇంగ్లీష్..ఇంగ్లీష్ అంటూ తెలుగు భాషను మర్చిపోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ బి.విద్యాకాంత్, ఎన్.సుధాకర్‌వర్మ,ఉపాధ్యాయులు కె. శారద, పి.రామలక్ష్మి, వి.జగదీశ్వరి, ఐ.మణి,శ్రీదేవి పాల్గొన్నారు.

మురుగునీటి శుద్ధికి బృహత్తర పథకం : ఛైర్మన్



పట్టణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

తణుకు : పట్టణంలో మురుగునీటి శుద్ధి చేసి బయటకు పంపించే బృహత్త పథకానికి శ్రీకారం చుడుతున్నామని ఛైర్మన్ పరిమి వెంకన్న బాబు తెలిపారు. దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలపై ఇరిగేషన్, పొల్యూషన్, రెవెన్యూ అధికారులు మండపాక గ్రామం వద్ద మడుగును మంగళవారం పరిశీలించారు. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో మురుగునీటిని ఎక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్లాలి..ఎక్కడ పైపు లైన్లు ఏర్పాటు చేయాలనే దానిపై పరిశీలిస్తున్నామని తెలిపారు. మురుగు డ్రెయిన్ వద్ద సుమారు 2 ఎకరాల వరకు పంపింగ్ చేయడానికి వీలుగా అవసరం ఉంటుందన్నారు. ఈ పథకానికి మునిసిపల్ పాలక వర్గం నిర్ణయం మేరకు నాన్ అమృత్ పథకంలో రూ. 12.58 కోట్లు మంజూరైనట్టు తెలిపారు. కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు పూర్తి వివరాలను అందించి తుది నివేదిక తయారుచేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.సాంబ శివరావు,ఇరిగేషన్ ఈఈ జి.శ్రీనివాస్, డీఈ ఎం. రాంబాబు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ ఎస్.వెంకటేశ్వర్లు, మునిసిపల్ ఏఈ ఈశ్వరరెడ్డి, డీఈ చంద్రశేఖర్, టీపీఎస్ వెంకయ్య, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వెంకటకృష్ణ పాల్గొన్నారు.



ఉపాధి రుణాలను యువత సద్వినియోగించుకోవాలి : ఎంపీడీవో విజయలక్ష్మి

ఇరగవరం : నిరుద్యోగ యువతకు ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి రుణాలను సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా ఆంధ్రాబ్యాంక్ పెనుగొండ బ్రాంచి పరిధిలోని కాకిలేరు, కంతేరు గ్రామాలకు చెందిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓసీ 21 మందికి గాను 91, బీసీ 17 మందికి గాను 21, ఎస్సీ 13 మందికి గాను 25 మంది, ఎస్టీ ఒకటి గాను ఒకరు మొత్తం 52 యూనిట్ల నిర్వహణకు ఇంటర్వ్యూలను నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. వంక సోమచంద్రరావు, పెనుగొండ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆర్‌టీసీ సమాచారం

- విశాఖపట్టణం వెళ్లే సూపర్ లగ్జరీ - 9.15, 9.30 గంటలకు.
- తణుకు -బిహెచ్‌ఈఎల్ వెళ్లే సూపర్‌లగ్జరీ -రాత్రి 8.30, అదే విధంగా 9.00
- బిహెచ్‌ఈఎల్ వెళ్లే ఇంద్ర ఏసీ రాత్రి. 11.15
- తణుకు -విశాఖపట్టణం (సూపర్‌లగ్జరీ) ఉ.9.30
- తణుకు -బిహెచ్‌ఈఎల్ గరుడ ఏసీ రా. 9.50
- తణుకు -సింధనూరు వెళ్లే సూపర్ లగ్జరీ మధ్యాహ్నం 12.15
- తణుకు -తిరుపతి సూపర్ లగ్జరీ రాత్రి 6.45 గంటలకు


వైద్యుడు బంగార్రాజును అడిగి వివరాలు తెలుసుకుంటున్న డీఎంఅండ్‌హెచ్‌వో కోటీశ్వరి

స్పందించిన జిల్లా అధికారులు

మీ కోసం ఫిర్యాదులతో గ్రామాల్లో పర్యటన

ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'మీకోసం' కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు సమర్థవంతంగా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. మీకోసంలో ఫిర్యాదులు చేసిన సమస్యలపై అధికారులు స్పందించారు. మంగళవారం ఈ మేరకు జిల్లా అధికారులైన డీఎంహెచ్‌వో కోటీశ్వరి రేలంగి గ్రామంలోను, మత్స్యశాఖ జేడీ అంజలి అత్తిలిలోను పర్యటించారు.

- ఇరగవరం/అత్తిలి


అత్తిలిలో మురుగు నీరు కలుషితమైన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ అంజలి

రేలంగిలో డీఎంహెచ్‌వో తనిఖీలు

ఇరగవరం : రేలంగి గ్రామంలో మంగళవారం జిల్లా వైద్యాధికారిణి డీఎంహెచ్‌వో కోటేశ్వరి తనిఖీలు నిర్వహించారు. గ్రామ శివారులో పీలా శ్రీనివాసరావు అనే వ్యక్తి కోళ్ల ఫారం ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందిగా ఉందని కె.సముద్రపు గట్టుకు చెందిన కొంతమంది 'మీకోసం'లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కోళ్ల ఫారం ప్రదేశాన్ని ఆమె పరిశీలించి రోడ్డుకు ఎంత దూరంలో, జనావాసాలకు ఎంత దూరంలో ఉందనే దానిపై వివరాలు నమోదు చేసుకున్నారు. ఫిర్యాదుదారులతో పాటు కోళ్లఫారం యజమానితో మాట్లాడారు. అనంతరం రేలంగి పీహెచ్‌సీకి విచ్చేసి ఓపీని పరిశీలించారు. వైద్యుడు బంగార్రాజును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న ముగ్గురు గర్భిణులతో మాట్లాడి, ప్రసూతి వార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ సూర్యనారాయణమూర్తి, సెక్రటరీ శ్రీరామ్మూర్తి, అత్తిలి సెక్రటరీ ఏకే రామయ్య, రేలంగి పీహెచ్‌సీ వైద్యులు కె. బంగార్రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అత్తిలిలో మత్స్యశాఖ జేడీ పరిశీలన

అత్తిలి : ఆక్వా సాగు నుంచి వచ్చే మురుగునీరు తాగునీరులో కలుషితం కాకుండా చర్యలు తీసుకున్నట్టు మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్.అంజలి తెలిపారు. అత్తిలి శివారు పాలి రోడ్డులో ఉన్న రొయ్యల చెరువు నుంచి వచ్చే మురుగునీరు తక్కెళ్లమ్మ ఆలయం వద్ద ఉన్న వెలగల రామకృష్ణారెడ్డి, మల్లిడి శ్రీరామారెడ్డి, వెలగల వెంకటరెడ్డికి చెందిన చెరువుల్లోని మురుగునీరు తమ పంట చేలకు వెళ్లడం వల్ల నష్టం వాటిల్లుతుందని అత్తిలికి చెందిన నల్లా అశోక్‌కుమార్ కలెక్టరేట్‌లో 'మీకోసం'లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు మత్స్యశాఖ జేడీ అంజలి, డ్రెయినేజీ నీటిపారుదల శాఖ, రెవెన్యూ అధికారులు కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫిర్యాదుదారులతోపాటు స్థానిక రైతులతో మాట్లాడారు. రొయ్యల చెరువు నుంచి వచ్చే మురుగునీరును పరిశీలించి డ్రెయినేజీ ఇరిగేషన్ అధికారులుకు తాగునీరు కలుషితం కాకుండా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డ్రెయినేజీ డీఈ రఘునాథ్, సుజాత, తహసీల్దార్ కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.


దువ్వలో వినాయకుడి విగ్రహం ఊరేగింపు


తూర్పువిప్పర్రులో గణనాథుడి ఊరేగింపు

ఘనంగా గణనాథుల నిమజ్జనాలు

తణుకు : వినాయకచవితి మహోత్సవాలను పురస్కరించుకుని పట్టణ, మండలంలోని వినాయక విగ్రహాలను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దువ్వ, వేల్పూరు, కొమరవరం, వీరభద్రపురం తదితర గ్రామాల్లో వినాయకుల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. బుట్టబొమ్మలు, కోయ డ్యాన్సులు, గరగనృత్యాలు నడుమ విగ్రహాలను నిమజ్జనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

ఇరగవరం మండలంలో...

ఇరగవరం : వినాయచవతి మహోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని తూర్పువిప్పర్రు, పేకేరు, అయితంపూడి, ఏలేటిపాడు, కాకిలేరు, అర్జునుడుపాలెం పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఊరేగించి నిమజ్జనం చేశారు. ఊరేగింపులో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తెగుళ్లు ఆశిస్తే.. పంట పొలాలను ఆరగట్టాలి

◆ ఏవో రాజేంద్రప్రసాద్ ◆ కె. కుముదవల్లి, ఆర్.ఖండ్రిగ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ఇరగవరం : పంట పొలాల్లో తెగుళ్లను గమనించిన వెంటనే చేలో నీటిని బయటకు పూర్తిగా తీసివేసి నేల నెరలు వచ్చేటట్టుగా ఆరగట్టాలని వ్యవసాయాధికారి కె. రాజేంద్రప్రసాద్ అన్నారు. మంగళవారం కె. కుముదవల్లి, ఆర్‌ఖండ్రిగ గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలిడా మైసిన్, బినోమిల్, టుబుకొనజోల్ 20 మిల్లీ లీటర్లు చొప్పున ఆకు ఎండు తెగులుకు కొసైడ్ అనే మందును కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ మందులతో పాటు నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. పొటాష్ ఎరువును ఎకరానికి 40 కేజీలు చొప్పున 2 దఫాలుగా వేసుకోవాలన్నారు. కార్యక్రమానికి అధికసంఖ్యలో రైతులు ఎంపీఈవోలు బి. ధనరాజ్, ఎంపీటీసీ కాకరపర్తి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.


రైతులకు సూచనలు చేస్తున్న ఏవో రాజేంద్రప్రసాద్


వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు వారి కుటుంబ సభ్యులు

'రవీంద్ర భారతి'లో

గ్రాండ్ పేరెంట్స్‌డే

తణుకు : పెద్దలు వారి అమూల్యమైన సలహాలను పిల్లలకు చెబుతూ ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యంను వివరించాలని ప్రిన్సిపాల్ లక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక నెల్లూరు వారి రవీంద్రభారతి స్కూల్లో ఘనంగా 'గ్రాండ్ ఫేరెంట్స్ డే'ని నిర్వహించారు. విద్యార్థుల తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలతో పాఠశాలకు విచ్చేశారు. పిల్లలు వేసిన నాటికలు, పాడిన పాటలు పెద్దలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జడ్‌ఐ శ్రీనివాసరావు, డీన్ సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

రేపు మండల పరిషత్ సమావేశం

అత్తిలి : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ కేతా సత్యనారాయణ అధ్యక్షతన అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో ఆర్. విజయరాజు తెలిపారు. గురువారం మధ్యాహ్నం నుంచి జరిగే సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి

టీకాలు వేయించాలి

అత్తిలి: పశుపోషకులు తప్పనిసరిగా పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని పశువైద్యాధికారి శంకరభావన్నారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుమ్మంపాడు, పాలూరులో వ్యాధి నిరోధక టీకాలు వేశామన్నారు. బుధవారం కేఎస్‌గట్టు గ్రామాల్లో వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగించుకోవాలన్నారు.

యువత యూనిట్లు నెలకొల్పాలి

అత్తిలి : స్వయం ఉపాధి సోపానం రుణాలు పొందుతున్న యువత తప్పనిసరిగా యూనిట్లు నెలకొల్పాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. మంగళవారం అత్తిలి మండల పరిషత్ కార్యాలయంలో గుమ్మంపాడు బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వరిగేడు, గుమ్మంపాడు గ్రామాల నుంచి లబ్ధిదారులు హాజరయ్యారు. ఎస్సీ కార్పొరేషన్ 18, బీసీ 18, కాపు 58 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేడపాటి కృష్ణకుమారి, ఎంపీటీసీ చాంబర్ జిల్లా అధ్యక్షుడు దిరిశాల భీమరాజు, ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు 'స్ఫూర్తి' చేయూత

తణుకు అర్బన్: పట్టణంలోని మూడో వార్డులో నివశిస్తున్న మోతుపల్లి శ్రీనివాసుకు కరుణ, దివ్య అను ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఇరువురు పుట్టుకతో దివ్యాంగులు. ఇరువురికి వైద్య నిమిత్తం స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ సేవా సభ్యులు రూ. 10 వేలను శ్రీనివాసు దంపతులకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పైబోయిన ఏసుబాబు, దేవరపల్లి రత్నరాజు, జొన్నల నాగేశ్వరరావు, రెల్లు ఠాగూర్, జొన్నల దనరాజు పాల్గొన్నారు.



ఉద్యోగి స్వరం



వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పీవీఆర్.ప్రవీణ్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యుడు

ప్రస్తుతం వర్షాకాలం ప్రజలు సీజనల్ వ్యాధులకు అప్రమత్తంగా ఉండాలి. ఎక్కడా వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ఈగలు వాలిన ఆహారం తీసుకోరాదు. ఆహారంపై ఈగలు వాలకుండా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు వాతావరణ మార్పు వల్ల డయేరియా సోకే ప్రమాదం ఉంది. దీనిపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి. ప్రతీ శనివారం ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా డ్రై శనివారం పాటించాలి.

● తాడేపల్లిగూడెం రూరల్

విద్యార్థులు క్రీడల్లోను రాణించాలి

తాడేపల్లిగూడెం టౌన్ : చదువులోను, క్రీడల్లోను నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ పేరిట దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవాన్ని స్థానిక కోడే వెంటకరావు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మాట్లాడుతూ విద్యతోనే ప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేసేవిధంగా విద్యార్థులు అటు చదువులోను, మరో పక్క క్రీడల్లోను ప్రతిభతో ముందుకు సాగాలన్నారు. వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పాటించడంతోపాటు క్రీడా రంగంలోను రాణించాలని కోరారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న తణుకు సబ్ జైల్ సూపరింటెండెంట్ బీవై.నాయుడు మాట్లాడుతూ చదువులో, క్రీడల్లో నైపుణ్యాలను సాధించిన విద్యార్థులు తమలోని నైపుణ్యాలను వెలికితీయగలిగితే స్పోర్ట్సు కోటాలో అత్యున్నత శిఖరాలు అందుకోగలరని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలో విద్యను ముగించుకుని ఉన్నత చదువు చదివి, తణుకు సబ్ జైలు సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న బీవై.నాయుడును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పల్లి విక్రమ్, పీఈటీ చింతకాయల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సబ్ జైలు సూపరింటెండెంట్ నాయుడును సన్మానిస్తున్న బొలిశెట్టి



విద్యార్థులకు ట్యాబులు అందజేస్తున్న మంత్రి మాణిక్యాలరావు

ప్రతిభా అవార్డులు అందజేత

తాడేపల్లిగూడెం టౌన్ : విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభా అవార్డులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ట్యాబ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించడమే కాకుండా ఐఐఈ, ఎన్‌ఐటీ వంటి ప్రతిష్ఠాకరమైన కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో రాణించి, ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.



రామారావుపేటలో..



కొండయ్య చెరువ వద్ద..



నందిబొమ్మ సెంటర్‌లో..



శేషమహల్ ఎదుట...



తాళ్ళముదునూరుపాడులో

కనుల పండువగా చవితి వేడుకలు

తాడేపల్లిగూడెం టౌన్ : పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఆయా కమిటీల ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమలకు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం పూజా కార్యక్రమం, ప్రసాద వినియోగం, సాయంత్రం నుంచి పలు పందిళ్ల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 29వ వార్డు గణేష్ యూత్ ఆధ్వర్యంలో 15వ వార్షిక వేడుకలు, కొండయ్యచెరువు ప్రాంతంలో ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో వర సిద్ధి వినాయకుడికి, మసీదు సెంటర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక మసీదు వద్ద వరసిద్ధి వినాయకుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలుసులమ్మ గుడి సమీపంలో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మూడో వార్షిక ఉత్సవాలు, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఫ్రెండ్స్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో, ప్రకాశం మునిసిపల్ మార్కెట్ వద్ద టాక్సీ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, 21వ వార్డు కొబ్బరితోట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఐదో వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మానంద రెడ్డి మార్కెట్ వద్దనున్న లక్ష్మీ గణపతి ఆలయం వద్ద 41వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నారు. వీటితోపాటు గణేష్‌నగర్ లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి దాత ఒకరు రూ.40 వేలు విరాళం అందించారు. సాలిపేట వరసిద్ధి వినాయకుడికి మూడో వార్షిక వేడుకలు, 14వ వార్డు విఘ్నేశ్వర రామాలయం వద్ద చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. 17వ వార్డు విశ్వదుర్గేశ్వరి ఆలయం ఆవరణలో గణేష చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

భక్తాంజనేయుడికి
నాగవల్లీ దళాలతో పూజలు

తాడేపల్లిగూడెం టౌన్ : శ్రీకృష్ణయోగ ధ్యాన మందిర క్షేత్రపాలకుడైన భక్తాంజనేయస్వామికి మంగళవారం ఉదయం సింధూర సహిత నాగవల్లి దళాలతో సహస్రనామ పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు సామూహిక హనుమాన్‌చాలీసా పారాయణం నిర్వహించారు. ధ్యానమందిర రూపకర్త పోడూరి కృష్ణవేణుమాతాజీ శిష్యులు సాయంత్రం నుంచి సత్సంఘ్ కార్యక్రమాలు నిర్వహించి సామూహిక ధ్యానం చేశారు. ఈ కార్యక్రమాలకు మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు ఆధ్వర్యం వహించారు. భక్తులు శీతాళం శ్రీనివాస్, ఉమాగణపతి స్వామికి పుష్పమాలలు సమర్పించారు. సామూహిక పారాయణ కార్యక్రమంలో కె.వెంకటరమణ, వై.రాజేశ్వరీ, ఎన్.రాధావల్లరి, పసుమర్తి సుగుణవతి, బొబ్బిలి లక్ష్మీ, యలమర్తి రామలక్ష్మయ్య, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

మాతృ భాషను కాపాడుకోవడం మన విధి

తాడేపల్లిగూడెం టౌన్ : పద్యం, గేయం, కవిత, సామెతలు, తదితర అనేక ప్రక్రియలు తెలుగు భాషకు సొంతమని, అటువంటి మన మాతృ భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని భాష్యం లిటిల్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.రాజ్యలక్ష్మి అన్నారు. స్థానిక భాష్యం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. భాష్యం ప్రిన్సిపాల్ ఎన్.రమేష్ బాబు మాట్లాడుతూ తెలుగు భాష తల్లివంటిదని, అమ్మలోని మాధుర్యం, కమ్మదనం, తెలుగు భాషలో నిండుగా ఉన్నాయని పేర్కొన్నారు. శతాబ్దకాలం వరకు గ్రాంధిక భాషలో కొనసాగిన తెలుగు భాషను వ్యవహారిక భాషగా రూపాంతరం చెందేలా గిడుగు రామమూర్తి చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్యాలు, నీతి కథలపై పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగు ప్రతిభా పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా మూడో ర్యాంక్ సాధించిన ఎ.శ్యామలకు జ్ఞాపికను అందజేశారు. భాష్యం అధినేత రామకృష్ణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

రవీంద్ర భారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

తాడేపల్లిగూడెం టౌన్ : జూబ్లీ రోడ్డులోని రవీంద్ర భారతి పాఠశాలలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కవితాజ్యోతి మాట్లాడుతూ పిల్లల పెంపకంలో ముఖ్య పాత్ర వహించేది కేవలం తాతయ్యలు, నానమ్మలే అన్నారు. ఈ సందర్భంగా పిల్లాల ఆటపాటలు, గీతాలాపనలు, నృత్యాలు నిర్వహించారు. పెద్దలు వారి అనుభవాలను పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కోసం నివేదిక ఇవ్వండి

డీవైఈవో నాగేశ్వరరావుకు మంత్రి మాణిక్యాలరావు ఆదేశం

తాడేపల్లిగూడెం టౌన్ : నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించే విధంగా తరగతి గదుల నిర్మాణం, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు, మరుగుదొడ్ల ఏర్పాటు, డ్యూయెల్ డెస్కుల ఏర్పాటుకు విద్యాధికారులు నివేదిక ఇవ్వాలని డీవైఈవో కామర్సు నాగేశ్వరరావును దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆదేశించారు. కిచెన్‌షెడ్లు ఏర్పాటుకు స్థలాలులేని పంచాయతీల్లో చర్యలు చేపట్టాలని అన్నారు, స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖాధికార్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మంగళవారం మాట్లాడారు. జవహర్ బాల ఆరోగ్య కేంద్ర పథకంలో విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేశారని, చైల్డ్ ఇన్ఫో ద్వారా విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా లింకప్ చేసినట్టయితే వారికి కోడ్ ద్వారా భవిష్యత్‌లో వారికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఈ నెల 30, 31 తేదీల్లో అమరావతిలో నిర్వహించన్ను కెబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్టు మంత్రి వివరించారు.

సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం..

సెప్టెంబర్ 5వ తేదీన గురు పూజోత్సవ కార్యక్రమాన్ని స్థానిక మాగంటి సీతారామదాసు కల్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్టు మంత్రి మాణిక్యాలరావు పేర్కొన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెంటపాడు ఎంఈవో శ్రీనివాస్, గూడెం ఎంఈవో హనుమ, పెంటపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శిరిమామిళ్ల పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

హమాలీల కోసం సమగ్ర చట్టం చేయాలి

తాడేపల్లిగూడెం అర్బన్ : హమాలీల కోసం సమగ్ర చట్టం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు చింతకాయల బాబూరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న విజయవాడలో సమావేశం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వపరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు చిర్ల పుల్లారెడ్డి, వి.సత్యనారాయణ, కె.కోదండరామిరెడ్డి, చిటికెన రాము, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానాల విద్యుదీకరణకు కృషి చేస్తా

మంత్రి మాణిక్యాలరావు

విద్యుత్ శాఖాధికారులతో సమీక్ష

తాడేపల్లిగూడెం అర్బన్ : శ్మశానాల విద్యుదీకరణకు ప్రభుత్వపరంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కోరనున్నట్టు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. గూడెంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఏపీఈపీడీసీఎల్ అధికారులతో మంత్రి సమీక్షించారు. శ్మశానాలకు విద్యుదీకరణ నిధుల కేటాయింపుపై మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రితో చర్చిస్తానన్నారు. గృహవిద్యుత్‌తో పాటు ఆక్వా, పారిశ్రామిక రంగాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. పెంటపాడు, కె.పెంటపాడు ప్రాంతాల్లో ఆక్వా చెరువులు విస్తరిస్తున్నాయని, విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

తాడేపల్లిగూడెం మండలంలోని మెట్ట గ్రామాల్లో తాగునీటికి బోర్లపైనే అధికంగా ఆధారపడి ఉన్నారని మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. మండలంలో నీటి సరఫరాకు అంతరాయం కలగకుండా అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో డీఈ జనార్దనరావు, ఏడీఈలు సతీష్‌కుమార్, యూసఫ్, ఏఈలు అప్పారావు, సురేష్, రమేష్, పాల్, తదితరులు పాల్గొన్నారు.

ఈనాం భూముల సమస్య పరిష్కారానికి హామీ..

పెంటపాడు : దీర్ఘకాలికంగా పెంటపాడు, ఉమామహేశ్వరం గ్రామాల్లో ఉన్న ఈనాం భూముల సమస్యను రెండు నెలల్లో పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేస్తానని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. మంగళవారం పెంటపాడు, ఉమామహేశ్వరం గ్రామాల్లో ఈనాం భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న రైతులతో మంత్రి ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అధ్యక్షత వహించగా డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ చిరకాలంగా ఉన్న ఈనాం భూమల సమస్య మంత్రి చొరవతో కొలిక్కి వచ్చిందని కొనియాడారు. మంత్రి మాట్లాడుతూ సమస్యను పలుమార్లు సెక్రటేరియట్ చీఫ్ సెక్రటరీ దృష్టికి, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్ళి రైతుల ఇబ్బందులను వివరించామన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్రరైతు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు నల్లమిల్లి వీరరాఘవరెడ్డి, ఉపసర్పంచ్ నల్లమిల్లి చినగోపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

రహదారుల ఆకస్మిక తనిఖీ

తాడేపల్లిగూడెం అర్బన్ : కోట్లాది రూపాయలతో వేసిన రోడ్లను పరిరక్షించాల్సిన బాధ్యత ఆర్‌అండ్‌బీ అధికారులపై ఉన్నదని మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ రోడ్లను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఈ నిర్మల, మునిసిపల్ కమిషనర్ నిమ్మగడ్డ బాలాజీతో రోడ్ల పరిస్థితిపై సమీక్షించారు. రెండో ఫ్లైఓవర్‌పై రంధ్రాలు పడడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మరమ్మతులు తక్షణమే చేయాలన్నారు. పోలీస్‌ఐల్యాండ్ వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డు శిథిలావస్థకు చేరిందని దీనిని కూడా మరమ్మతులు చేయాలన్నారు. సెకండ్ ఆర్‌వోబి కింద గ్రీనరీని ఏర్పాటు చేయాలని సూచించారు. మునిసిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న బ్రిడ్జి కింద ఆక్రమించుకుని షాపులు నిర్మించారని మంత్రి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. తక్షణమే ఆక్రమణలు తొలగించాలని కమిషనర్‌ను ఆదేశించారు. గతంలోనే ఈవిషయంపై సమీక్షించినా ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆమెను ప్రశ్నించారు. తక్షణమే ఖాళీ చేయించి ఆ ప్రాంతాన్ని ఆటో స్టాండ్‌కు అప్పగించాలని మంత్రి సూచించారు. అనంతరం అధికారులతో కలిసి బలుసులమ్మను దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు, రామ్‌ప్రసాద్, మునిసిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

గీతామందిరం పునర్నిర్మాణ పనులు పరిశీలన

పెంటపాడు : పెంటపాడు ఇరిగేషన్ కార్యాలయం వద్ద ఉన్న పురాతనగీతామందిరం పునర్నిర్మాణ పనులను మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్ దాసరి అప్పన్న మాట్లాడుతూ సుమారు వందేళ్ల క్రితం ఈ భవనం నిర్మించారని భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. పురాతన గోడలు కావడంతో ఎప్పుడైన భవనం పడిపోయే ప్రమాదం ఉందని, భవనాన్ని పూర్తిగా పడగొట్టి నూతన భవనం నిర్మించాలని కోరారు. దీనికి మంత్రి స్పందిస్తూ భవనం పూర్తిగా పడగొట్టి నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


గీతా మందిరాన్ని పరిశీలిస్తున్న మంత్రి మాణిక్యాలరావు


అన్న సమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

మాధవరంలో భారీ అన్నసమారాధన

మాధవరం (తాడేపల్లిగూడెం రూరల్) : అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని ఎంపీపీ గన్నమని దొరబాబు అన్నారు. మండలంలోని మాధవరంలో తులసికోట సెంటర్ వద్ద గణపతి ఉత్సవాల్లో భాగంగా లక్కాకుల రంజిత్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా విచ్చేసి స్వామి వారి ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాలం కృష్ణ, పసల కొండయ్య, తమ్మిశెట్టి సుబ్బారావు, నీటి సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి గంగరాజు, రఫ్ శ్రీను, గణపతి తదితరులు పాల్గొన్నారు. తాళ్లపాలెం వద్ద గణపతి ఉత్సవాల సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు.

మాతృ భాషను పరిరక్షించుకోవాలి

పెంటపాడు :మాతృభాషను పరిరక్షించుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్యాంబాబు అన్నారు. మంగళవారం పెంటపాడు కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకటరామూర్తి పంతులు, హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల తెలుగు అధ్యాపకులు పి.వి.జగజ్జీవన్‌రామ్ మాట్లాడుతూ తెలుగు భాషను గ్రాంధిక భాషల ఛాయల నుంచి వ్యవహారిక భాషగా తీర్చిదిద్దడంలో గిడుగు రామ్మూర్తి పంతులు కృషి శ్లాఘనీయమని కొనియాడారు.

నంద్యాల విజయంపై టీడీపీ నేతల హర్షం

పెంటపాడు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాలలో టీడీపీ భారీ మెజార్టీతో గెలిచేలా చేశాయని ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి అన్నారు. మౌంజీపాడులో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెక్కలపూడి శ్రీరామచంద్రమూర్తి, పెంటపాడులో టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు చీకటిమిల్లి మంగరాజు, జిల్లా నాయకులు మిద్దే రత్నంరాజు, పోలిమాటి మురళీ నంద్యాలలో టీడీపీ విజయంపై హర్షం వక్తం చేశారు.

● పోస్టాఫీస్‌లో ఆధార్ కేంద్రం

తాడేపల్లిగూడెం అర్బన్ : పోస్టల్ శాఖ అందిస్తున్న సేవలను ఖాతాదారులతో పాటు ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని తాడేపల్లిగూడెం సూపరింటెండెంట్ ఎస్ఎండీ బాషా కోరారు. స్థానిక కార్యాలయంలో ఆధార్ కార్డు, మార్పులు, చేర్పులు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాన్ని బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు సేవలు అందించడంతో పాటు సామాజిక సేవలో భాగంగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.

● కృష్ణాయపాలెంలో స్వాభిమాన్ తనిఖీ

తాడేపల్లిగూడెం రూరల్ : స్వచ్ఛభారత్ నిర్వహణ అమలు బాగుందని పెంటపాడు ఎంపీడీవో, స్వాబీమాన్ తనిఖీ బృంద నాయకుడు జీవికే.మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణాయపాలెంలో స్వాభిమాన్ తనిఖీ నిర్వహించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ కార్యాలయాల పారిశుధ్యం, గ్రామ పారిశుధ్య పరిస్థితులపై సర్వే నిర్వహించారు. పెంటపాడు ఈవోఆర్డీ రమణ పెదతాడేపల్లిలో తనిఖీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పాల్గొన్నారు.

● అయ్యప్ప సేవా సమితి కార్యదర్శిగా 'గ్రంధి'

తాడేపల్లిగూడెం రూరల్ : పడాల అయ్యప్ప సేవాసమితి ప్రధాన కార్యదర్శిగా వాసవి ఇంజనీరింగ్ కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు గ్రంధి సత్యనారాయణను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక పడాల అయ్యప్ప ఆలయ సముదాయంలో అధ్యక్షుడు చెరుకువాడ బంగార్రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికవగా, సభ్యులు అభినందించారు.

● ప్రధానోపాధ్యాయులకు ఆన్‌లైన్‌పై అవగాహన

తాడేపల్లిగూడెం రూరల్ : విద్యా వ్యవస్థలో అన్ని ఆన్‌లైన్ ద్వారా చేయాలని ఎంఈవో వి.హనుమ అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండలంలోని ఎంపీపీ, ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆన్‌లైన్‌పై అవగాహన కల్పించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని, ఉపాధ్యాయుల బయోహాజరు వేయాలని, మధ్యాహ్న భోజన పథకం వివరాలు ఆన్‌లైన్ చేయాలని వివరించారు.

● వంద మందికి వైద్య పరీక్షలు

నీలాద్రిపురం (తాడేపల్లిగూడెం రూరల్) : నీలాద్రిపురం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ గన్నమని దొరబాబు ప్రారంభించారు. ఆర్థో, గైనకాలజీ, న్యూరో, జనరల్ తదితర విభాగాల్లో వంద మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.

● క్రీడలకు సమయం కేటాయించాలి

తాడేపల్లిగూడెం రూరల్ : ప్రతీ ఒక్కరూ క్రీడలకు తగిన సమయం కేటాయించాలని అప్పుడే ఆ వ్యక్తి సంపూర్ణుడవుతాడని అంతర్జాతీయ అథ్లెట్ పి.సుదర్శనం పేర్కొన్నారు. పెదతాడేపల్లి బెస్ట్ బీఈడీ కళాశాలలో నిర్వహించిన ధ్యాన్‌చంద్ జయంతి, తెలుగు భాషా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ క్రీడా జీవితాన్ని విద్యార్థులకు వివరించారు.

తెలుగు భాషా దినోత్సవం

తాడేపల్లిగూడెం టౌన్ : తెలుగు భాషలో తియ్యదనం, సౌందర్యం మరే ఏ భాషలో లేవని విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అనుమోలు వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు స్నేహస్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ అధికారి కెవి.గణపతిరావు నిర్వహణలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం ఏఎస్‌ఆర్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు గిడుగు రాంమూర్తి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఎంఈవో అవార్డు గ్రహీత రామరాజు, ఉపాధ్యాయులు తెలుగు భాష సౌందర్యంపై మాట్లాడారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పద్య పఠనం చేసిన విజేతలకు బహుమతులు అందించారు.

గణనాథుడికి పూజలు

తాడేపల్లిగూడెం రూరల్ : హౌసింగ్ బోర్డు కాలనీలో కార్యదర్శి రాయపాటి వీరబ్రహ్మం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ పీతల చంద్రశేఖర్, వనజ, పిచ్చికల అలివేణు దంపతులు పాల్గొన్నారు.

కోరుమిల్లి యువసేన దాతృత్వం

పెంటపాడు : ఆపదలో ఉన్న వారికి తమ వంతు సేవ చేస్తున్నారు కోరుమిల్లి గ్రామానికి చెందిన కోరుమిల్లి యువసేన సభ్యులు. కోరుమిల్లికి చెందిన అత్తిలి రామలక్ష్మి అనే మహిళలకు వైరల్ జ్వరం సోకి ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో యువసేన సభ్యుడు మార్లపూడి కిషోర్ రక్తదానం చేశారు. కిషోర్‌ను పలువురు అభినందించారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	అన్నాబెల్లీ
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	ఆనందో బ్రహ్మ
వెంకట్రామా	అర్జున్‌రెడ్డి
శ్రీపద్మజ	నక్షత్రం



డాక్టర్ సలహా



తరచూ జ్వరం వస్తుంటే వైద్యుని సంప్రదించాలి

డా. గౌతమి, ఉండి పీహెచ్‌సీ వైద్యాధికారిణి

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అన్ని మందులు అందుబాటులో వున్నాయి. ప్రధానంగా కుక్కకాటుకు ఏఆర్‌వి, పాముకాటుకు ఏయస్‌వీ వంటి ఇంజక్షన్లు అందుబాటులో వున్నాయి. మూడు రోజులకు మించి చలి, జ్వరం తగ్గుతూ వస్తూవుంటే త ప్పనిసరిగా వైద్యుల సలహాతో టైఫాయిడ్, మలేరియాకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రతి వ్యక్తి రోజుకు 5 నుంచి 6 లీటర్లు నీటిని తాగాలి. మంచినీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

● ఉండి

గణపతికి లక్ష గరిక పూజ

కాళ్ళ: జక్కరంలో వినాయక చవితి సందర్భంగా విజయ గణపతికి మంగళవారం అభిషేకాలు, లక్ష గరికపూజ ఆలయ అర్చకులు ఆదుర్తి అక్కిరాజు శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. 30న స్వామి వారికి అభిషేకాలతో పాటు ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న అఖండ అన్నసమారాధన నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

హలో... ఆంధ్రజ్యోతి


మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	అర్జున్ రెడ్డి
వెంకటలక్ష్మి	ఆనందోబ్రహ్మ
సంగీత	వి.ఐ.పి
శ్రీవెంకట గంగారత్నం	ఫిదా



పాఠశాల చుట్టూ నీరు

దారేదీ..?

జల దిగ్బంధంలో
తిమ్మరాజు ఎస్‌సి కాలనీ
వాననీటిలో కలసిన మురుగునీరు
కాలనీవాసుల నరకయాతన

ఆకివీడు రూరల్: ఎక్కడ చూసినా నీరే, వీధులన్నీ నీట మునిగాయి. ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు బయటకు వెళ్ళే మార్గం లేక మండలంలోని తిమ్మరాజు ఎస్‌సీ కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్నామని వాపోతున్నారు. మురుగునీరు వర్షపు నీటిలో కలిసి వీధుల నిండిపోయాయని ఆ నీటిలో తిరగాలంటే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో నుంచి అడుగు బయటకు పెట్టాలంటే భయం, చిన్న పిల్లలను బయటకు రాకుండా కాపలా కాయడానికి భయం వేస్తోందని వారంటున్నారు. ఎంపీపీ పాఠశాల, పక్కనే ఉన్న అంగన్‌వాడీ భవనం చుట్టూ నీరు చేరి ఆ నీటిలోనే పిల్లలు చదువుకోవడానికి వెళుతున్నారని ఆందోళన చెందుతున్నారు. వర్షపు నీరు బయటకు వెళ్ళే తూరలు అన్ని పూడుకు పోయాయని వారంటున్నారు. పంచాయతీ పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని, తమది ఎస్‌సీ కాలనీ కావడంతో తమ పరిస్థితి దారుణంగా ఉందని వాపోతున్నారు. సీసీ రహదారులు నిర్మించాల్సి ఉన్నా నిర్మించడం లేదని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



నీట నానుతున్న అంగన్‌వాడీ కేంద్ర భవనం





తిమ్మరాజు కాలనీలోని వీధులలో నిలిచిపోయిన వర్షపు నీరు

రక్షిత నీరు అందించరూ...



వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

సర్పంచ్‌కు విద్యార్థుల వినతి
చర్యలు తీసుకుంటామన్న కార్యదర్శి

సిద్ధాపురం (ఆకివీడు రూరల్): గ్రామంలోని ప్రజలకు రక్షిత మంచినీటిని అందించాలని సిద్ధాపురం గ్రామానికి చెందిన విద్యార్థులు సర్పంచ్ తోట శివాజీకి, కార్యదర్శి స్వామికి వినతి పత్రం అందజేశారు. కుళాయి ద్వారా వచ్చే నీరు నల్లగా మట్టి రంగులో దుర్వాసన వెదజల్లుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ నీటిని తాగాలంటేనే భయపడుతున్నామని అన్నారు. వంటకు ఉపయోగించుకోలేని పరిస్థితి, పశువులు కూడా తాగడం లేదని అన్నారు.

మంచినీటి చెరువుకు నీరందించే పంట కాలువ చుట్టూ చేపల, రొయ్యల చెరువులు తవ్వేయడం వలన ఆ నీటిని పంట కాలువలోనికి వదిలేయడంతో ప్రజలకు రక్షిత మంచినీటిని అందించలేకపోతున్నామని సర్పంచ్ శివాజీ అన్నారు. ఈ విషయమై అధికారులకు తెలిపినా ఫలితం లేదని, ఎవరూ స్పందించలేదని ఆరోపించారు. రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టామని కార్యదర్శి స్వామి తెలిపారు. వినతి పత్రం అందజేసినవారు అందరు విద్యార్థులే కావడం విశేషం.

రైతులు అధికారుల సూచనలు పాటించాలి



విస్సాకోడేరులో రైతులకు సూచనలిస్తున్న ఆత్మా పీడీ ఆర్. నాగజ్యోతి

పాలకోడేరు: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి సాగు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆత్మా పీడీ ఆర్. నాగజ్యోతి అన్నారు. విస్సాకోడేరు గ్రామంలో పొలం పిలుస్తోంది ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రాయితీలతో కూడిన వ్యవసాయ యాంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. అదే విధంగా చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు జీవ రసాయన ఎరువులను 90 శాతం రాయితీతో రైతులకు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తు తం పొలాలు అన్నీ చాలా బాగున్నాయన్నారు. రైతులు ఇష్టానుసారంగా ఎరువులు, పురుగు మందులు వాడవద్దని సూచించారు. ఆత్మా డీపీడీ బివిఎస్ఎల్ హరి, ఏడిఏ ఎన్ శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి జయవాసుకి, ఏఈవో సంధ్య, ఎంపీఈవో ఆర్. కృపావరం, రైతులు ఉన్నారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించాలి

చినిమిల్లిపాడు (ఆకివీడు రూరల్): తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించే దిశగా రైతులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఏవో నిమ్మల శ్రీనివాస్ రైతులకు సూచించారు. చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా కళింగపాలెంలోని రూరల్ బ్యాంకులో రైతులతో సమావేశం నిర్వహించారు. సస్యరక్షణ చర్యలలో బాగంగా తెగులు ఆశించిన పొలంలో పంటను కత్తిరించడం వంటివి చెయ్యాలని సూచించారు. జీవన ఎరువు సూడోమోనాస్, గట్లపై నాటడానికి కంది విత్తనాలు రైతులకు ఉచితంగా అందజేసారు.



కురుపాకలో అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉండి తహసీల్దారు దుర్గా కిషోర్ తదితరులు

వ్యక్తిగత మరుగుదొడ్లే వినియోగించాలి

సిద్ధాపురం (ఆకివీడు రూరల్): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను మాత్రమే ఉపయోగించుకోవాలని ఉండి తహసీల్దారు దుర్గా కిషోర్ అన్నారు. మంగళవారం ఆకివీడు మండలం సిద్ధాపురం, అయి భీమవరం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లలోని మరుగుదొడ్లు పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. బహిరంగ మల విసర్జన వలన అనేక నష్టాలున్నాయని పిల్లలకు తెలిపారు. ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి నిధులు మంజూరు చేసిందని తెలిపారు. మరుగుదొడ్లు ఉన్నవారు బహిరంగ మల విసర్జన చేయకుండా చూడాలని విద్యార్థులకు సూచించారు. కురుపాకలోని అంగన్‌వాడీ సెంటర్‌కు దారి లేకపోవడం, టాయిలెట్లు నిర్మించ కపోవడంతో విస్మయం చెందారు. దారి బురదమయంగా ఉండటంతో పిల్లలు ఎలా వెళతారు అని ప్రశ్నించారు. రబ్బీస్ వేయించాలని సర్పంచ్ శివాజీకి సూచించారు. ఎస్‌సీ పేటలోని అంగన్‌వాడీ సెంటర్ వద్ద పారిశుధ్యం మెరుగు పరచాలని సూచించారు. కురుపాకలోని అంగన్‌వాడీ సెంటర్‌కు టాయిలెట్ నిర్మాణం నిమిత్తం నివేదిక పంపుతామని తెలిపారు. అయి భీమవరంలోని అంగనవాడీ సెంటర్లు అద్దె భవనాలలో ఉన్నాయని అన్నారు.

రవీంద్రభారతిలో 'గ్రాండ్ పేరెంట్స్ డే'

ఆకివీడు: విద్యతో పాటు విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందినప్పుడే ఆత్మీయత బలపడుతుందని రవీంద్రభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ పీఆర్ఎన్ గోవిందరాజు అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల తోపాటు ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవించాలన్నారు. ఆట పాటలతో కూడిన విద్య మనస్సుకు ఉల్లాసాన్ని కల్గిస్తాయన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి ఐదుగురి అరెస్టు

పాలకోడేరు: గరగపర్రులో పేకాట స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని రూ. 8,760లు స్వాధీనం చేసుకున్నట్లు పాలకోడేరు స్టేషన్ రైటర్ సూర్య నారాయణ తెలిపారు. గరగపర్రు గ్రామంలోని యనమదుర్రు కాల్వగట్టు సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు ఎస్‌ఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం దాడి చేశారు. దీనిలో భాగంగా వారిని అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశామని తెలిపారు.

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు




కట్లా-బొచ్చె	రూ.104=00	**వనామి రొయ్య ధర కేజీలో**	
శీలావతి	రూ.102=00	30 కౌంట్	రూ.450=00
పండుగప్ప	రూ.350=00	40 కౌంట్	రూ.420=00
గడ్డిచేప	రూ. 90=00	50 కౌంట్	రూ.370=00
రూప్‌చంద్	రూ. 82=00	60 కౌంట్	రూ.340=00
బంగారుతీగ	రూ. 90=00	70 కౌంట్	రూ.310=00
వాలుగ	రూ.140=00	80 కౌంట్	రూ.280=00
కొరమీను	రూ.330=00	90 కౌంట్	రూ.270=00
పంగస్	రూ. 58-00	100 కౌంట్	రూ.250=00

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

తెలుగు భాషకు తీరని అన్యాయం : బొబ్బిలి

ఆకివీడు: తెలుగు రాష్ట్రాల ప్రజలు, పాలకులు తెలుగు భాషా విధానంపై బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బొబ్బిలి బంగారయ్య ఆరోపించారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. భాషపై ఉపన్యాసాలు మాని ఆచరణలో చూపాలన్నారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని చెప్పిన శ్రీకృష్ణదేవరాయల మాట మరచి తెలుగు భాషకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. ఆంగ్లం నేర్చుకోవచ్చుగాని, తెలుగును పూర్తిగా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. కొన్ని కాన్వెంట్లలో తెలుగు మాట్లాడితే జరిమానా విధిస్తున్నారని, అటువంటి కాన్వెంట్లకు అధికారులు, తల్లిదండ్రులు వత్తాసు పలుకుతున్నారన్నారు. మేధావులు మౌనం వహించడం సరికాదన్నారు. పదో తరగతి వరకు తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇచ్చి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలన్నారు.



ఎన్ఆర్పీ అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో విజేతలకు బహుమతులు అందిస్తున్న హెచ్ఎం సత్యనారాయణ

తెలుగుభాష రాజభాష...

ఉండి: తెలుగు భాష రాజభాష అని ఎన్ఆర్పీ అగ్రహారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ముక్కు సత్యనారాయణ అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవంను పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాషకు గిడుగు రామమ్మూర్తి పంతులు చేసిన సేవలను కొనియాడారు. భాష ఔన్నత్యంపై ఆయన వివరించారు. తెలుగుభాష మాతృభాష కావడం అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు సీహెచ్‌కేవీయస్ లక్ష్మీదేవి, పీఎన్ షరీఫ్, జీవీ సూర్యనారాయణరాజు, ఎస్ఎల్ శారదాదేవి, ఇతర ఉపాధ్యాయులు తెలుగు భాష ప్రాముఖ్యతపై వివరించారు.

● ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఆర్పీ అగ్రహారం పంచాయతీ పరిధిలోని చెరువుగట్టుపాలెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గాదిరాజు రంగరాజు అధ్యక్షతన జరిగింది. వేద విజ్ఞాన పరిషత్ చైర్మన్ డీబీ బాలసుబ్రహ్మణ్యం తెలుగుభాషపై వివరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు భూపతిరాజు హరినాథ్ రాజు, కార్యదర్శి మహంకాళి, ఉపాధ్యాయుడు సత్యం, కోరాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత 'దొడ్డనపూడి అంబేద్కర్' జట్టు



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కాళ్ళ: దొడ్డనపూడి గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో మొత్తం 28 జట్లు పాల్గొన్నాయి. మూడు రౌండ్లలో కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ కబడ్డీ ఫైనల్ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఫైనల్‌కు ఆరు జట్లు చేరాయి. దొడ్డనపూడి అంబేద్కర్ జట్టు, ప్రకాశం జట్టు, తుందుర్రు, తాళ్ళపాలెం వెంకటరత్నం, మెగాస్టార్ దొడ్డనపూడి, ఊనగట్ల జట్ల మధ్య హోరాహోరీగా పోటీలు జరిగాయి. అంబేద్కర్ దొడ్డనపూడి, ప్రకాశం దొడ్డనపూడి జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించాయి. తుందుర్రు మూడోస్థానం, తాళ్ళపాలెం వెంకటరత్నం నాల్గవ స్థానాలు సాధించాయి. ఊనగట్ల ఐదవస్థానం, మెగాస్టార్ దొడ్డనపూడి ఆరవ స్థానంలో నిలిచాయి. మొదటి స్థానం సాధించిన జట్టుకు రూ.20వేలు, రెండోస్థానం సాధించిన జట్టుకు రూ.15 వేలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు చెరో రూ.10వేలు బహుమతులుగా అందచేశారు. 5,6 స్థానాల్లో నిలిచిన జట్లకు చెరో రూ.2,500లు చొప్పున నగదు బహుమతులతో పాటు మెడల్స్ కూడా అందజేశారు. ఈ కబడ్డీ పోటీలకు సహకరించిన దాతలు యిర్రింకి వీరరాఘవులు మొదటి బహుమతి, రెండవ బహుమతి కొల్లి సుబ్బారాయుడు, కొల్లి చిట్టి వెంకన్న, కొల్లి రామకృష్ణలు అందించారు. మూడు, నాలుగు బహుమతులు దొడ్డనపూడి కమిటీ, 5, 6 బహుమతులను కాళ్ళ సొసైటీ ఉపాధ్యక్షుడు ఆరేటి రంగారావు అందించారు. రిఫరీగా చోడదాసి గంగయ్య వ్యవహరించారు. కబడ్డీ నిర్వహణ కమిటీ సభ్యులు పల్లికొండ నవీన్, సిద్దబత్తుల వెంకట్రావు, చిన్నం ప్రసాద్, చిన్నం సుందర్రావు, పల్లికొండ రామదాసు, పల్లికొండ మార్క్, పల్లికొండ పెద్దిరాజు, చీకటిపల్లి దొరబాబు, ఆరేటి వెంకయ్య, చిన్నం యోహాను పాల్గొన్నారు.

దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలి

రెండోరోజుకు చేరిన దీక్షలు



గరగపర్రులో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దళితులను పరామర్శిస్తున్న కేవీపీఎస్, డీహెచ్‌పీఎస్ నాయకులు

పాలకోడేరు: గరగపర్రు దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చెయ్యకపోతే ఐక్య ఉద్యమాలను ఉధృతం చేస్తామని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణ్, కేవీపీఎస్ జిల్లా నాయకులు కారుమంచి క్రాంతిబాబు హెచ్చరించారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ గరగపర్రు దళితులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం రెండోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా కళింగ లక్ష్మణ్, కారుమంచి క్రాంతిబాబు మాట్లాడుతూ న్యాయపోరాటం చేస్తున్న గరగపర్రు దళితులను మభ్యపెట్టే హామీలు ఇచ్చిన మంత్రులు ఏమయ్యారో కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. మిగిలిన 37 కుటుంబాలకు తక్షణం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అధికారికంగా ప్రతిష్టించడానికి ఎందుకు ఆలోచిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల నాయకులు ఏలూరి బాబు, సోలోమోను, ప్రసాద్, పోరాట నాయకులు చరబండ రాజు, ఎరిచర్ల రాజేష్, ఏసుపాదం, మెట్ల వరలక్ష్మి, తాడేపల్లి దీనమ్మ, ఎరిచర్ల గీత, మరియమ్మ, డొల్లా సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'సోపానం' ఇంటర్వ్యూలు

ఆకివీడు రూరల్: స్వయం ఉపాధి సోపానంలో భాగంగా ఆకివీడు మండలంలోని డీసీసీబీకి దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని ఇన్‌చార్జి ఎంపీపీ రామారావు తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గుమ్ములూరు కోళ్ళపర్రు గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న 179 మందికి, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కుప్పనపూడి 199 మందికి, 31వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పెదకాపవరం, సిద్దాపురం గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న 142 మందికి, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆకివీడుకు చెందిన 258 మందికి ఇంటర్వ్యూలు జరుగుతాయని దరఖాస్తు చేసుకున్న వారు హాజరు కావాలని ఆయన కోరారు.



వెనుకకు తిరిగి నిరసనలు తెలుపుతున్న కాపులు

కాపు నాయకుల వినూత్న నిరసన

ఆకివీడు: కాపుజాతి కోసం పోరాడుతున్న ఉద్యమనేత ముద్రగడను పాదయాత్ర చేయకుండా అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమని రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు అన్నారు. మంగళవారం స్థానిక రంగా విగ్రహం దగ్గర వెనుకకు తిరిగి నల్ల జెండాలతో నిరసనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లో చేర్చుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొనే వరకు శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తామన్నారు.

ఉప సర్పంచ్‌పై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

ఆకివీడు: ఆకివీడు గ్రామ ఉప సర్పంచ్ షేక్ హుస్సేన్‌ను విధుల నుంచి తొలగించాలని పాలకవర్గం తీర్మానం చేసిన పత్రాన్ని మంగళవారం పంచాయతీ బోర్డు సభ్యులు బొల్లా విజయలక్ష్మి, బత్తుల రవికుమార్ నర్సాపురం సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీకి అందజేశారు. గ్రామంలో జరుగుతున్న సంఘటనలు తెలుసుకుని న్యాయం చేయాలని కోరారు. వీరితో పాటు ఎంపీటీసీ బొల్లా వెంకట్రావు ఉన్నారు.



ఉండిలో ఎన్ఆర్‌జియస్ టెక్నికల్ అసిస్టెంట్ రాధను సత్కరిస్తున్న దృశ్యం

టెక్నికల్ అసిస్టెంట్ రాధకు సన్మానం

ఉండి: చిన్న వయస్సులోనే ఎన్ఆర్‌జియస్ టెక్నికల్ అసిస్టెంట్ రాధ మంచి అవార్డును అందుకోవడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జుత్తిగ శ్రీను అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా అధికారుల చేతుల మీదుగా రాధ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో ఆమెకు సన్మానించారు. అంకిత భావంతో పనిచేయడం వల్లే రాధకు అవార్డు వచ్చిందన్నారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ తులసి, వి. రెడ్డియ్య, గ్రామ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంచాలు, ప్లేట్లు పంపిణీ

నిడమర్రు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడానికి లయన్స్‌క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని లయన్స్ రీజియన్‌చైర్మన్ వెల్లంకి నరేష్ అన్నారు. మంగళవారం మందలపర్రు ప్రాథమికపాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్ ఆఫ్ గణపవరం ఆధ్వర్యంలో కంచాలు, గ్లాసులు, చెప్పులు విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నరసమ్మ, లయన్స్ అధ్యక్షులు కిలారి రవి, కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డాక్టర్ సలహా



మహిళలు, పిల్లల్లో రక్తహీనత సమస్య అధికం

డాక్టర్ ఎన్.జయసూర్య, గణపవరం

మహిళలు, పిల్లల్లో రక్తహీనత ఎక్కువగా కన్పిస్తుంది. పౌష్టికాహార లోపం వల్ల ఈ సమస్య వస్తుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి ఐరన్ అత్యవసరం. ఇది లోపిస్తే రక్తహీనత (నిమోనియా)కు దారితీస్తోంది. రక్తహీనత వల్ల రక్తంలో అక్సిజన్ మోతాదు తక్కువగా ఉండే అవకాశం ఉంది. అందువల్ల శ్వాస తీసుకోలేరు. మెట్లు ఎక్కడం, బరువుపనులు చేయడం వంటి పనులు చేసినప్పుడు కూడా శ్వాస తీసుకోవడం భారంగా అనిపిస్తోంది. వైద్యనిపుణుల సలహామేరకు ఐరన్‌మాత్రలు వాడడం మంచిది

● గణపవరం

అన్నసమారాధన

ముప్పర్తిపాడు (గణపవరం): పిప్పర-అత్తిలి రహదారి ముప్పర్తిపాడు వద్ద కాశీవిశ్వేశ్వర ఆలయంలోని లక్ష్మీగణపతి ఆలయం వద్ద మంగళవారం అఖండ అన్నసమారాధన నిర్వహించారు. వినాయక చవితి ముగింపుగా మండలంలో మంగళవారం అన్నపూర్ణ ఆశ్రమాధిపతి టేకూరి సుబ్రహ్మణ్యేశ్వరసాధు ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ముప్పర్తిపాడు తదితర గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	ఆనందో బ్రహ్మా
కుమారి	అర్జున్

భీమడోలు :

శ్రీనివాస	జయ జానకి నాయక



పిప్పరలో వినాయకుడి ఊరేగింపు



భీమడోలులో శ్రీలక్ష్మీగణపతి స్వామివారి ఊరేగింపు దృశ్యం

ఉంటామయ్యా.. ఉండ్రాలయ్యా!

ఐదవ రోజుకు చేరిన గణపతి నవరాత్రి ఉత్సవాలు.. కొన్ని ప్రాంతాల్లో ఘనంగా నిమజ్జనాలు

భీమడోలు : భీమడోలు, గుండుగొలను, పూళ్ళ, కొల్లేరు గ్రామాల్లో గణపతి ఉత్సవాలు 5వ రోజు కూడా వైభవోపేతంగా నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో స్వామివారి నిమజ్జనాలు ఘనంగా జరిగాయి. భీమడోలు జంక్షన్‌లో శ్రీలక్ష్మీగణపతి స్వామివారి నిమజ్జనం ఉత్సాహంగా జరిగింది. అలాగే పూళ్ళ నాయుడుపేటలో గణపతి ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. పూళ్ళ గ్రామసర్పంచ్ నోచర్ల సుజాత శ్రీనివాస్, పలువురు నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెదనిండ్రకొలనులో గణనాథుడికి పిల్లల పూజలు

గణపవరం: గణేశ్ మహారాజ్‌కి జై అంటూ నినాదాలతో యువకులు హోరెత్తించారు. పిప్పరలోని విఘ్నేశ్వర యూత్ ఉత్సవకమిటీ 20వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం భారీ ఊరేగింపు నిర్వహించారు. రెండు దశాబ్దాలుగా పిప్పర చెట్టు సెంటర్ వినాయకుడి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. పిప్పర పురవీధుల్లో గణేష్‌మహారాజ్ ఊరేగింపు కన్నులపండువగా నిర్వహించారు. తీన్‌మార్‌డప్పులు, బుట్టబొమ్మలు, బాణసంచా కాల్పులతో అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పిప్పరకాలువలో నిమజ్జనం చేశారు.

నిడమర్రు: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. పెదనిండ్రకొలను, నిడమర్రు, చానమిల్లి గ్రామాల్లో ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లుచేసి విశిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం సిద్దాపురం గ్రామంలో అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాల వద్ద భజన,కోలాట, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపకాంతులతో ఆలయాలన్నీ సుందరంగా వెలుగుతున్నాయి.

వరి పైరుపై మొవ్వ పురుగు నివారించండి

కోమర్రు (గణపవరం): తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించేందుకు రైతులు యాజమాన్య పద్ధతులను అవలంభిస్తూ అధికారుల సూచనలు పాటించాలని గణపవరం మండల వ్యవసాయఅధికారి పార్థసారథి కోరారు. మంగళవారం కోమర్రు గ్రామంలో చంద్రన్నరైతు క్షేత్రం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో పార్థసారథి మాట్లాడుతూ రైతులు వరి పైరు ఊడ్చిన తరువాత కాంప్లెక్స్‌ఎరువులు అధికంగా వాడుతున్నారని దానివల్ల నష్టం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం పైరుపై మొవ్వపురుగు అక్కడక్కడ కనిపిస్తోందని రైతులకు ఆయన తెలిపారు. నివారణకు 4జిగుళికలు వాడాలని సూచించారు. ఎకరాకు 7,8కిలోలు చొప్పున గుళికలు వేసుకోవాలని సూచించారు. నాలుగైదు రకాల పురుగు మందులు కలిపి వాడటం హానికరమన్నారు. ఈ సందర్భంగా రైతులకు జింక్, జీవన ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఇవో మాధవవర్మ, ఎంపీఇవోలు రాంబాబు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఏవో పార్థసారథి



జింక్, జీవన ఎరువులు పంపిణీ చేస్తున్న ఏవో



కైకరం జడ్పీ హైస్కూల్లో తెలుగుపండితులు జరావల్లభుల సాయిరామ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

తెలుగు పండితులకు సన్మానం

ఉంగుటూరు: మాతృభాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం పలు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. మాతృభాషకు గిడుగు రాంమూర్తి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈసందర్భంగా కైకరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో తెలుగుపండితులుగా పనిచేస్తున్న డాక్టర్ జరావల్లభుల సాయిరామ్‌ను ఉపాధ్యాయ బృందం సత్కరించింది. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్.రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు వరలక్ష్మి, చెన్నావజ్జుల దుర్గ, అన్నపూర్ణ, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు. అలాగే ఉంగుటూరు ఆదర్శ పాఠశాలలో రాంమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ చోడే శ్రీనివాసరావు, ట్రస్టీచైర్మన్ నారాయణం హనుమంతురావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోపానం ఇంటర్వ్యూలు

నిడమర్రు: స్వయం ఉపాధి సోపానం ద్వారా యూనిట్‌లు పొందిన లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రగతి సాధించాలని జడ్పీటీసీ విప్పర్తి దివాకరరావు అన్నారు. మంగళవారం నిడమర్రు మండలపరిషత్‌కార్యాలయంలో స్వయం ఉపాధిసోపానం కింద సుమారు 50యూనిట్‌లకు ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది పాల్గొని తమ నివేదికలను అధికారులకు అందించారు. ఎంపీడీవో దామోదరరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తున్న జనసేన నాయకులు

జనసేన అన్నదానం

జల్లికొమ్మర (గణపవరం): జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జల్లికొమ్మరలో మంగళవారం రెండు అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు అన్నదానంతో పాటు పౌష్టికాహారం, పండ్లు జనసేన కార్యకర్తలు పంపిణీ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతు శిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు రామలింగేశ్వరరావు

సస్యరక్షణ, భూసారంపై అవగాహన

ఉంగుటూరు: ప్రస్తుతం సార్వాపంట ఆశాజనకంగా ఉందని సస్యరక్షణ విషయంలో రైతులు,శాస్త్రవేత్తలు వ్యవసాయఅధికారుల సూచనల మేరకు తగిన మోతాదులో ఎరువులు, పురుగుమందులు ఉపయోగించుకోవాలని రైతుశిక్షణ కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.రామలింగేశ్వరరావు కోరారు. మంగళవారం ఉంగుటూరులో రైతుశిక్షణ కేంద్రంలో రైతులకు సస్యరక్షణ, భూసారంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ఆర్‌ఎస్ ప్రసాద్, ఎఇవో జ్యోతి, వాణి, ఎంపీఇవోలు, రైతులు పాల్గొన్నారు.



గ్రామపటం వద్ద విద్యార్థులు, గ్రామస్థులు

గ్రామపటం చిత్రీకరణ

ఉంగుటూరు: వ్యవసాయ కాలేజీ విద్యార్థినులు వ్యవసాయం అనుభవం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే వ్యవసాయం, రైతుల అనుభవాలకు సంబంధించి మంగళవారం గ్రామపటాన్ని చిత్రీకరించారు. ఉంగుటూరు చల్లాలమ్మ ఆలయ ప్రాంగణ సమీపంలో గ్రామపటాన్ని వేసి రైతులు, గ్రామస్థులకు చూపించి గ్రామపటంలోని వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ గణాంక అధికారిణి వసుధ, రాజమండ్రివ్యవసాయకాలేజీ విద్యార్థినులు గౌతమి, హర్షణ, యామిని, మోహినిలక్ష్మి, అంకిత, ప్రవల్లిక, సౌజన్య, ప్రశాంతి పాల్గొన్నారు.